RNI.No.TELTEL/2013/52694

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం




Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal

సంపుటి : 13 ‖ సంచిక : 62 ‖ ఆదిలాబాద్ ‖ శనివారం, జూలై 05, 2025 ‖ VOODAYAM Telugu Daily ‖ వెల : రూ. 3.00 ‖ పేజీలు : 12



## మాజీ సీఎం రోశయ్య విగ్రహావిష్కరణ

హైదరాబాద్‌లోని లక్డికాపూల్‌లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య విగ్రహాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ విగ్రహాన్ని శుక్రవారం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆవిష్కరించారు.
సీఎం రేవంత్ రెడ్డితోపాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క,మంత్రులు శ్రీధర్ బాబు,కోమటిరెడ్డి వెంకటరెడ్డి,పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్,రోశయ్య కుటుంబ సభ్యులు తదితరులు హాజరయ్యారు.

# రాజ్యాంగాన్ని మార్చాలని బిజెపి కుట్రలు..

- దాన్ని నిలబెట్టుకుంటేనే మనందరికీ భవిష్యత్తు
- రాజ్యాంగం ఒక పుస్తకం కాదు అద్భుత గ్రంథం
- సామాజిక న్యాయ సూత్రం ఎజెండాగా రాష్ట్రంలో పరిపాలన
- అభివృద్ధిని జీర్ణించుకోలేక ప్రజా ప్రభుత్వం పై బీఆర్ఎస్, బిజెపి బురదజల్లే ప్రయత్నం
- రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి గడపగడపకు తీసుకువెళ్లండి
- సామాజిక న్యాయ సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్ : ఈ దేశంలో ప్రస్తుతం ఒక సైదాంతిక పోరాటం జరుగుతుంది రాజ్యాంగాన్ని రక్షించాలని కాంగ్రెస్, ఇండియా కూటమి ఒక పక్కన, రాజ్యాంగాన్ని మార్చాలని బిజెపి, ఎన్డీఏ కూటమి మరో పక్కన పోరాటం చేస్తున్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం ఆయన ఎల్బీ స్టేడియంలో పిసిసి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సామాజిక న్యాయ సభలో ప్రసంగించారు. గ్రామ శాఖ అధ్యక్షులతో సాక్షాత్తు ఏఐసిసి అధ్యక్షులు నేరుగా మాట్లాడేందుకు పిసిసి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు జరిగాయని తెలిపారు. భారత రాజ్యాంగం అంటే అది కేవలం ఒక పుస్తకం కాదు కొన్ని దశాబ్దాలుగా శతాబ్దాలుగా ఈ దేశ ప్రజల ఆలోచనలు, పూజ్య బాపూజీ, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, పూలే ఆలోచనలని రాజ్యాంగంలో పొందుపరిచి ప్రజల అవసరాల కోసం రూపొందించిన ఒక అద్భుత గ్రంథం భారత రాజ్యాంగం అని తెలిపారు. భారత రాజ్యాంగమే లేకపోతే ఈ దేశంలో పేదలు ,సామాన్యులు, గిరిజనులు, దళితులకు, బలహీన వర్గాలకు ఎటువంటి హక్కులు ఉండేవి కావు హక్కులు కేవలం రాజులు, రాజ్యాధికారం అనుభవించే కొద్ది మంది పెద్దలకు మాత్రమే దక్కేవి అన్నారు. అటువంటి పరిస్థితుల్లో దేశంలోని ప్రతి పౌరునికి సమాన హక్కులు, గౌరవాన్ని కల్పిస్తూ ఈ దేశ సంపద, అవకాశాలు దేశంలోని ప్రజలందరికీ సమానంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీజీ, బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన అద్భుత గ్రంథం రాజ్యాంగం అన్నారు.

ఇంతటి పవిత్ర గ్రంధాన్ని అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా ముందుకు పోతున్నారు, రాజ్యాంగాన్ని నిలబెట్టుకోవడమే మనందరి భవిష్యత్తు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. భారత రాజ్యాంగానికి చిన్న ఇబ్బంది జరిగిన దేశంలోని సామాన్యులు హక్కులు కోల్పోయే పరిస్థితి ఈ దేశంలో దాపురిస్తాయి అన్నారు. అద్భుత గ్రంథమైన రాజ్యాంగ స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్ర ప్రజల అందరి ఆశీర్వాదంతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి ఈరోజు వరకు ఆ సామాజిక న్యాయ సూత్రాన్ని అమలు చేసేందుకు అనేక రకాల సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్రంలో తీసుకువచ్చిందని డిప్యూటీ సీఎం వివరించారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామం నుంచి వచ్చిన పార్టీ నేతలు ప్రజా ప్రభుత్వం ఏడాదిన్నర కాలంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను గడపగడపకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. పది సంవత్సరాలపాటు ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన టిఆర్ఎస్ అడ్డగోలుగా దోపిడీకి పాల్పడింది, బిజెపి ఈ రాష్ట్ర ప్రజలను పట్టించుకోలేదు ప్రస్తుతం ప్రజా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను జీర్ణించుకోలేక అవాకులు చవాకులు పేలుతున్నారని విమర్శించారు.

కొన్ని లెక్కల ద్వారా ఆ రెండు పార్టీలకు సరైన సమాధానం చెప్తామన్నారు. 2 లక్షల వరకు రైతులకు రుణమాఫీ చేస్తామని ఎన్నికల ముందు ప్రకటిస్తే అపహాస్యం చేసిన వారికి బుద్ధి చెప్పేలా రాష్ట్ర రైతాంగ సోదరులను రుణ విముక్తులను చేసేందుకు అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే రెండు లక్షల రుణమాఫీ కింద 69 లక్షల రైతు కుటుంబాల పక్షాన 21,832 కోట్ల



రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకర్లకు చెల్లించిందని తెలిపారు. రైతు భరోసా కింద అన్నదాతలకు పెట్టుబడి సాయం కోసం కేవలం తొమ్మిది రోజుల్లో 9,000 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేశాం అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. సన్నధాన్యం సాగు చేసే రైతులకు ప్రోత్సాహకంగా క్వింటాకు 500 చొప్పున బోనస్ చెల్లించాం, రైతుల ఖాతాలో డబ్బులు వేశామని తెలిపారు.రాష్ట్రంలోని 42 లక్షల మంది రైతాంగ సోదరులకు ఇన్సూరెన్స్ కోసం రైతుల పక్షాన ప్రభుత్వమే 2,181 కోట్లు చెల్లించిందని తెలిపారు. అకాల వర్షాలతో పంట నష్టం జరిగితే పది సంవత్సరాలపాటు పరిపాలించిన టిఆర్ఎస్ నేతలు పట్టించుకోలేదు కానీ ప్రజా ప్రభుత్వం రాగానే 260 కోట్లు విడుదల చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అన్నారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్తు కాంగ్రెస్ ప్రభుత్వమే తీసుకువచ్చింది ఈ పథకం కింద రాష్ట్రంలో 29 లక్షల పంప్ సెట్ల గాను రైతుల పక్షాన ప్రభుత్వం ఇప్పటివరకు 17 వేల కోట్లు విద్యుత్ సంస్థలకు కట్టింది అన్నారు.

భూమిలేని నిరుపేద ప్రజానీకానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద ప్రతి సంవత్సరం 12,000 వారి ఖాతాల్లో జమ చేస్తున్నామని వివరించారు. చేయూత పథకం కింద వివిధ రకాల పెన్షన్ దారులకు 43 లక్షల మందికి ఇప్పటివరకు ప్రజా ప్రభుత్వం 17,958 చెల్లించిందని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి పేదవానికి ఇల్లు ఉండాలన్న ఆలోచనతో ఐదు లక్షల రూపాయలు వెచ్చించి ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్నామని తెలిపారు. మొదటి దశలో ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇళ్ల చొప్పున 4.5 లక్షల ఇళ్లు నిర్మిస్తున్నాం అన్నారు.

200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ వాడుకునే గృహజ్యోతి పథకంతో ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లోని 80% మందికి కరెంటు బిల్లు కట్టే పని లేకుండా పోయింది అన్నారు. గృహ జ్యోతి పథకం కింద పేదల పక్షాన ప్రభుత్వం 2,110 కోట్లు విద్యుత్ సంస్థలకు చెల్లించిందని డిప్యూటీ సీఎం తెలిపారు. 500 కే ఎల్పిజి గ్యాస్ సిలిండర్ కోసం రాష్ట్ర ప్రభుత్వం 641 కోట్లు పేదల పక్షాన గ్యాస్ సంస్థలకు చెల్లించిందని తెలిపారు.

పేదలు, బడుగు బలహీన వర్గాలు అనారోగ్యానికి గురైతే వైద్యం అందక ఇబ్బందులు పడొద్దు అనే ఉద్దేశంతో రాజీవ్ ఆరోగ్యశ్రీ ఐదు లక్షల పరిమితిని 10 లక్షలకు పెంచాం, ఈ పథకం కింద రాష్ట్రంలోని 93 లక్షల కుటుంబాలకు ఉచితంగా వైద్య సహాయం అందుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా వడ్డీ లేని రుణాలను డ్వాక్రా మహిళలకు పంపిణీ చేస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి సంవత్సరం 21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాలకు అందించాం అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తున్నాం.. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని 93 లక్షల కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుంది పేదల పక్షాన ప్రభుత్వమే ఈ పథకం కోసం 13,500 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. నిరుపేద విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించేందుకు రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభిస్తున్నాం, ఒక్కో పాఠశాలను 25 ఎకరాల్లో 200 కోట్లు వెచ్చించి నిర్మిస్తున్నామని తెలిపారు. ఒకేసారి 105 స్కూల్స్ మంజూరు చేశాం రాష్ట్ర చరిత్రలో ఈనాడు ఇలాంటి సంఘటనలు జరగలేదని తెలిపారు. అటవీ హక్కుల చట్టం కింద రాష్ట్రంలోని పేద గిరిజనులకు 6.70 లక్షల ఎకరాలను నాటి కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేయగా ఆ భూములన్నిటిని సాగులోకి తెచ్చేందుకు ఇందిరా సౌర గిరిజన వికాస పథకం కింద 12,500 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. ఈ పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు ఈ పథకం కింద గిరిజన రైతులకు సోలార్ పంప్ సెట్లు, డ్రిప్పు, స్ప్రింక్లర్లను ఏర్పాటుచేసి ఉద్యాన పంటలు సాగు చేసేందుకు మొత్తం ఉచితంగా రైతులకు అందజేస్తున్నామని తెలిపారు. కేవలం సంవత్సరంన్నర కాలంలో ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను తట్టుకోలేక ఏడుస్తూ విమర్శలు చేసే వారి గురించి కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటింటికి ప్రచారం చేయాలి, ప్రజల కోసమే ఈ ప్రభుత్వం పని చేస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు.



## తెలంగాణ జాగృతి రైల్ రోకోకు న్యాయవాదుల మద్దతు

తెలంగాణ జాగృతి, యూపీఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 17న పిలుపునిచ్చిన రైల్ రోకో కు న్యాయవాదులు మద్దతు పలికారు. తెలంగాణ జాగృతి లీగల్ సెల్ కన్వీనర్ నరేందర్ యాదవ్ ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్ ను శుక్రవారం తన నివాసంలో జాగృతి రాష్ట్ర అధ్యక్షులు, బీఆర్ ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆవిష్కరించారు.

## ఉద్యోగాలు అడిగితే నిర్బంధిస్తారా?

### -అరెస్టులకు ఖండన



హైదరాబాద్ : ప్రభుత్వం తక్షణమే జాబ్ క్యాలండర్ విడుదల చేయాలని, ఖాళీగా వున్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ నిరుద్యోగ, యువజన సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ఆందోళనా కార్యక్రమంలో ఎక్కడికక్కడ అరెస్టులు చేయడాన్ని సిపిఐ(ఎం) తెలంగాణ రాష్ట్రకమిటీ ఖండిస్తున్నది. తక్షణమే అరస్టయిన వారిని విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది. రాష్ట్రప్రభుత్వం 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చింది. నేటికి కేవలం 56 వేలు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకుంది. జాబ్ క్యాలండర్ అమలు పరుస్తామని హైదరాబాదు డిక్లరేషన్‌లో చెప్పారు. నిరుద్యోగ భృతి నెలకు రూ.4 వేలు ఇస్తామని చెప్పింది. రాజీవ్ యువ వికాస పథకం ప్రవేశపెట్టింది. జూన్ 2న నియామక పత్రాలు ఇస్తామని ఆర్భాటం చేసి ప్రచారం చేసింది. ఇవేమీ అమలు చేయలేదు. దీనితో ఈ రోజు నిరుద్యోగ జెఏసితో పాటు డివైఎఫ్ఐ రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు తెలియజేస్తే, రాష్ట్ర వ్యాప్తంగా 220 మంది జెఎసి నిరుద్యోగులను, డివైఎఫ్ఐ నాయకులను, కార్యకర్తలను రెస్టు చేసింది. హైదరాబాదులో సెక్రెటేరియట్ ముట్టడికి వెళ్తూ డివైఎఫ్ఐ రాష్ట్ర నాయకులు వెంకటేష్, కోట రమేష్‌లతో పాటు అనేక మందిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లలో నిర్బందించారు. నిరుద్యోగులపై ప్రభుత్వం తీవ్రమైన నిర్భందం ప్రయోగించడంసరైంది కాదు. అరెస్టుల మీద పెట్టిన శ్రద్ధ ప్రభుత్వం ఇచ్చిన హామీల మీద పెట్టాలి. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, జాబ్ క్యాలండర్‌ను విడుదల చేయాలని,

రాజీవ్ యువ కిరణాలు ద్వారా లోన్స్ వెంటనే మంజూరు చేయాలని, పెండింగ్ లో వున్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని సిపిఐ(ఎం) డిమాండ్ చేస్తున్నది. రేపు నిరుద్యోగ జెఎసి ఇచ్చిన నిరసన కార్యక్రమాలకు సిపిఐ(ఎం) సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నది.

## బాలలపై జరిగే రెండు రోజుల సదస్సును ప్రారంభించనున్న సుప్రీం కోర్ట్ జస్టిస్ సూర్య కాంత్

### -హాజరు కానున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హైకోర్ట్ చీఫ్ జస్టిస్ సుజోయ్ పాల్

హైదరాబాద్, జూలై 4 :: బాలలను లైంగిక నేరాలపట్ల రక్షించడం, వారి హక్కులు -వాయిస్ ఫర్ ది వాయిస్ లెస్ అనే అంశంపైరేపు, ఎల్లుండి (5 ,6 వ తేదీలలో) రెండు రోజులపాటు రాష్ట్ర స్థాయి స్టేక్హోల్డర్ల సదస్సు మర్రి చెన్నా రెడ్డి మానవ వనరుల సంస్థలోనిర్వహిస్తున్నారు. రేపు ఉదయం జరిగే ఈ ప్రారంభోత్సవ సదస్సుకు సుప్రీం కోర్టు జడ్జి జస్టిస్ సూర్య కాంత్ ముఖ్య అతిధిగా హాజరవుతున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, హై కోర్ట్ చీఫ్ జస్టిస్ సుజోయ్ పాల్, డీజీపీ జితేందర్, ప్రభుత్వ మహిళా , శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనిత రామచంద్రన్ , యూనిసెఫ్ చీఫ్ ఫీల్డ్ ఆఫీసర్ డాకట్ జలాలెం టిఫన్స్, రాష్ట్ర లీగల్ సెల్ అథారిటీ కార్యదర్శి పంచాక్షరీ లు కూడా హాజరవుతారు. వివిధ అంశాలపై ఈ రెండు రోజుల సదస్సులో జరిగే చర్చల్లో పలువురు ప్రముఖులు పాల్గొంటారు.

## నీట్ యూజీ 2025 ఫలితాలను సవాల్ చేస్తూ దాఖలైన పిటీషన్ కొట్టివేసిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ జూలై 4 : నీట్ యూజీ-2025 ఫలితాలను మళ్లీ రిలీజ్ చేయాలని కోరుతూ దాఖలైన పిటీషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఓ ప్రశ్నలో తప్పు తలెత్తిన నేపథ్యంలో ఆ ఫలితాలను మళ్లీ ప్రచురించాలని కోరుతూ పిటీషన్ దాఖలైంది. జస్టిస్ పీఎస్ నర్సింహా, ఆర్ మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటీషన్‌పై తీర్పునిచ్చింది. రెండు రోజుల క్రితమే ఇలాంటి పిటీషన్‌ను తిర్కసరించినట్లు ధర్మాసనం తెలిపింది. వ్యక్తిగత పరీక్షలతో డీల్ చేయలేదని కోర్టు చెప్పింది. మల్టిపుల్ కరెక్ట్ ఆన్సర్లు ఉన్న విషయాన్ని అంగీకరిస్తామని, కానీ లక్షల మంది రాసిన పరీక్షల్లో జోక్యం చేసుకోలేమని, ఇదేమీ వ్యక్తిగ కేసు కాదు అని, వేల మంది విద్యార్థులు దీని వల్ల ప్రభావానికి గురయ్యే అవకాశం ఉన్నట్లు సుప్రీంకోర్టు చెప్పింది.నీట్ యూజీ పరీక్ష పత్రంలో తప్పుడు ప్రశ్న వచ్చిందని, ఆ తప్పును సరి చేసి, మళ్లీ ఫలితాలను రిలీజ్ చేయాలని కొందరు అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. కౌన్సింగ్ ప్రక్రియను ఆపేందుకు స్టే ఇవ్వాలంటూ కోర్టును కోరారు. నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రెన్స్ టెస్ట్ ప్రవేశ పరీక్షను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే.

# సంక్షేమ పాఠశాలలు, కళాశాలల్లో నల్లగొండ కలెక్టర్ తనిఖీ

### మౌలిక సదుపాయాలను కల్పించాలంటూ ఆదేశాలు



హైదరాబాద్ : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం జిల్లాలో ఉన్న పలు సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలను, కళాశాలలను సందర్శించి రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల్లో ఉన్న మౌలిక సదుపాయాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సాంఘిక సంక్షేమ, వెనుకబడిన తరగతుల సంక్షేమ, గిరిజన సంక్షేమ, మైనార్టీ సంక్షేమ, బాలుర ,బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలను ఆమె ప్రత్యక్షంగా సందర్శించి ఆయా పాఠశాలలు, కళాశాలలో ప్రస్తుతం ఉన్న మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు. అంతేకాకుండా కావలసిన మౌలిక సదుపాయాల వివరాలను సేకరించారు . ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ ముందుగా గుండ్లపల్లి( డిండి) మండల కేంద్రంలో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించి మౌలిక సదుపాయాల వివరాలు కనుకున్నారు .ఆ తర్వాత చందంపేట గిరిజన బాలికల మినీ గురుకులాన్ని సందర్శించి అక్కడ కూడా వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత దేవరకొండలో ఉన్న తెలంగాణ గిరిజన బాలికల గురుకుల ప్రతిభా పాఠశాల/కళాశాల, గిరిజన బాలుర గురుకుల పాఠశాల/ కళాశాల, కొండభీమనపల్లి వద్ద ఉన్న మైనార్టీ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల/ కళాశాల, అలాగే తెలంగాణ బీసీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, అవసరమైన మౌలికవసతులను పరిశీలించారు. ఆ తర్వాత కొండమల్లేపల్లిలో సైతం తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో, తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలో ,మహాత్మ జ్యోతిబాపూలే బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలో మౌలిక సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం నల్గొండ జిల్లా కేంద్రంలో సాంఘిక సంక్షేమ బాలుర, బాలికల రెసిడెన్షియల్ పాఠశాల/ కళాశాలల్లో, బిసి గర్ల్స్ హాస్టల్, జీవీ గూడెం లో ఉన్న సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలను సందర్శించి అక్కడ ఉన్న మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు. కాగా ఆయా పాఠశాలలు, కళాశాలల్లో అవసరమైన అదనపు బ్లాకులు, విద్యార్థులకు టాయిలెట్లు, బాత్రూంలు, డ్యూయల్ డేస్కులు, తరగతి గదులు, తాగునీటి సౌకర్యం, మంచాలు,తదితర అవసరాలను అడిగి వివరాలు సేకరించారు.ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో తాగునీటి ఓహెచ్ఎస్ఆర్ లు కావాలని, అదనంగా టాయిలెట్ బ్లాకులు కావాలని, డార్మెటరీ కావాలని ,కాంపౌండ్ వాల్, బాత్రూంలు, సోలార్ ఫెన్సింగ్, డ్యూయల్ డెస్కులు, రెసిడెన్షియల్ బ్లాక్లులు, మంచాలు కావాలని జిల్లా కలెక్టర్ తో ఆయా కళాశాలల, పాఠశాలల ప్రిన్సిపల్స్ తెలియజేశారు.

జిల్లా కలెక్టర్ వెంట ఆయా పాఠశాలల/ కళాశాలల ప్రిన్సిపల్స్ తో పాటు, దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డి, సంబంధిత సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల రీజినల్ కో-ఆర్డినేటర్లు ,తదితరులు ఉన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా పోలీసులకు(ఇంటెలిజెన్స్, స్పెషల్ బ్రాంచ్) శిక్షణా తరగతులు ఏర్పాటు చేయాలి

- అక్రమంగా అరెస్ట్ చేసిన ఏఐవైఎఫ్ నేతలను విడుదల చేయాలి
- ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి డిమాండ్

హైదరాబాద్ : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పోలీసు యంత్రాంగంకు శిక్షణా తరగతులు ఏర్పాటు చేయాలని, నేడు రాష్ట్ర వ్యాప్తంగా ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఎటువంటి ప్రభుత్వ కార్యాలయాల ముట్టడి కార్యక్రమాలకు పిలుపునివ్వకున్నా పోలీసులు అన్ని జిల్లాల్లో ఉన్న ఏఐవైఎఫ్ నేతలను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తూ, బేషరతుగా తక్షణమే విడుదల చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ ఇటీవల కాలంలో రాష్ట్ర పోలీసులు ఆయా పార్టీ, ప్రజా సంఘాలకు సంబంధం లేకున్నా, ఎటువంటి ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలకు పిలుపునివ్వకున్నా అక్రమంగా అరెస్టులకు పాల్పడటం అప్రజాస్వామికమన్నారు. వామపక్ష కమ్యూనిస్టు పార్టీ సీపీఐ వాటి అనుబంధ ప్రజా సంఘాలు సమాజ హితాన్ని, ప్రజా వ్యతిరేక విధానాలపై కేంద్ర, రాష్ట్ర పాలకుల తీరును నిరసిస్తూ నిరంతరం పోరాటాలు, ఉద్యమాలు నిర్వహిస్తుందని, రాజీలేని పోరాటాలు చేపడుతాయన్నారు. ఏదేని కార్యక్రమాలున్నా ముందుగానే బహిరంగంగా ప్రచారం ద్వారా నిరసనలు, ముట్టడిలు చేపడుతామన్నారు. కానీ ఇవేమీ పట్టకుండా పోలీసు యంత్రాంగం,ఇంటెలిజెన్స్, కాంగ్రెస్ ప్రభుత్వం గత బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్య పోకడలనే అనుసరిస్తున్నదని ధ్వజమెత్తారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను సైతం నీరుగార్చేలా అధికారుల పోకడలు అప్రజాస్వామికన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో రాజ్యాంగం ప్రసాదించిన పోరాట హక్కులను గౌరవించాలని, అరెస్టులతో అణచివేత ధోరణిని కట్టడి చేయవచ్చనే దృక్పథంను మార్చుకోవాలని వారు డిమాండ్ చేశారు.

అదే విధంగా కొద్దిమంది పోలీస్ అధికారులు రాజకీయ అవగాహన లోపంతో ఏ పార్టీ, సంఘాలు పిలుపు ఇచ్చిందో... ఎవరు ఆయా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారో.... ఎవరిని అదుపులోకి తీసుకోవాలో తెలుసుకోలేని పరిస్థితుల్లో మన రాష్ట్రంలోని పోలీసు అధికారులు ఉన్నారని విమర్శించారు. కొన్ని పోలీస్ స్టేషన్లో అయితే పై నుండి ముందస్తు అరెస్ట్ లిస్ట్ వచ్చిందంటూ,ఒకవేళ లిస్ట్ లో పేరు లేకున్నా మా ఉన్నతాధికారులకు మేము కస్టడీలోకి తీసుకున్నామని చూపించడానికి ఒక గ్రూప్ ఫోటో చాలు అంటూ, నేతలను అడుగుతున్నారని, ఈ విధానాలన్నీ దుర్మార్గమని వారు ధ్వజమెత్తారు. ఇంటెలిజెన్స్, స్పెషల్ బ్రాంచ్ పోలీసుల అవగాహన లేమి వైఫల్యం కారణంగానే, ఈ పొరపాట్లు జరుగుతున్నాయని అందుకే రాష్ట్ర పోలీసు యంత్రాంగం శిక్షణా తరగతులను ఏర్పాటు చేసి పూర్తి స్థాయి అవగాహనను కల్పించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర సమితి సభ్యులు మాజీద్ అలీ ఖాన్, వంశీ పాల్గొన్నారు.

# సంపాదకీయం

## సహకారం సమాజ అభివృద్ధికి మార్గం

ప్రపంచం నేడు అనేక సంఘర్షణల మధ్య సామాజిక సమగ్రత కోల్పోతున్న తరుణంలో, సమానత్వాన్ని, సమిష్టి ప్రయోజనాన్ని, సమాజ సంక్షేమాన్ని ప్రాతినిధ్యం వహించే వ్యవస్థ సహకార మొక దారి చూపుతుంది. ప్రతి సంవత్సరం జూలై మొదటి శనివారం రోజున ప్రపంచ మంతటా అంతర్జాతీయ సహకార దినోత్సవం జరుపు కుంటారు. ఈ సంవత్సరం, 2025లో, జూలై 5న ఈ దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతోంది. ఇది కేవలం ఒక ఉత్సవం కాదు%ౌ% సహకార భావనను మరింత విస్తరించేందుకు, సామాజిక భద్రతకు, ఆర్థిక సమానత్వానికి మార్గదర్శకంగా నిలిచే రోజుగా భావించాలి. సహకార భావనకు వాస్తవంగా భారతీయ సమాజంలో చక్కటి ఆదర్శాలున్నాయి. ఉమ్మడి వ్యవస్థలు, గ్రామ సభల సహకార జీవన విధానం, సహపంక్తి భోజనాలు, కలిసికట్టుగా వ్యవసాయం ం ఇవన్నీ ప్రాచీన భారత సహకార మౌలిక భావనలే. ఆధునిక సహకార ఉద్యమం మాత్రం 19వ శతాబ్దంలో ఇంగ్లాండ్‌లో జన్మించింది. 1844లో రోచ్డేల్ పట్టణంలో పలువురు కార్మికులు కలిసి ఏర్పాటు చేసిన "రోచ్డేల్ సొసైటీ ఆఫ్ ఈక్విటబుల్ పైనీర్స్" ఆధునిక సహకార ఉద్యమానికి పునాది వేసింది. వారు ప్రవేశ పెట్టిన ప్రజాస్వామిక నియంత్రణ, స్వచ్ఛంద సభ్యత్వం, లాభాల సమాన పంపిణీ, శిక్షణ, విద్య వంటి సూత్రాలు నేటి సహకార విధానాలకు మార్గదర్శక మయ్యాయి. ప్రపంచ స్థాయిలో సహకారాల సమన్వయానికి ఇంటర్నేషనల్ కోఆపరేటివ్ అలయన్స్ అనే సంస్థ 1895లో ఏర్పడింది. ఇది ప్రస్తుతం 110 కంటే ఎక్కువ దేశాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రపంచ సహకార వేదిక. ICA, ఐక్యరాజ్య సమితి సంయుక్తంగా 1995లో ప్రారంభించిన అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూలై మొదటి శనివారానికి కేటాయించింది. వాస్తవానికి ప్రపంచం లోని విపత్తుల సమయంలో, సహకార సంస్థలు తమ సభ్యులకు ఆర్థిక, మానసిక, వృత్తి పరంగా అండగా నిలిచిన ఉదాహరణలు అనేకం. భారత దేశంలో సహకార భావన వ్యవస్థీకృతంగా 1904లో బ్రిటిష్ ప్రభుత్వం రూపొందించిన సహకార క్రెడిట్ సంఘాల చట్టంతో ప్రారంభమైంది. తర్వాత 1912, 1969, 2002లో అనేక చట్టాలు రూపు దిద్దు కున్నాయి. స్వాతంత్ర్యానంతరం సహకార ఉద్యమానికి కొత్త ఊపొచ్చింది. గ్రామీణ వ్యవసాయ అభివృద్ధికి, ప్రజల ఆర్థిక స్వావలంబనకు ఇది కేంద్ర బిందువుగా నిలిచింది. 1954లో భారత ప్రభుత్వం సహకారాలను అభివృద్ధికి కీలక పునాది చేసుకోవాలని నినాదించింది. 1991 తర్వాత ఉదారీకరణ వల్ల కొన్ని సహకార సంస్థలు వెనకబడ్డా.. నేటికీ ఈ వ్యవస్థ ఎంతో మంది చిన్న రైతులకు, కార్మికులకు, మహిళలకు, గృహనిర్మాణ సంఘాలకు మార్గదర్శకంగా నిలుస్తోంది.

సహకార ఉద్యమానికి శాశ్వత గుర్తింపు నిచ్చిన మహానుభావుడు డాక్టర్ వర్గీస్ కురియన్. ఆయనే భారత పాల విప్లవానికి శిల్పి. అమూల్ అనే గుజరాత్ పాల సహకారాన్ని స్థాపించి దేశ వ్యాప్తంగా లక్షలాది గోరక్షక రైతులను ఆర్థికంగా నిలబెట్టాడు. భారత్‌ను ప్రపంచ అగ్ర పాల ఉత్పత్తి దేశంగా తీర్చిదిద్దాడు. ఆయన చూపించిన సహకార నమూనా వ్యవసాయం, డెయిరీ రంగాల లోనే కాదు, గ్రామీణ అభివృద్ధి లోనూ ఆదర్శంగా నిలిచింది. లాభం కోసం కాదు, సభ్యుల సంక్షేమం కోసం సాగే కార్యకలాపాలే అసలైన సహకార లక్ష్యంగా ఆయన విశ్వసించాడు. ఇక ప్రాంతీయ స్థాయిలోనూ సహకార విజయాల కోసము ఎన్నో ఉదాహరణలు చెప్పుకోవచ్చు. మహారాష్ట్రలోని షుగర్ కోఆపరేటివ్‌లు గ్రామీణ ఆదాయాన్ని పెంచే వనరులుగా మారాయి. గుజరాత్‌లో అమూల్, బనాస్కాంతా, మేహసానా డెయిరీలు ప్రపంచ స్థాయిలో నిలిచాయి. కేరళలో "కుడుంబశ్రీ" సహకార వేదికలుగా మహిళా సాధికారతకు మార్గం చూపుతున్నాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో విజయ డెయిరీ, తిరుమల డెయిరీ సహకార డెయిరీలు రైతుల పక్షంగా నిలుస్తున్నాయి. అలాగే గ్రామీణ బ్యాంకింగ్, పాడి పరిశ్రమ, గృహ నిర్మాణ సహకారాలు వేలాది కుటుంబాలకు జీవనాధారం అయ్యాయి. ప్రపంచ వ్యాప్తంగా 3 మిలియన్లకు పైగా సహకార సంస్థలు ఉన్నాయంటేనే వాటి ప్రభావాన్ని అంచనా వేసుకోవచ్చు. ఇవి 12 కోట్ల మందికి పైగా ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్నాయి. భారత్‌లో 8 లక్షలకు పైగా సహకార సంస్థలు, 30 కోట్లకు పైగా సభ్యులతో ఈ రంగం భారత ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచింది. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, జిల్లా సహకార బ్యాంకులు, గృహనిర్మాణ సంఘాలు, మార్కెటింగ్ సహకార సంస్థలు – ఇవన్నీ సామూహిక శక్తిని ఎలా ప్రదర్శించగలవో చూపిస్తున్నాయి. 2021లో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సహకార మంత్రిత్వ శాఖ ఈ రంగాన్ని మరింత బలోపేతం చేస్తోంది. దీని ద్వారా సహకార సంఘాల మధ్య సమన్వయం, పారదర్శకత, నూతన పునరాగమనం సాధ్యమవుతోంది. సహకార రంగంలో డిజిటల్ పరిష్కారాలు, నూతన ప్రణాళికలు అమలవుతున్నాయి. ముఖ్యంగా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలను మల్టీ–సర్వీస్ సెంటర్లుగా అభివృద్ధి చేయడం, ఉత్పత్తి–వితరణలో వాటి పాత్ర పెంపు వంటి కార్యక్రమాలు సాగుతున్నాయి.

వ్యక్తిగత ప్రయోజనం కన్నా సమిష్టి ప్రయోజనం గొప్పదని ఈ దినోత్సవం మనకు గుర్తుచేస్తుంది. సహకార సంస్థలు మనకు నేర్పిన పాఠం – నమ్మకం, సమానత్వం, పరస్పర సాయంతో ముందుకు సాగటం. ఈ విలువలను మన జీవితాల్లో పాటించి, సహకార ఉద్యమాన్ని అభివృద్ధి పథంలో నడిపించాల్సిన అవసరం నేడు మరింత ఎక్కువగా ఉంది. సహకారం అనేది కేవలం సంస్థ వ్యవస్థ మాత్రమే కాదు – అది జీవన పద్ధతి. మనం జీవన విధానాన్ని మార్చు కుంటేనే సమాజంలో స్థిరత్వం, సమానత్వం, సాధికారత సాధ్యం అవుతుంది. జూలై 5న జరుపుకునే అంతర్జాతీయ సహకార దినోత్సవం మనకు ఓ మార్గదర్శకం. ఇది మనకు సామూహిక శక్తిని గుర్తు చేస్తుంది. సమాన హక్కులు, నైతిక విలువలు, ప్రజా పాలన, ఆత్మనిర్భరత అనే లక్ష్యాలవైపు మన ప్రయాణాన్ని మళ్లిస్తుంది. సహకారం అనేది సమాజాన్ని అంధకారం నుంచి వెలుగులోకి తీసుకెళ్లే శక్తివంతమైన సాధనం. ఈ దినోత్సవం సందేశం ం "ఒక్కడే కాదు పలువురు కలిసినప్పుడు మార్పు సాధ్యం.. సహకారమే శాశ్వత అభివృద్ధికి మార్గం".

# జ్ఞానపీఠ అవార్డు గ్రహీత రావూరి

ప్రతిష్టాత్మకమైన జ్ఞానపీఠ్ అవార్డు పొందిన మూడో తెలుగు రచయిత రావూరి భరద్వాజ. ఆయన కన్నా ముందు ఈ అవార్డు కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణకు, డాక్టర్ సి. నారాయణరెడ్డికి ఈ అవార్డు లభించింది. భరద్వాజ 2011లో త్రిపురనేని గోపీచంద్ పురస్కారాన్ని, 2009లో లోక్‌నాయక్ ఫౌండేషన్ సాహిత్య పురస్కారాన్ని, 2012లో జ్ఞానపీఠ పురస్కారాన్ని అందుకున్నారు. రావూరి భరద్వాజ (జూలై 5, 1927 – (అక్టోబరు 18, 2013) తెలుగు లఘు కథా రచయిత, నవలా రచయిత, రేడియోలో రచయితగా పేరు తెచ్చుకున్నారు. గొప్ప భావుకుడైన తెలుగు కవి, రచయిత. రావూరి భరద్వాజ 37 కథా సంపుటాలు, 17 నవలలు, 6 బాలల మినీ నవలలు, 5 బాలల కథా సంపుటాలు, 3 వ్యాస, ఆత్మకథా సంపుటాలు, 8 నాటికలు, ఐదు రేడియో కథానికలు రచించారు. ఈయన బాల సాహిత్యంలో కూడా విశేషకృషి సలిపాడు. సినీ పరిశ్రమలో తెరవెనుక జీవితాన్ని కళ్లకు కట్టినట్టు చిత్రీకరించిన పాకుడు రాళ్ళు నవల భరద్వాజ యొక్క ఉత్కృష్ట రచనగా పరిగణింప బడుతుంది. ఈయన రచనలలో జీవన సమరం మరో ప్రముఖ రచన. తెలుగు రచనా ప్రపంచంలో వినూత్న సాహితీ ప్రక్రియకు శ్రీకారం చుట్టిన ఘనుడాయన. ఆడంబరాలు లేని సాధారణ జీవితం ఆయనది. భరద్వాజకు దిగువ మధ్యతరగతి, పేదప్రజల భాషపై గట్టిపట్టు ఉంది. ఒక బీద కుటుంబంలో జన్మించిన భరద్వాజ కేవలం ఉన్నత పాఠశాల స్థాయి వరకే చదువుకున్నారు. ఆ తరువాత కాయకష్టం చేసే జీవితాన్ని ప్రారంభించారు. చిన్నతనంలో పొలాల్లో గడిపిన భరద్వాజ వ్యవసాయ కూలీల కఠినమైన జీవన పరిస్థితులను గమనించే వారు. అప్పుడే పల్లె ప్రజల భాష, యాస, ఆవేశాలు, ఆలోచనలు, కోపాలు, తాపాలు గమనించిన భరద్వాజ ఆ అనుభవాలను తర్వాత కాలంలో తన రచనలలో నిజమైన పల్లె వాతావరణాన్ని సృష్టించడానికి ఉపయోగించుకున్నారు. 2013 అక్టోబరు 18న రావూరి భరద్వాజ తిరిగిరాని లోకాలకు తరలి వెళ్ళారు. రావూరి 1927 జూలై 5వ తేదీన కృష్ణా జిల్లా లోని నందిగామ తాలూకా కంచికచర్ల సమీపం లోని మోగులూరు (నాటి హైదరాబాదు సంస్థానంలోని) గ్రామంలో రావూరి కోటయ్య, మల్లికాంబ దంపతులకు జన్మించారు. ఆయన విద్యాభ్యాసం 8వ తరగతి వరకే సాగింది. తొలి నాళ్ళలో రావూరి భరద్వాజపై చలం ప్రభావం ఎక్కువగా ఉండేది. యుక్త వయసులోనే తెనాలిచేరి అక్కడ ఒక ప్రెస్సులో పనిచేయటం ప్రారంభించారు. 1946లో నెల్లూరులోని జమీన్ రైతు వారపత్రిక సంపాదక వర్గంలో చేరారు. 1948లో దీనబంధు వారపత్రికకు బాధ్యులుగా ఉన్నారు. జ్యోతి,సమీక్ష, అభిసారిక, చిత్రసీమ, సినిమా, యువ పత్రికల్లో 1959వరకు కొన్నాళ్ళు ఫౌంటెన్ పెన్నుల కంపెనీలో సేల్స్‌మన్‌గా పని చేశారు. అక్కడ యజమాని అమానుషత్వాన్ని భరించలేక రాజీనామా చేసి కొన్నాళ్ళపాటు ఖాళీగా ఉన్నారు. ఆ తర్వాత హైదరాబాదు ఆకాశవాణి కేంద్రంలో 1959లో ప్రూఫ్ రీడింగ్ కళాకారునిగా చేరి చివరకు 1987లో ప్రసంగ కార్యక్రమాల ప్రయోక్తగా పదవీ విరమణ చేశారు.

రావూరి భరద్వాజ గురించి చాలాకాలం పరిశోధన చేసి, రచనల గురించి సమగ్రమైన పరిశీలన చేసిన బొగ్గుల శ్రీనివాస్ ప్రకారం భరద్వాజ సుమారు 187 పైగా పుస్తకాలను వెలువరించారు, 500 పైగా కథలను 37 సంకలనాలుగా, 19 నవలలు, 10 నాటకాలు వ్రాశారు. భరద్వాజ తన తొలి కథ ఒకప్పుడును 16 ఏళ్ల ప్రాయంలో వ్రాశారు. ఇది జానపద శైలిలోసాగే కథ. భరద్వాజపై చలం ప్రభావం మెండుగా ఉంది. చలాన్ని అనుకరిస్తూ ఈయన అనేక సెక్సు కథలు వ్రాశారు. త్వరలోనే సెక్సు కథలు వ్రాయటంలో అందెవేసిన చెయ్యి అనిపించుకున్నారు. అనేక పత్రికలు ఆ వ్యాసంగంలో ఈయన్ను ప్రోత్సహించాయి. ఏ మాత్రం సంకోచం, జంకు లేకుండా జీవనోపాధికై ఆయన అనేక కథలు వ్రాశారు. 1983లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డును పొందారు. నాలోని నీవు, అంతరంగిణి, ఒక ఏకాంతం, ఒకింత వేకువ కోసం వంటి కవితా సంకలనాలు రచించారు. భరద్వాజ రచించిన కౌముది, హిందీ, గుజరాతీ భాషల్లోకి అనువాదమైంది. ఆత్మగతం, బానుమతి, దూరపు కొండలు, జీవనాడి, మనోరత్నం, నీరు లేని నది, సశేషం, స్వప్న సీమలు, స్వర్ణ మంజరి వంటి 11 నాటకాలు రచించారు. బాల సాహిత్యానికి సంబంధించి 33 పుస్తకాలు రచించారు. పిల్లల కోసం ఏడు నవలలు రాశారు. విచిత్రమైన మానవ భావోద్వేగాలే ప్రధానాంశాలుగా కథలు వ్రాసే భరద్వాజ శైలి సరళమైనది. పాత్ర చిత్రీకరణలో, ఒక సన్నివేశాన్ని పరిచయం చేయటంలో రావూరి భరద్వాజకు ఉన్న ప్రజ్ఞ అద్భుతమైనది. రావూరి భరద్వాజ పేరు ప్రఖ్యాతులు తెచ్చిన రచనల్లో ముఖ్యమైనది, చలనచిత్ర పరిశ్రమను వస్తువుగా చేసుకొని తెలుగులో వెలువడిన మొట్ట మొదటి నవల పాకుడు రాళ్లు. భరద్వాజ దీనికి మాయ జలతారు అని నామకరణం చేశారు. అయితే శీలా వీర్రాజు పాకుడురాళ్లు అనే పేరు పెట్టాడు. మల్లంపల్లి సోమశేఖర శర్మ, ముదిగొండ సుబ్రహ్మణ్య శర్మల ప్రోత్సాహంతో రావూరి భరద్వాజ తాను అంతకు ముందే రాసిన 'పాలపుంత' అనే ఓ పెద్ద కథని పాకుడురాళ్లు నవలగా రాశారు. మూడు సంవత్సరాల పాటు కృష్ణా పత్రికలో ధారా వాహికగా వెలువడిన పాకుడురాళ్లు నవలపై శ్రీకృష్ణదేవ రాయ, శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయాల్లో పరిశోధనలు జరగడం విశేషం.రావూరి భరద్వాజకు 1980లో ఆంధ్ర విశ్వ విద్యాలయం, 1987లో జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వ విద్యాలయం, 1991లో నాగార్జున విశ్వ విద్యాలయం గౌరవ డాక్టరేట్లు ప్రదానం చేసి గౌరవించాయి. 1980లో కళాప్రపూర్ణ – ఆంధ్ర విశ్వవిద్యాలయం,1983లో కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం, 1985లో సోవియట్ భూమి నెహ్రూ పురస్కారం ఇనుక తెర వెనకకు లభించింది. 1987లో రాజాలక్ష్మీ ఫౌండేషన్ అవార్డు,1987లో తెలుగు కళాసమితి కె.వి.రావు, జ్యోతిరావు అవార్డు, 1997లో తెలుగు విశ్వ విద్యాలయం నుండి సాహిత్యలో విశిష్ట పురస్కారం, 2007లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కళారత్న అవార్డు, 2008లో లోక్ నాయక్ ఫౌండేషన్ పురస్కారం, (వినూత్న సాహితీ ప్రక్రియ కల్పించినందుకు, డిసెంబరు 4 వ తేదీన ప్రకటించారు), 2011లో కేంద్ర సాహిత్య అకాడమీ, వంగూరి ఫౌండేషన్, గోపీచంద్ జాతీయ సాహిత్య పురస్కారాలు లభించాయి. 2012లో జ్ఞానపీఠ అవార్డు తెలుగు సాహిత్యానికి ఆయన చేసిన బహుముఖమైన కృషికి దక్కింది.

# కార్మికులకు మరణశాసనం లేబర్‌కోడ్స్

1991లో వచ్చిన సరళీకృత ఆర్థిక విధానాలు, కేంద్ర ప్రభుత్వం కార్మికుల వ్యతిరేక వైఖరి, ప్రయివేటీకరణ పోకడల్ని నిరసిస్తూ, కార్మిక హక్కుల్ని కాపాడటం కోసం పది కేంద్ర కార్మిక సంఘాలు నాటి నుండి నేటి వరకు దేశవ్యాప్తంగా 21 సమ్మెలు నిర్వహించాయి. ప్రధాన రంగాల ప్రయివేటీకరణ, విదేశీ పెట్టుబడి ఆహ్వానాన్ని వ్యతిరేకిస్తూ మొదటి దేశవ్యాప్త సమ్మె 29 నవంబర్ 1991లో మొదలైంది. కార్మికులకు అధిక వేతనాలు, సామాజిక భద్రత కల్పించడం, కార్మిక చట్టాల్లో సంస్క రణలకు వ్యతిరేకంగా జరిగిన దేశవ్యాప్త సమ్మెల్లో కార్మికులు ప్రతియేటా పాల్గొంటు న్నారు. అంతేకాక ఉద్యోగ భద్రత, పెన్షన్ హక్కును డిమాండ్ చేస్తూ కార్మికులు సమ్మెలు నిర్వహిస్తున్నారు. 2020 నవంబర్ 26న జరిగిన దేశవ్యాప్త సమ్మెలో 25 కోట్ల మంది అనగా 250 మిలియన్ల కార్మికులు కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సమ్మె ద్వారా తమ నిరసన తెలియజేశారు. ఇది ప్రపంచంలో జరిగిన అతిపెద్ద సమ్మెల్లో ఒకటని జాతీయ, అంతర్జాతీయ మీడియా సంస్థలు అభివర్ణించాయి. 2019 జనవరి 8–9 తేదీల్లో జరిగిన రెండు రోజుల సమ్మె, 2022 మార్చి 28–29 తేదీల్లో జరిగిన సమ్మెలు, బ్యాంకింగ్, రవాణా, ప్రభుత్వ రంగ సంస్థల్ని ప్రభావితం చేశాయి. కేంద్ర కార్మిక సంఘాల ఉమ్మడి వేదిక కార్మికుల హక్కుల కోసం పోరాడే శక్తివంతమైన వేదికగా నిలుస్తున్నది. జులై 9న నిర్వహించే దేశవ్యాప్త సమ్మె కూడా అందులో భాగం కానుంది.

ప్రస్తుతం మోడీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికులను బానిసత్వంలోకి నెట్టి వేసే లక్ష్యంతో 29 కార్మిక చట్టాల్ని రద్దు చేసి, వాటిస్థానంలో నాలుగు లేబర్ కోడ్స్‌ను అమలు చేసేందుకు అడుగులు వేస్తున్నది. ఫ్యాక్టరీల్లో, పని ప్రదేశంలో యూనియన్లు లేకుండా చేయటమే లక్ష్యంగా, కార్మికవర్గాన్ని నిరాయుధుల్ని చేయడమే ధ్యేయంగా ఈ లేబర్ కోడ్స్ అని స్పష్టమవుతున్నది. 2002లో అప్పటి వాజ్‌పాయి ప్రభుత్వం 2వ లేబర్ కమిషన్‌ను రవీంద్రవర్మ నేతృత్వంలో నియమించి 44 కార్మిక చట్టాల స్థానంలో లేబర్ కోడ్స్‌ను తీసుకురావాలని ప్రతిపాదించింది. ప్రస్తుత మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక, చట్టవిరుద్ధ విధానాలు దాదాపు అన్ని కూడా 2వ లేబర్ కమిషన్ సిఫార్సులను పోలి ఉండటాన్ని గమనిస్తే అప్పటినుండి యజమానులకు అనుకూలంగా, కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాయ పూనుకున్నదన్న విషయం అవగతమవుతున్నది. 2005లో అప్పటి యూపీఏ ప్రభుత్వానికి వామపక్ష పార్టీల సహకారం ఉండటం వల్లన లేబర్‌కోడ్స్‌ను తీసుకురావడానికి వెనకడుగు వేసింది. 2014లో తిరిగి అధికారంలోకి వచ్చిన బీజేపీ నాలుగు లేబర్ కోడ్స్‌ను తీసుకొచ్చి వాటి ప్రక్రియను ప్రారంభించింది. కార్మిక సంఘాల సమ్మెలు, పోరాటాల వలన వెంటనే అమలు చేయడానికి ప్రభుత్వానికి సాధ్యం కాలేదు. 2019లో మూడోసారి అధి కారం చేపట్టిన తర్వాత పార్లమెంట్‌లో వేతనాల కోడ్‌ను పాస్ చేయించుకుంది. 2020లో మిగిలిన మూడు పారిశ్రామిక సంబం ధాల కోడ్, సామాజిక భద్రత కోడ్, వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితుల కోడ్స్‌ను ఆమోదించుకుంది. మూడు వ్యవ సాయ నల్లచట్టాలు పార్లమెంటులో ప్రవేశపెట్టగా అప్పటి ప్రతిపక్ష పార్టీల పార్లమెంట్ సభ్యులు వాటికి నిరసనగా వాకౌట్ చేసిన సమయంలో ఈ లేబర్ కోడ్స్‌ను దొడ్డిదారిలో ఆమోదింపజేసుకుంది.

ఈ లేబర్‌కోడ్స్‌ను సరిగ్గా పరిశీలిస్తే కార్మిక వర్గంపై ప్రత్యక్ష దాడిచేసి వారి హక్కుల్ని హరించేందుకు ఉద్దేశించిన విధంగా ఇవి రూపొందించబడ్డాయి. దేశ సహజ వనరులను, ప్రజలను దోచుకోవడానికి, కార్పొరేట్ యాజమాన్యాలకు లాభాలు కట్టబెట్టడానికి, కార్మికులను మరింత దోపిడీ చేసేలా ఉన్నాయి. ఈ ప్రమాదాన్ని పసిగట్టిన కార్మికులు, సంఘాలు కార్మికులతో కలిసి నిరంతర పోరాటాలు, ఆందోళనలు, ప్రతిఘటనలు చేయడం వల్ల ఈ నాలుగేండ్ల నుంచి ఈ లేబర్‌కోడ్స్‌ని అమలు చేయటంలో కేంద్రం కాస్తా వెనుక్కు తగ్గింది. అయితే 2025లో ఈ లేబర్ కోడ్స్‌ను ఎలాగైనా అమలు చేయలనే లక్ష్యంగా ముందుకు సాగుతున్నది. ఇప్పటికే మోడీ ప్రభుత్వం "జన విశ్వాస్" అనే చట్టంలోని నిబంధనల ప్రకారం అనేక చట్టాల కింద కార్పొరేట్లకు సంబంధించి 180 నేరాలను నేరరహితం చేసింది. ఈ చట్టాలను ఉల్లంఘించినందుకు యజమానులకు జైలు శిక్షలు విధించే నిబంధనలను ఈ లేబర్ కోడ్స్‌లో ఉపసంహరించింది. 2025 కేంద్ర బడ్జెట్‌లో కూడా మరో 100 నేరాలను నేర రహితం చేసింది. "శ్రమ సమాధాన్", "శ్రమ సువిధ పోర్టల్"లు యజమానులు కార్మిక చట్ట ఉల్లంఘనలను సులభతరం చేయడానికి, ఫిర్యాదు ఆధారిత తనిఖీలను ఈ లేబర్ కోడ్స్ ద్వారా రద్దు చేసింది.

మరోవైపు కార్మికులు పోరాడి సంపాదించు కున్న హక్కులను కాలరాస్తూ సమిష్టి బేరసారాల చర్యలను లేబర్‌కోడ్స్ తీవ్రమైన నేరంగా పరిగణిస్తున్నది. కార్మికులు వారి సంఘాలు సమిష్టిగా ఫిర్యాదు చేయడం లాంటి వాటిని వ్యవస్థీకృత నేరంగా పరిగణించాలని పేర్కొంటు న్నది. ఫలితంగా నాన్ బెయిలబుల్ శిక్షలతో సహా పోలీసు చర్యలకు దారి తీసే ప్రమాదం కూడా ఉంది. ఈ లేబర్ కోడ్స్ అమలు చేయడానికి ముందుగానే గేట్ మీటింగులు, డిపార్ట్‌మెంటల్ సమావేశాలు, కరపత్రాల పంపిణీ, మెమోరాండాలు అందజేయటం లాంటి ట్రేడ్ యూనియన్ కార్యకలాపాలను, హక్కులను ముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయాల్లో, సంస్థల్లో ఇప్పటికే నిషేధించింది. ఫిక్సడ్ టర్మ్ ఉపాధిని తీసుకురావడం ద్వారా ఉద్యోగ భద్రతతో పాటు అనేక సౌకర్యాలు అందచేయకుండా చూడటమే దీని ప్రధాన ఉద్దేశంగా కనిపిస్తున్నది. శాశ్వత ఉద్యోగి, ఉపాధి అనేది ఒకప్పటి విషయం. ప్రస్తుతం ఔట్‌సోర్సింగ్, అప్రెంటీస్‌లు, ఇంటర్న్‌షిప్‌లు మొదలైన విధానాల ద్వారా కార్మికులను కేంద్రం నియమిస్తున్నది. అంతేకాక ఈపీఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యూటీ సౌకర్యాలను కూడా కార్మికులకు దూరం చేసే రూల్స్‌ను ఈ లేబర్‌కోడ్స్‌లో పొందుపరిచింది. ఇది ట్రేడ్ యూనియన్‌లను బలహీనపరచడానికి, యూనియన్లను తొలగించడానికే అనేది స్పష్టమవుతున్నది.దీనిద్వారా కార్మికుల్లో ఒక భయానక వాతావరణాన్ని సృష్టించే పథకం చాపకింద నీరులా మోడీ సర్కార్ అనుసరిస్తున్నది.

లేబర్ కోడ్స్ అమలు అంటే మొత్తం పరిపాలనలో కార్పొరేట్ పెట్టుబడిదారీ వర్గం విధానాల అమలుకు ఎలాంటి అడ్డం కులు లేకుండా కొనసాగించుకోవడానికి, యథేచ్ఛగా లాభాలు ఆర్జించటానికేనన్నది స్పష్టమవుతున్నది. యూనియన్ల రహిత పని ప్రదేశాల ఏర్పాటు, కార్మికుల సమిష్టి చర్యలను నిర్వీర్యం చేసి వారిని నిరాయుధులను చేయడమే ప్రధాన ఉద్దేశంగా కనిపిస్తున్నది. కార్మికుల హక్కుల్ని కాలరాసే మరణ శాసనాలుగా ఈ లేబర్‌కోడ్స్ పనిచేయ నున్నవి. అందుకే ఈనెల 9న జరగబోయే దేశవ్యాప్త సమ్మెను గతంలో నిర్వహించిన సమ్మెల్లో ఒకటిగా చూడకూడదు. లేబర్ కోడ్స్ అమలును తీవ్రంగా తిప్పికొట్టడానికి ప్రతిఘటనా, పోరాటాల ప్రారం భంగా ఈ సమ్మెను చూడాలి. పెట్టుబడి దారీ విధానాన్ని తరిమేయడంలో కార్మిక వర్గం మరింత మెలకువతో ముందుండాలి. నయా ఉదార వాదానికి వ్యతిరేకంగా, ఐక్యపోరాటాలను మరింత ఉన్నతస్థాయికి తీసుకుని వెళ్లాలి. ఈ సమ్మె రెండవ దశ పోరాటానికి ప్రారంభం మాత్రమేనని దేశ ప్రజానీకానికి తెలియజేయాలి.

# వృత్తి ఉద్యోగాలు మాత్రమే జీవితం కాదు !

కొందరు వృత్తి సంబంధ పనుల్లో తనమునకలై, తమ వ్యక్తిగత పనులనే కాదు తమ కుటుంబాలను కూడా నిర్లక్ష్యం చేస్తూ అనేక ఇతర సమస్యలను ఎదుర్కొంటారు. ఇలాంటి అతిగా పని చేసే వారిని మనం సాధారణంగా పని రాక్షసులుగా పిలుస్తాం. అధిక సమయం వృత్తి లేదా ఉద్యోగ ఉపాధులకే కేటాయిస్తూ, తమను తాము మరిచిపోయి పలు అనారోగ్య సమస్యలకు కూడా లోనవుతున్నారు. వీరిని 'వర్క్‌హాలిక్స్' అని పిలవడం పరిపాటిగా మారింది. 'వర్క్', 'ఆల్కహాల్' అను పదాల కలయికతో ఏర్పడిన 'వర్క్‌హాలిక్స్' గుణం కలిగి ఉన్న వ్యక్తులు వృత్తి ఉద్యోగ ఉపాధుల పనిల్లో మాత్రమే మునిగిపోయి తనను తాను మరిచి పోయి, కుటుంబాన్ని నిర్లక్ష్యం చేసి, తమ వ్యక్తిగత జీవితాలకు సహితం దూరమై తమ తమ జీవితాలను దుర్భరంగా మార్చుకుంటూ, అనారోగ్యాల బారిన పడడం చూస్తున్నాం. వృత్తికి సంబంధించిన పనులను చేయాలి కాని వ్యక్తిగత జీవితానికి, కుటుంబ సభ్యులకు కూడా తగిన సమయం కూడా కేటాయిస్తూ సమతుల్యతలను సాధించడమే అసలైన జీవన మాధుర్యమని తెలుసుకోవాలి. పనికి అనవసర అధిక సమయాలను కేటాయించడం, పని గంటలను మరిచి పనిలో మునిగి పోవడం లాంటి గుణాలు తమ జీవితాలను దుఃఖముతో చేస్తాయని అవగాహన పర్చడానికి ప్రతి ఏట 05 జూలైన ప్రపంచ దేశాలు "జాతీయ వర్క్‌హాలిక్స్ దినం" లేదా "జాతీయ అతిగా పని చేసే వారి దినం"గా పాటిస్తారు. ఇలాంటి లక్షణాలు కలిగిన వ్యక్తులు తమకు కేటాయించిన సమయంలో మాత్రమే పని చేస్తూ, వ్యక్తిగత జీవితాలతో పాటు కుటుంబాలకు తగు సమయాన్ని కేటాయిస్తూ జీవితంలో పనికి, ఇతర అంశాలకు సమతుల్యత సాధిస్తూ, సంతోష ఆరోగ్యకర జీవితాలను గడపడానికి ప్రయత్నాలు మొదలు పెట్టాలి. మన పనులను ప్రాధాన్యతాక్రమంలో నిర్ణయించుకొని అన్నింటికీ తగిన సమయం కేటాయించాలి. మనం వృత్తి పనులు చేయడానికి మాత్రమే కాదని గమనించాలి. మనకంటూ ఒక వ్యక్తిగత జీవితం ఉంది. మనకు కూడా అభిరుచులు ఉంటాయి. మనకు కూడా అందరితో కలిసి ఆనందంగా జీవించాలని ఉంటుంది. అభిరుచులను తీర్చుకోవాలని ఉంటుంది. మన కుటుంబాన్ని, సంతానాన్ని ఉన్నత స్థాయికి చేర్చాలని కూడా ఉంటుంది. జీవనోపాధికి ఏదో ఒక వృత్తిని ఎంచుకుంటాం. దాని నుంచి లభించే జీతంతో మనదైన జీవితాలను గడుపుతాం. జీతం మాత్రమే జీవితం కాదని తెలుసుకోవాలి. వృత్తి పనుల్లో అధిక సమయం కేటాయించడం ఉత్తమం కాదు. మనకు కేటాయించిన దాదాపు 8 గంటల సమయంలో మాత్రమే ఏకాగ్రతతో పని చేయాలి, ఉత్తమ ఫలితాలను సాధించాలి. అధిక సమయం పని చేస్తే ఏకాగ్రత లోపించి తక్కువ ఫలితాలు లేదా ఎక్కువ తప్పులు జరుగుతాయి. దీనితో మానసిక ఒత్తిడి, ఆందోళన, నిరాశ, నిద్రలేమి, అలసట, తలనొప్పి లాంటివి ఆవహిస్తాయి. అనారోగ్యం మనల్ని ఆక్రమిస్తుంది. ఓవర్ వర్క్ మనశ్శాంతిని హరిస్తుంది. సంస్థలో చెడ్డ పేరు తెస్తుంది. మనం వృత్తిలో పని గంటలను పాటిద్దాం. సహచర ఉద్యోగులతో సరదాగా కలిసి పని చేద్దాం, పనితో ఏకాగ్రతను పెంచుకుంటూ సాఫల్యత సాదిద్దాం. సమయానుకూలంగా కుటుంబంతో కలిసి వినోదాలు, విందులు, యాత్రలకు ప్రణాళికలు వేద్దాం. జీవితాన్ని సమతుల్యతతో సంతోషాలు నిండిన మహాభాగ్యంగా మలుచుకుందాం. మన ఆరోగ్యం మన చేతుల్లో ఉందని తెలుసుకుందాం. ఆరోగ్యానికి కొంత సమయాన్ని పెట్టుబడిగా పెడదాం. ఆరోగ్యం ఉంటేనే వృత్తి ఉద్యోగాలని తెలుసుకుందాం. వర్క్–లైఫ్‌ను బ్యాలెన్స్ చేసుకుంటూ ఆనంద సుగంధాలతో జీవితాలను కొనసాగిద్దాం. అందరూ మెచ్చే విధంగా జీవనశైలినా మార్చుకుందాం.

# అక్కినేనిని సినీబాట పట్టించిన బలరామయ్య

ఒక వ్యక్తిని చూడగానే మంచి నటునిగా ఎదిగగల లక్షణాలు ఉన్నాయని నిర్ణయించడంలో సిద్ధహస్తులు ఘంటసాల బలరామయ్య. అలా ఆయన తీసుకున్న నిర్ణయంతో తెలుగు సినిమా ప్రపంచం ఒక గొప్ప మహా నటుడిని పొంద గలిగిన నేపథ్యం మరువ లేనిది. ఆయనే నట సామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు. 1947లో బలరామయ్య ఒక రైల్వే ప్లాటిఫారం మీద కనిపించిన వ్యక్తిని చూసి చూడగానే ఆయనకు చిత్రసీమలో బంగారు భవిష్యత్తు ఉందని ఊహించి, అందించిన ప్రోత్సాహం అక్కినేని జీవితాన్ని మలుపు తిప్పిన క్రమం అది. తెలుగు చలనచిత్ర చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయాన్ని లిఖించి చిరస్మరణీయ సంఘటనగా నిలిచిపోయింది. అలా అక్కినేని నాగేశ్వరరావు వంటి మహా నటుడి, నట జీవితానికి పునాది వేసిన వ్యక్తి ఘంటసాల బలరామయ్య. అక్కినేని నాగేశ్వరరావుకు " సీతారామ జననం " (1944), ద్వారా తెరయోగం కలిగించడమే కాకుండా, ఎ.యన్.ఆర్ .కు వెంటనే రెండవ చిత్రం రావాలని పని గట్టుకొని వేరొక దర్శకుని చుట్టూ తిరిగిన సహృదయులు ఆయన.పౌరాణిక చిత్రాలతో మొదలుపెట్టి, జానపద, సాంఘిక చిత్రాలను, చారిత్రక చిత్రాలను, ఎంతో వ్యయ ప్రయాసలతో నిర్మించి, విజయవంతమైన చిత్రాల నిర్మాతగా, దర్శకునిగా తెలుగు చలనచిత్ర పరిశ్రమలో ప్రత్యేకత సాధించిన ఘంటసాల బలరామయ్య.ఘంటసాల బలరామయ్య (జూలై 5, 1906 – అక్టోబరు 29, 1953) తెలుగు సినిమా నిర్మాత, దర్శకులు. 1906, జూలై 5న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, నెల్లూరు జిల్లా పొట్టెపాలెం గ్రామంలో జన్మించారు.

నాటక రంగంలో ప్రసిద్ధులైన బలరామయ్య సోదరులు రాధాకృష్ణయ్య ప్రోత్సాహంతో వీరికి రంగస్థల అనుభవం కలిగింది. అన్నదమ్ములిద్దరూ 1933లో కలకత్తా వెళ్ళి చిత్రరంగంలో అడుగు పెట్టారు. శ్రీరామా ఫిల్మ్స్, కుబేరా పిక్చర్స్ అనే కంపెనీలు పెట్టి 1936లో సతీ తులసి, 1938లో మార్కండేయ, 1940లో మైరావణ చిత్రాల్ని నిర్మించారు. 1940లో ప్రతిభా పిక్చర్స్ సంస్థను నెలకొల్పి పార్వతీ కళ్యాణం సినిమాను స్వీయ దర్శకత్వంలో నిర్మించారు. తరువాతి కాలంలో చిత్ర నిర్మాణం, దర్శకత్వం రెండు నిర్వహిస్తూ గరుడ గర్వభంగం (1943), సీతారామ జననం (1944), ముగ్గురు మరాఠీలు (1946), బాలరాజు (1948), శ్రీ లక్ష్మమ్మ కథ, స్వప్న సుందరి, చిన్న కోడలు (1952) మొదలైనవి తయారు చేశారు. 1944లో నిర్మించిన సీతారామ జననం చిత్రం ద్వారా అక్కినేని నాగేశ్వరరావు, తర్వాత అమర గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు లను తెలుగు చిత్రసీమకు పరిచయం చేశారు. 1948లో నిర్మించిన బాలరాజు సినిమా సాటిలేని విజయాన్ని అందించింది. ప్రతిభా పిక్చర్సు అధినేత ఘంటసాల బలరామయ్య ఎ.ఎన్. ఆర్. తో నిర్మించిన జానపద చిత్రం ముగ్గురు మరాఠీలు విజయవంతం కావడంతో తదుపరి ప్రయత్నంగా 1948 లో అక్కినేని, ఎస్.వరలక్ష్మి, అంజలీదేవి ప్రధాన భూమికలుగా నిర్మించిన చిత్రం బాలరాజు. అంతవరకు తన పాత్రలకు తనే పాడిన నాగేశ్వరరావు ఈ చిత్రం నుండీ ఘంటసాలనే తనకు నేపథ్య గాయకునిగా పాడమనటం జరిగింది. ఘంటసాల ఆయనకు పాడిన తొలిపాట "చెలియా కనరావా". తొలినాట ఎస్.వరలక్ష్మి నటిగానే కాక, నేపథ్యగాయనిగా ఉండేవారు. ఈ చిత్రంలో ఎక్కువ భాగం పాటలు ఆమెవే. అయితే, ఆ చిత్రంలో ఒకే ఒక పాట, అది ఘంటసాలతో "నవోదయం నవోదయం" అనే యుగళ గీతం పాడిన మరొక నేపథ్య గాయని వక్కలంక సరళ.

తోటివారిలో పోటీపడి శ్రీ లక్ష్మమ్మ కథ చిత్రాన్ని కేవలం 19 రోజులలో నిర్మించి విడుదల చేశారు. తెలుగు సినీ రంగానికి వెలలేని సేవలందించిన వీరు 1953, అక్టోబరు 29 అర్థరాత్రిన గుండె పోటుతో పరమ పదించారు. ఆ సమయంలో ఆయన రేచుక్క చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఆ చిత్రాన్ని పి.పుల్లయ్య పూర్తి చేశారు. ఆయన అందరూ అభివృద్ధి చెందాలని, సుఖంగా జీవించాలని కోరుకొనే వారు. ఎన్నో సామాజిక అభివృద్ధి కార్యక్రమాలలో వారు పాల్గొన్నారు. ఆయన మనుమడు ఎస్.ఎస్. తమన్ సంగీత దర్శకుడిగా రాణిస్తున్నారు.

# ప్రజా ప్రతినిధిగా కొణిజేటి రోశయ్య గొప్ప సేవలందించారు

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జులై 04(వుదయం ప్రతినిధి) ప్రజా ప్రతినిధిగా కొణిజేటి రోశయ్య గొప్ప సేవలందించారు అని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి కొణిజేటి రోశయ్య జయంతిని పురస్కరించుకుని గురువారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా యువజన క్రీడలు శాఖ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని రోశయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొణిజేటి రోశయ్య రాష్ట్ర ముఖ్యమంత్రిగా, ఇతర రాష్ట్రాలకు గవర్నర్ గా విశిష్టమైన సేవలు అందించారని తెలిపారు. రోశయ్య రాజకీయ జీవితమంతా ప్రజల సంక్షేమం, నిస్వార్థ సేవకే అంకితమైందని ఆయన సేవలను గుర్తు చేశారు. ఆచరణలో సాధారణత, పరిపాలనలో ప్రతిభ ఆయన ప్రత్యేకతని కొనియాడారు. ఉమ్మడి రాష్ట్రంలో 16 సార్లు బడ్జెట్ ప్రవేశ పెట్టిన ఘనత రోశయ్యకు దక్కుతుందని తెలిపారు. సుదీర్ఘ కాలం ప్రజా ప్రతినిధిగా సేవలు అందించిన రోశయ్య జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది రోశయ్య సేవల్ని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రఘు, ఆర్డిఓ రవి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ముమ్మరంగా వరి నాట్లు


## ఎరువులు కొనుగోలు చేసే రైతులు తగు జాగ్రత్తలు పాటించాలి

## మండల వ్యవసాయ శాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి

జూలై 4 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేటమండలంలో వరి నాట్లు ముమ్మరంగా జరుగుచున్నాయి ప్రతి సంవత్సరం మనకు సుమారు 12వేల 500 ఎకరాల్లో ఓరి మాగాన్ని మన మండలంలో సాగు అవుతుంది ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు గాను నాచారం ఆసన్నగూడెం నాగుపల్లి ముద్దులగూడెం గణేష్ పాడు ఏరియాలో వరి నాట్లు మమరంగా జరుగుతున్నాయి సుమారు ఇప్పటివరకు రెండు వేల ఎకరాల్లో నాట్లు పూర్తి కావస్తున్నాయి దీనికి సంబంధించిన ఎరువులు అందుబాటులో ఉంచడం జరిగింది దీంట్లో భాగంగా ఈరోజు మండలంలోని అన్ని ఎరువుల దుకాణాలను అతనికి నిర్వహించడం జరిగింది అదేవిధంగా విశాల సహకార సంఘం దమ్మపేట నందు కాంప్లెక్స్ ఎరువులు డీఏపీ యూరియా అందుబాటులో కలవు మన మండలం మొత్తం ప్రైవేటు దుకాణాలు మరియు సొసైటీ నందు మొత్తం 260 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు అందుబాటులో ఉంచడం జరిగింది . అదేవిధంగా కాంప్లెక్స్ ఎరువులు 360 మెట్రిక్ టన్లు మరియు డీఏపీ ఎరువు 170 మెట్రిక్ టన్లు అందుబాటులో ఉంది కాబట్టి మన మండలంలో అన్ని పంటలకు ఎరువులు అందుబాటులో ఉంటానికి జిల్లా అధికారులకు తో సమన్వయం చేసుకొని ఎప్పటికప్పుడు ఎరువులను అందుబాటులో ఉంచడం జరుగుతుంది కావున రైతులు సహకరించి ఎరువులను కొనుగోలు చేయనప్పుడు తప్పకుండా తగిన జాగ్రత్తలు తీసుకొని కొనుగోలు









చేయవలసిందిగా వ్యవసాయ శాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి తెలియజేయడం జరిగింది

# హైదరాబాద్ సభకు బయలుదేరిన ఆదిలాబాద్ కాంగ్రెస్ శ్రేణులు

ఆదిలాబాద్,జూలై 04(వుదయం ప్రతినిధి): కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియం నిర్వహిస్తున్న మల్లికార్జున ఖర్గే బహిరంగ సభకు ఆ పార్టీ శ్రేణులు ఆదిలాబాద్ నుంచి శుక్రవారం భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు ప్రత్యేక వాహనాలలో హైదరాబాద్ బయలుదేరి వెళ్లారు. మార్కెట్ కమిటీ చైర్మన్ అశోక్ రెడ్డి, నాయకులు కొండూరీ రవి, సంతోష్, తదితరులున్నారు.

# సమాజాభివృద్ధి కోసం లక్కీశ త్యాగం

బోథ్, జూలై 04(వుదయం ప్రతినిధి): లంబాడి-బంజారా సమాజ అభివృద్ధి కోసం లక్కీశ బంజారా ఎంతో త్యాగం చేశారని మాజీ సర్పంచి గజానంద్ నాయక్ అన్నారు. శుక్రవారం నార్నూర్ మండల కేంద్రంలో లక్కీశ బంజారా 445వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో PACS చైర్మన్ సురేష్ ఆడే, నర్సింగ్ మొరే, సికిందర్, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ కలెక్టరేట్‌లో దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమం

నిర్మల్,జూలై 04(వుదయం ప్రతినిధి): నిర్మల్ కలెక్టరేట్‌లో దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు శుక్రవారం నిర్వహించారు. దొడ్డి కొమురయ్య చిత్రపటానికి అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. దొడ్డి కొమురయ్య శ్రామిక ప్రజల హక్కుల కోసం పోరాడిన గొప్ప నాయకుడని, ఆయన ఆదర్శాలను నేటి తరం భావి ప్రజలకు పరిచయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. బీసీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్, అధికారులు నరసింహ, రమణ, విష్ణు, శ్రీకాంత్, రాజేశ్వర్ ఉన్నారు

# మా కాలనీలో మౌలిక వసతులు కల్పించండి

## కమిషనర్ కు కాలనీవాసుల వినతి



నారాయణపేట టౌన్ జూలై 04(వుదయం ప్రతినిధి) నారాయణపేట పట్టణంలోని మెట్రో ఫంక్షన్ హాల్ వెనుక గల అశోక్ నగర్(గణేష్ నగ ర్) లో కనీస వసతులు లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు అని ఆ కాలనీవాసులు శుక్రవారం కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. కాలనీ ఏర్పడి దాదాపు 8 ఏళ్లు గడుస్తున్నా అధికారులు ఇంతవరకు కనీసవసతులు అయిన రోడ్లు, డ్రైనేజీ,విద్యుత్ సౌకర్యం లేక అవస్థలు పడుతున్నారని కమిషనర్కు వివరించారు. బిసి కాలనీ నుంచి వచ్చే నాలా మురికి నీరు,వర ద నీరు డ్రైనేజీ వ్యవస్థ లేక పోవడంతో ఇళ్ల మధ్యలో నీరు నిలుస్తూ ఇబ్బందులు పడుతున్నారు. మల్లేష్,పల్లె వెంకట్ రాములు ఆధ్వర్యంలో కాలనీ వాసులు మున్సిపల్ కమిష నర్ బోగేశ్వర్ ను కలిసి వినతి పత్రంసమర్పించారు. కమిషనర్ స్పందిస్తూ వసతుల కల్పన కు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# దొడ్డి కొమురయ్య అమరత్వం సంఘటన కాదు, సంఘటిత శక్తి

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్ధన్ పర్వతాలు



నాగర్ కర్నూల్ జూలై 04(వుదయం ప్రతినిధి) తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ఒక మహత్తర పోరాటమని ఆ మహత్తరపోరాటంలో నైజాం సైన్యానికి దొరలు దేశ్ముకులు వ్యతిరేకంగా సాగిన మహత్తర పోరాటంలో నేలపొరిగిన విప్లవ వీరుడు దొడ్డి కొమరయ్య అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్ధన్ పర్వతాలు అన్నారు. శుక్రవారం నాడు దొడ్డి కొమరయ్య 79 వ వర్ధంతి సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వర్ధంతి సభలో ఆయన మాట్లాడుతూ పెత్తందారుల విధానాలకు వ్యతిరేకంగా సామాన్యులు త్యాగాలతో అసామాన్యులుగా చరిత్రలో నిలిచిపోతారనేందుకు నిలువెత్తు సాక్ష్యం దొడ్డి కొమురయ్య నిజాం నిరంకుశ పాలన, భూస్వాముల అణచివేత, అరాచకాలు, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా రైతులు, కూలీలు, పేదలు చేసిన ఒక చారిత్రక తిరుగుబాటు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం. ఈ పోరాట తొలి అమరుడిగా చరిత్రలో నిలిచిన దొడ్డి కొమురయ్య త్యాగం, దోపిడి, అణచివేతలపై నిస్వార్థంగా, ధైర్యంగా పోరాడేందుకు స్ఫూర్తి పతాకం దొడ్డి కొమరయ్య అని ఆయన అన్నారు, దొడ్డి కొమురయ్య ఒక సాధారణ గొర్రెల కాపరి కుటుంబంలో జన్మించిన యువకుడు. నిజాం పాలనలో భూస్వాములు, దొరలు రైతులను, కూలీలను దోపిడీ చేస్తూ, వెట్టిచాకిరీ, అన్యాయమైన పన్నులతో అణచివేస్తున్నారు. ఆంధ్ర మహాసభ ఆధ్వర్యంలో రైతులు, కమ్యూనిస్టు నాయకులు ఈ అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడారు. కొమురయ్య అన్న దొడ్డి మల్లయ్య కమ్యూనిస్ట్ పార్టీ కడవెండి గ్రామ నాయకుడు. ఆయన ప్రభావంతో ఉద్యమంలో చేరాడు

జనగామ జిల్లా కడవెండి గ్రామంలో విసునూరు రామచంద్రారెడ్డి తల్లి జానకమ్మ దొరసాని లేవీ కోసం రైతులను, వెట్టిచాకిరి కోసం వృత్తిదారులను పెట్టే చిత్ర హింసలను తట్టుకోలేక సమ్మెకు దిగారు. తమ సమస్యలపై 1946 జులై 4న శాంతియుతంగా నిరసన ప్రదర్శన చేపట్టారు. అప్పుడే గొర్రెలకాడినుండి తినడానికి ఇంటికి వచ్చిన దొడ్డి కొమురయ్యకు నిరసన ప్రదర్శన విషయం తెలియగానే గొడ్డలి భుజాన పెట్టుకొని ఉత్సాహంతో పరిగెత్తి ప్రదర్శన ముందు వరుసలో చేరాడు. సమ్మె డిమాండ్ల నినాదాలతో కదులుతున్న ర్యాలీ జానకమ్మ దొరసాని గడి ముందుకు రాగానే విసునూరు దేశ్‌ముఖ్ రామచంద్రారెడ్డి గూండాలు గడి గోడలపై నుండి కాల్పులు జరిపారు. ఆ తుపాకీ తూటాలకు నేలకొరిగిన దొడ్డి కొమరయ్య సాగించిన పోరాట అమరత్వం భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిగా ఉండాలని ఆయనలి లిపిలుపునిచ్చారులి లిఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసులు కందికొండ గీత ఆంజనేయులు జిల్లా కమిటీ సభ్యులు నరసింహ పొదిల రామయ్య శంకర్ నాయక్ అశోక్ నాగరాజు నాయకులు మధు కృష్ణయ్య వెంకటయ్య బాలస్వామి తదితరులు పాల్గొన్నారు

# అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

## ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ను అమలు చేసి నోటిఫికెషన్స్ వేయాలి

## డివైఎఫ్ఐ జిల్లా కమిటీ





నాగర్ కర్నూల్ జూలై 04(వుదయం ప్రతినిధి) రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమాలను అరెస్టులతో ఆపలేరని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పసుపుల శివశంకర్ నాగపూర్ మధు అన్నారు శుక్రవారం నిరుద్యోగుల ఉద్యోగుల సాధన కోసం చలో సచివాలయం ముట్టడి కార్యక్రమాన్ని నిర్వీర్యం చేసేందుకే ముందస్తు అరెస్టులు చేయడానికి భారత ప్రజాతంత్ర యువజన సమైఖ్య (డివైఎఫ్ఐ) తీవ్రంగా ఖండిస్తుందిఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చలో సచివాలయం ముట్టడి కార్యక్రమాన్ని నిర్వీర్యం చేసేందుకే రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు అరెస్టులు చేస్తుందని వారు విమర్శించారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చింది. కానీ ఇప్పటివరకు కేవలం గత ప్రభుత్వ నోటిఫికేషన్లతో కలిపి 55 వేల ఉద్యోగాలను మాత్రమే భర్తీ చేసింది. ఇంకా 1,45,000 ఉద్యోగాలను భర్తీ చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన ఉందన్నారు. అదేవిధంగా జాబ్ క్యాలెండర్ను నామమాత్రంగా ప్రకటించి అమలు చేయడం లేదన్నారు. గత బిఆర్ఎస్ చేసిన తప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందన్నారు. నిరుద్యోగ యువతకు ఉ ద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకుండా కాలయాపన చేస్తూ నిరుద్యోగులను మోసం చేస్తుందన్నారు. స్పష్టమైన జాబ్ క్యాలెండర్ ని ప్రకటించి అమలు చేయాలని, తక్షణమే ఉద్యోగాల భర్తీకై నోటిఫికేషన్స్ వేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేంతవరకు నిరుద్యోగ యువతకు ప్రతి ఒక్కరికి ?4000/ నిరుద్యోగ భృతిని ఇస్తామని చెప్పి నేటికీ బడ్జెట్లో నిధులు కేటాయించకుండా అసలు నిరుద్యోగ భృతి అనే పేరు ప్రస్తావించకుండా నిరుద్యోగులను నిర్లక్ష్యం చేస్తుందన్నారు. అనేక ఆశలతో కాంగ్రెస్ పార్టీ ని అధికారంలోకి తీసుకొచ్చిన నిరుద్యోగులను నేడు రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా కాలం వెళ్లదీస్తుందన్నారు. గొప్ప గొప్ప ప్రచార ఆర్భాటాలు నిర్వహిస్తూ ప్రకటనలకే పరిమితమవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్వయం ఉపాధి రుణాలకై రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ప్రారంభిస్తున్నామని చెప్పి దరఖాస్తులను స్వీకరించి జూన్ రెండవ తేదీనే లబ్ధిదారులందరికీ నిధులు మంజూరు చేస్తామని ప్రకటించి నేటికీ ఏ ఒక్కరికి కూడా పథకాన్ని అమలు చేయకుండా, నిధులు మంజూరు చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా రాజీవ్ యువ వికాస పథకాన్నిఅమలు చేయాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీల్లో భాగంగా యూత్ డిక్లరేషన్ హామీలన్నింటిని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అరెస్టు చేసిన డివైఎఫ్ఐ నాయకులను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు మల్లికార్జున్ శ్యాం సుందర్ కురుమయ్య తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా అక్బర్ ఖాన్ జన్మదిన వేడుకలు



జయశంకర్ భూపాలపల్లి జులై 04(వుదయం ప్రతినిధి) కాంగ్రెస్ పార్టీ మహాదేవపూర్ మండల అధ్యక్షుడు అక్బర్ ఖాన్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు శు క్రవారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని శ్రీపతి రావు విగ్రహం వద్ద బ్లాక్ కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షుడు అశ్రర్ ఖురేషి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకల కార్యక్రమలో అధ్యక్షులు అక్బర్ ఖాన్ పాల్గొని కేక్ కట్ చేసి తీపి పంపకాలను జరిపారు కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ అక్బర్ ఖాన్ కి శుభాకాంక్షలు తెలిపారు ఈ వేడుకల కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి ఎర్రవెల్లి విలాస్ రావు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కట్కూ0 అశోక్ గుడాల శ్రీను వామన్ రావు రామారావు, మండలంలోని అన్ని గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు

# ఆర్థిక పరిపాలనలో కొనిజేటీ రోశయ్య ఆదర్శం

## జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్



గద్వాల జులై 04 (వుదయం ప్రతినిధి) రాష్ట్ర ఆర్థిక పరిపాలనలో కొణిజేటి రోశయ్య చూపిన సామర్థ్యం అందరికి ఆదర్శంగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ తెలిపారు. శుక్రవారం ఐడీఓసీ ఆవరణలో కొణిజేటి రోశయ్య జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య ప్రజలపై ప్రేమ, పరిపాలనపై శ్రద్ధ, పని పట్ల నిబద్ధత,ఇవన్నీ ఆయన వ్యక్తిత్వానికి ఆయుధాలుగా నిలిచాయని కొనియాడారు. రోషయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో 16 సార్లు ఆర్థిక శాఖ మంత్రి హోదాలో బడ్జెట్ ప్రవేశపెట్టి అరుదైన ఘనత సాధించారని గుర్తు చేశారు. ఆయన ప్రజాసేవకు గౌరవంగా,ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని అధికారిక కార్యక్రమంగా నిర్వహిస్తోందని తెలిపారు. ఆర్థిక రంగంలో స్థిరత్వాన్ని తీసుకురావడంలో ఆయన కీలక భూమిక పోషించారని తెలిపారు. ప్రతి బడ్జెట్ ఉపాధి, ఆరోగ్యం,విద్య,వైద్య, అభివృద్ధి లక్ష్యాలను కలగలిపే చక్కటి రోడ్‌మ్యాప్‌గా రూపొందించే వారని తెలిపారు. ఆయన నిజాయితీ, క్రమశిక్షణ, నిరాడంబరత, సమర్థత, ప్రజాసేవలో అంకితభావంతో సామాన్య స్థాయిలో నుంచి అత్యున్నత స్థానాలకు ఎదిగిన కొణిజేటి రోశయ్య జీవితం ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ,నర్సింగ రావు, ఏ.ఓ భూపాల్ రెడ్డి, ఈ.డి ఎస్సీ కార్పొరేషన్ నిషిత, జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్, జి.యం ఇండస్ట్రీస్ రామ లింగేశ్వర్ గౌడ్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విధులను సమర్థవంతంగా నిర్వహించాలి

సిద్దిపేట, జూలై 04(వుదయం ప్రతినిధి): ఎవరికి కేటాయించిన విధులను వారు సమర్థవంతంగా నిర్వహించాలని ఏసీపీ రవీందర్ రెడ్డి అన్నారు. సిద్దిపేట త్రీటౌన్ పోలీస్ స్టేషన్ ను ఆయన సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ముందస్తు సమాచారాన్ని సేకరించాలని, అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వారి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.

# హైదరాబాద్ బయలుదేరిన జడ్చర్ల కాంగ్రెస్ నాయకులు

జడ్చర్ల, జూలై 04(వుదయం ప్రతినిధి): హైదరాబాదులో నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సమ్మేళనానికి ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆదేశాల మేరకు జడ్చర్ల నియోజకవర్గ కేంద్రం నుండి శుక్రవారం నాయకులు భారీగా తరలి వెళ్లారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికల్లో భాగంగా ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే కార్యకర్తలకు దిశా నిర్దేశం చేస్తారని అన్నారు.

# ప్రథమ శ్రేణి విద్యార్థినికి ప్రోత్సాహక కానుక



అలంపూర్ జూలై 04 (వుదయం ప్రతినిధి) అయిజలో సూపర్ టీవీ రిపోర్టర్ శేఖర్ బాబు ప్రథమ పుత్రిక హంసలేఖ మానపాడు గురుకుల పాఠశాలలో 10 వ తరగతి నందు మొదటి శ్రేణిలో 510 మార్కులు సాదించినందుకుగాను విశ్రాంత మండల విద్యాధికారి ఎన్ ఐ. మేరమ్మ ప్రోత్సాహక కానుకగా 1016/ రూపాయలు ఇస్తూ భవిష్యత్ లో ఉన్నత విద్య నభ్యసిస్తూ తల్లిదండ్రులకు ఊరికి మంచి పేరు తీసుకురావాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ టీడీపీ ఇంచార్జ్ సుధాకర్ గౌడ్,దండోరా సీనియర్ నాయకుడు ఆంజనేయులు, నాగరాజు, భీమన్న, దావీదు, తల్లిదండ్రులు, అమ్మాయి సోదరులు ప్రశాంత్, రమేష్ మొదలగు వారు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ సీఎం రోశయ్య జయంతి వేడుకలు

నారాయణపేట టౌన్ జూలై 04(వుదయం ప్రతినిధి) మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య రాష్టానికి చేసిన సేవలు చిరస్మరణీయమని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్ లో దివంగత రోశయ్య 92వ జయంతిని అధికారికంగా నిర్వహించారు. జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూపలువురు ముఖ్యమంత్రుల వద్ద ఆర్థిక శాఖ మంత్రిగా రాష్టానికి ఆయన చేసిన సేవలను ప్రజలు మర్చిపోలేదని, అనంతరం ముఖ్యమంత్రిగా తనదైన ముద్ర వేశారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో జయసుధ, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఉమాపతి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అబ్దుల్ ఖలీల్, డీపీఆర్ఓ రషీద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, హౌసింగ్ పీ డీ శంకర్ నాయక్, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆశా కార్యకర్తలకు 18 వేల కనీస వేతనం ఇవ్వాలని డి యం & హెచ్ ఓ కు సమ్మె నోటీసు.

## 9 న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి.

## బి ఆర్ టి యు వరంగల్ అధ్యక్షుడు గోనె యువరాజు.



నర్సంపేట జూలై 04(వుదయం ప్రతినిధి): . ఆశా కార్యకర్తలకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ తెలంగాణ గ్రామీణ ఆశా కార్యకర్తలు సంఘం(బి ఆర్ టి యు అనుబంధం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డి ఎం అండ్ హెచ్ ఓ సాంబశివ రావుకి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలా రాస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఆశా కార్యకర్తకు 18 వేల రూపాయల వేతనం ఇవ్వాలని గత రెండు సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న లెప్రసీ ,పల్స్ పోలియో డబ్బులు ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని, జాబ్ చార్ట్ ప్రకారమే ఆశ వర్కర్లతో పనులు చేపించాలని, ప్రతి సబ్ సెంటర్ ముందు జాబ్ చాట్ ను డిస్ప్లే పెట్టాలని డిమాండ్ చేశారు.

ఆషా కార్యకర్తలతో పారితోషకము లేని అనేక పనులను చేపిస్తున్నారని పారితోషికములు లేని పనులు మేము చేయమని ఆశలు ప్రశ్నిస్తే కొద్దిమంది అధికారులు ఆశాలను బెదిరింపులు చేస్తున్నారని అలాంటి వారి పైన పై అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈనెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ఆశలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశాల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కల్వల లలిత, జిల్లా కార్యదర్శి జి సంధ్య, జిల్లా నాయకులు అనిత, షామా, రమా, సరిత తదితరులు పాల్గొన్నారు.

# ఆశా కార్యకర్తలకు 18 వేల కనీస వేతనం ఇవ్వాలని డి యం & హెచ్ ఓ కు సమ్మె నోటీసు.

## 9 న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి.

## బి ఆర్ టి యు వరంగల్ అధ్యక్షుడు గోనె యువరాజు.



నర్సంపేట జూలై 04(వుదయం ప్రతినిధి): ఆశా కార్యకర్తలకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ తెలంగాణ గ్రామీణ ఆశా కార్యకర్తలు సంఘం(బి ఆర్ టి యు అనుబంధం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డి ఎం అండ్ హెచ్ ఓ సాంబశివ రావుకి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలా రాస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఆశా కార్యకర్తకు 18 వేల రూపాయల వేతనం ఇవ్వాలని గత రెండు సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న లెప్రసీ ,పల్స్ పోలియో డబ్బులు ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని, జాబ్ చార్ట్ ప్రకారమే ఆశ వర్కర్లతో పనులు చేపించాలని, ప్రతి సబ్ సెంటర్ ముందు జాబ్ చాట్ ను డిస్ప్లే పెట్టాలని డిమాండ్ చేశారు. ఆషా కార్యకర్తలతో పారితోషకము లేని అనేక పనులను చేపిస్తున్నారని పారితోషికములు లేని పనులు మేము చేయమని ఆశలు ప్రశ్నిస్తే కొద్దిమంది అధికారులు ఆశాలను బెదిరింపులు చేస్తున్నారని అలాంటి వారి పైన పై అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈనెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ఆశలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశాల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కల్వల లలిత, జిల్లా కార్యదర్శి జి సంధ్య, జిల్లా నాయకులు అనిత, షామా, రమా, సరిత తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు మంజూరు లబ్ధిదారులను ఇంటి నిర్మాణం ప్రారంభించాలని ఎంపీడీవో సూచించారు

– ఎంపీడీవో ఆధ్వర్యంలో ఇంద్రమ్మ గ్రామ కమిటీ సమావేశం



ఊర్కొండ జూలై 04(వుదయం ప్రతినిధి): నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఈరోజు బొమ్మరాసిపల్లి గ్రామాన్ని సందర్శించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఉత్తర్వులు అందించినప్పటికీ నేటి వరకు ఒక్కరు కూడా ఇంటి నిర్మాణానికి మార్క్ అవుట్ తీసుకోలేదు. కనుక ఆ గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లబ్ధిదారులతో సమావేశం నిర్వహించి త్వరగా అందరు లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించాలని సూచనలు చేయడం జరిగింది. హాజరైన అందరు లబ్ధిదారులు సోమవారం నుండి ముగ్గు వేసుకోవడానికి సుముఖత వ్యక్తం చేయడం జరిగింది. అలాగే గ్రామంలోని నర్సరీని సందర్శించడం జరిగింది. ఈ గ్రామ సందర్శనలో శ్రీ లక్ష్మణ్, ఎంపీఓ, శ్రీ తరుణ్, అసిస్టెంట్ ఇంజనీర్ హౌజింగ్, శ్రీ నర్సింహా, ఏపీఓ, శ్రీ శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులతో మాట్లాడిన ఎమ్మెల్యే

దుబ్బాక, జూలై 04(వుదయం ప్రతినిధి): చేగుంట నుండి భూంపల్లి వస్తున్న క్రమంలో ఇబ్రహీంపూర్ వద్ద ఆర్టీసీ బస్సును దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ తో కలిసి శుక్రవారం పరిశీలించారు. ప్రయాణిస్తున్న వారితో బస్సు సౌకర్యం గురించి మాట్లాడారు. సమయానికి బస్సులు రావడంలేదని ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. సరిపడా బస్సులు లేకపోవడంతో ఉచిత ప్రయాణం కష్టంగా మారిందన్నారు.

# గ్రామాలలో కొనసాగుతున్న పీర్ల పండగ

ముథోల్, జూలై 04(వుదయం ప్రతినిధి): జన్నారం మండలంలోని పలు గ్రామాలలో పీర్ల పండుగ భక్తిశ్రద్ధల మధ్య ప్రజలు నిర్వహించుకుంటున్నారు. మొహరంను పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని కామన్ పల్లి గ్రామంలో నిర్వాహకులు పీర్లను ప్రధాన వీధుల గుండా ఊరేగించారు. ఈ సందర్భంగా ప్రజలు మొక్కులు తీర్చుకున్నారు. మత సామరస్యానికి ప్రతీక మొహరం పండుగని నిర్వాహకులు వెల్లడించారు. గ్రామాలలో అగ్నిగుండం చుట్టూ భక్తులు, ప్రజలు తిరుగుతూ మొక్కులు సమర్పించారు.

# చిన్నారుల" తెలంగాణ బోనాల జాతర" ర్యాలీ

చొప్పదండి,జూలై 04(వుదయం ప్రతినిధి): చొప్పదండి పట్టణంలో శుక్రవారం ఒక ప్రైవేటు పాఠశాల విద్యార్థులు "తెలంగాణ బోనాల జాతర" ర్యాలీ నిర్వహించారు. చిన్నారులు బోనాలతో, పిల్లలు పెద్దల వేషధారణతో ఆడుతూ పాడుతూ కనువిందు చేశారు. తెలంగాణలో బోనాల పండుగ విశిష్టతను తెలిపే ఈ కార్యక్రమాన్ని నిర్వహించడాన్ని పలువురు అభినందించారు. ఈ సందర్భంగా స్థానిక ఎన్టీఆర్ చౌరస్తా వద్ద పిల్లలు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది.

# దొడ్డి కొమురయ్య వర్ధంతి

కరీంనగర్, జూలై 04(వుదయం ప్రతినిధి): కరీంనగర్ జిల్లా కొత్తపల్లి పట్టణ కేంద్రంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి కురుమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం కమిటీ సభ్యులు, కురుమ కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ ఈడి గా బాధ్యతలు స్వీకరించిన ఏ. నిషిత



గద్వాల జూలై 03 (వు దయం ప్రతినిధి) జోగులాంబ గద్వాల జిల్లా నూతన ఈడి ఎస్సీ కార్పొరేషన్ ఈడి గా ఏ. నిషిత గురువారం బాధ్యతలను స్వీకరించారు. ఇంతకు క్రితము ఈడి గా ఉన్న రమేష్ బాబు బదిలీ అయిన సందర్భంగా, ఆయన స్థానంలో బదిలీపై జిల్లాకు వచ్చినట్లు తెలిపారు. ఇంతకు క్రితం వనపర్తి జిల్లా డిటిడిఓ గా పనిచేస్తూ జిల్లాకు బదిలీ అయినట్టు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె జిల్లా కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలుసుకోవడం జరిగినది

# సీసీఎల్ మంజూరు చేయాలని తపస్ ఆధ్వర్యంలో ఎంఈఓ కు వినతి



ధర్మపురి జులై 04(వుదయం విలేకరి): తెలంగాణ ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొన్న బుగ్గారం మండలం ఉపాధ్యాయులకు సీసీఎల్ మంజూరు చేయాలని శుక్రవారం మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు కు తపస్ పక్షాన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి రొట్టె శ్రీనివాస్,బుగ్గారం మండల శాఖ తపస్ అధ్యక్షులు ప్రకాష్, సభ్యులు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# కీ. శే.శ్రీ కొణిజేటి రోశయ్య ఆర్థిక సంస్కరణలు చిరస్మరణీయం.

**పరకాల యంపీడీఓ పెద్ది ఆంజనేయులు.**


పరకాల జూన్ 4 (వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి గా, తమిళనాడు, కేరళ రాష్ట్ర గవర్నర్ గా పని చేసి ఇటీవలే పరమపదించిన కొణిజేటి రోశయ్య జయంతిని అధికారికంగా నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా పరకాల మండల పరిషత్ కార్యాలయం లో యంపీడీఓ పెద్ది ఆంజనేయులు రోశయ్య చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా యంపీడీఓ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో 16 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన ఏకైక వ్యక్తి అని తమ ఆర్థిక



సంస్కరణల ద్వారా ప్రభుత్వాలు ఎలాంటి లోటు లేకుండా ప్రజలకు సుపరిపాలన అందించాయని వారి సేవలను కొనియాడారు .ఈ కార్యక్రమంలో కార్యాలయ పర్యవేక్షకులు సి. హెచ్ శైలశ్రీ, ఏపీఓ ఇందిర, కార్యాలయ సిబ్బంది, పరకాల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సూర్యదేవర సదానందం, పరకాల వాసవీ మాత ఆలయం అధ్యక్షుడు తమిశెట్టి వెంకటేశ్వర్లు పరకాల మాజీ సర్పంచ్ బొచ్చు చందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిన్నాల గోనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# సిగాచి పరిశ్రమ అగ్ని ప్రమాద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

## - తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు



సంగారెడ్డి జిల్లా, పటాన్చెరు నియోజకవర్గం, పాశమైలారం జూలై 04(వుదయం ప్రతినిధి): పాశ మైలారం సిగాచి పరిశ్రమ అగ్ని ప్రమాదంలో బాధితుల కోసం ఐలా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సహాయ కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి సమస్యలు, ఆవేదనలను తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సహాయ చర్యలు మరింత సమర్థవంతంగా సాగేందుకు తగిన ఆదేశాలు జారీ చేశారు.

# వుదయం వార్తకు స్పందన, నీరు నిలువ లేకుండా మరమ్మతులు.

**కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజునాయక్.**





ఖానాపురం జులై 4 వుదయం ప్రతినిధి. మండలంలోని వేపచెట్టుతండా, కోమటిపల్లి తండల పరిధిలోని చిన్నపాటి వర్షానికే బజార్లలో చెరువులను తలపించే విధంగా నీరు నిల్వ ఉండి నడవలేని పరిస్థితి ఏర్పడి దోమలు సంతతి పెరి ప్రజలు అనారోగ్యానికి గురవుతారని పలువురు తండావాసులు వుదయం విలేకరికి తమ గోడును జూన్ 26న తెలపగా ప్రచురించిన కదనానికి స్పందించిన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గుగులోతు రాజునాయక్ మరి కొంతమంది నాయకులతో కలిసి వర్షం నీరు బజార్లలో నిల్వ ఉండకుండా సుమారుగా 6వేల రూపాయలతో పైపులు వేసి నీరు నిల్వ ఉండకుండా గ్రామపంచాయతీ కార్యదర్శి సుధాకర్ సమక్షంలో పనులు పూర్తి చేశామని గ్రామ పార్టీ అధ్యక్షుడు తెలిపారు. బజార్లో నీరు నిలువ ఉండకుండా చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులను తండావాసులు అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుగులోతు రాజు, మూడు దేవేందర్ తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత

## డయాబెటిక్ స్క్రీనింగ్ పరీక్షలు



ధర్మపురి జులై 04(వుదయం విలేకరి): లయన్స్ క్లబ్ 320 జి దశాబ్ది ఉత్సవాలలో భాగంగా వారం రోజులపాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దానిలో భాగంగా శుక్రవారం ఉచిత డయాబెటిక్ స్క్రీనింగ్ టెస్ట్ లు ధర్మపురి లోని న్యూ హరిజనవాడ లో నిర్వహించగా సుమారు 150 మంది పాల్గొన్నారు. అనంతరం హంగర్ రిలీఫ్ ప్రోగ్రాంలో భాగంగా సంతోషిమాత గుడి వద్ద యాచకులకు,యాత్రికులకు పులిహోర ప్యాకేట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ధర్మపురి అధ్యక్షుడు మామిడాల రవీందర్, సెక్రటరీ సర్జ రావు,కోశాధికారి పప్పుల శ్రీనివాస్, జోనల్ చైర్పర్సన్ పిన్న శ్రీనివాస్, డిసి జక్కు రవీందర్, ఇందారపు రామకృష్ణ,క్లబ్ ఎల్ సి ఎఫ్ రాపర్తి నరసయ్య, ఎడ్యుకేషనల్ కోఆర్డినేటర్ గట్ల శ్రీనివాస్, లయన్స్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ కట్ట శ్రీహరి,లయన్స్ క్లబ్ అడ్మినిస్ట్రేటర్ కొండ వినయ్, కుమార్,అప్పల రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ విస్తరణ అధికారి ఆధ్వర్యంలో రైతు గుర్తింపు కార్డు నమోదు ప్రక్రియ.

**ఫార్మల్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి .**

పరకాల జూలై 04(వుదయం ప్రతినిధి): పరకాల, పోచారం గ్రామాలలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ రైతు గుర్తింపు కార్డు నమోదు కార్యక్రమమును పరకాల వ్యవసాయ విస్తరణ అధికారి ఏఈఓ అహ్మద్ రజా ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫార్మర్ రిజిస్ట్రీ అనే కార్యక్రమం ద్వారా పట్టాదారు పాస్ పుస్తకం ఉన్నటువంటి ప్రతి ఒక్కరైతుని ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్ లో నమోదు చేసి ప్రతి రైతుకు 14 అంకెల ఫార్మర్ ఐడిని కేటాయించడం జరుగుతుంది. ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకున్నటువంటి రైతులకు మాత్రమే కేంద్ర ప్రభుత్వం నుంచి రైతులకు వచ్చేటువంటి ప్రభుత్వ పథకాలు వర్తించబడుతాయి. కావున పట్టాదారు పాస్ పుస్తకం కలిగి ఉన్న రైతులు మీ యొక్క ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకుని 14 అంకెల ఐడిని పొంది భద్రపరుచుకోగలరని తెలిపారు.

ఈ యొక్క ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకొనుట కొరకు



1. ఆధార్ కార్డు
2. ఆధార్ కార్డుకి అనుసంధానించబడినటువంటి (లింక్ అయినా)మొబైల్ ను రైతు స్వయంగా తీసుకొని వచ్చి ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారి ఏఈ ఓ అహ్మద్ రజా, గ్రామ పంచాయతీ అధికారి మిట్టపెల్లి శ్రీనివాస్, పరకాల మార్కెట్ డైరెక్టర్ బుడిమె రాజయ్య, ఇప్ప రాజేష్ మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి వావిలాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన



సంగారెడ్డి జిల్లా, పటాన్చెరు నియోజకవర్గం, జిన్నారం జూలై 04(వుదయం ప్రతినిధి): ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కృషి చేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని వావిలాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మోల్డ్ టెక్ కంపెనీ సహకారంతో బాలవికాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 25 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న రెండు అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు శుక్రవారం ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, మధ్య తరగతి విద్యార్థులు అత్యధికంగా విద్యను అభ్యసించే. ప్రభుత్వ పాఠశాలలో ఆధునిక మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. విద్యతోపాటు క్రీడారంగంపై ఆసక్తి పెంపొందించేలా ప్రతి పాఠశాలలో మైదానాలను ఏర్పాటు చేస్తూ వివిధ క్రీడలకు సంబంధించిన కోర్టులు



నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ఒక్కో విద్యార్థిపై వేలాది రూపాయలు ఖర్చు చేస్తోందని.. జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్న లక్ష్యంతో చదువుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, బాల వికాస్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శౌరి రెడ్డి, గడ్డపోతారం మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య, నవనీత్ రెడ్డి, రవీందర్, పరిశ్రమ ప్రతినిధులు, స్థానిక నాయకులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు..

# ఖర్గే సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

## జెండా ఊపి వాహనాలను ప్రారంభించిన మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి



శాయంపేట04 (వుదయం ప్రతినిధి) : రాష్ట్రంలో క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం కోసం హైదరాబాద్ లో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ సభకు మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో మండల, గ్రామ ముఖ్య నాయకులు తరలి వెళ్లారు. ఈ మేరకు బుచ్చిరెడ్డి పార్టీ జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. ఈ సభలో ముఖ్య అతిథిగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పాల్గొని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలను తీసుకెళ్లి, గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడం కోసం వారికి దిశా నిర్దేశం చేయనున్నారని బుచ్చిరెడ్డి తెలిపారు. సభకు తరలిన వారిలో చిదం రవి, వైనాల కుమారస్వామి, నిమ్మల రమేష్, హింగే భాస్కర్, శానం కుమారస్వామి, లడే రాజ్ కుమార్ మిట్టపల్లి సతీష్ మారెపల్లి వరదరాజుమసికే కుమార్,

మామిడిపల్లి సాంబయ్య పల్లె బోయిన రాజు జక్కుల సంపత్ మాడిశెట్టి చిరంజీవి, సుధాకర్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# చెక్ డ్యామ్ నిర్మాణానికి స్థల పరిశీలన

సిరిసిల్ల, జూలై 04(వుదయం ప్రతినిధి):రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం గోరంటాలలో లోతు వాగు వద్ద చెక్ డ్యాం నిర్మాణానికి స్థలాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శుక్రవారం పరిశీలించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద లోతు వాగు వద్ద చెక్ డ్యాం నిర్మాణానికి సర్వే చేయాలని, నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# ఇండ్లు త్వరగా పూర్తి చేసుకుని ప్రభుత్వ సాయం పొందండి

మానకొండూరు, జూలై 04(వుదయం ప్రతినిధి): ఇందిరమ్మ ఇండ్లు త్వరగా నిర్మించు కోవాలని, రాష్ట్ర ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం పొందాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. గంభీరావుపేట మండలం గోరంటాల, ఎల్లారెడ్డిపేట మండలం గుండారం, వీర్నపల్లి మండలాల్లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు అందిస్తాం

ఖమ్మం, జూలై 04(వుదయం ప్రతినిధి): ఖమ్మం కలెక్టరేట్‌లో బీసీ సంక్షేమ శాఖ జిల్లా ప్రత్యేక అధికారిణి జ్యోతిని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్ మాట్లాడుతూ.. పూలే జయంతి నాటికి ఆయన చిత్రపటాలను జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు అందిస్తామని శుక్రవారం తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెదేపల్లి కృష్ణమాచారి ఉన్నారు.

# గ్రామపంచాయతీ విధుల నుండి తొలగించిన పారిశుద్ధ కార్మికులను పనిలోకి తీసుకోవాలి

## సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్

దమ్మపేట, జూలై 04(వుదయం ప్రతినిధి): దమ్మపేట గ్రామపంచాయతీలో విధుల నుండి తొలగించిన పారుశుద్ధ్య కార్మికులను పనిలోకి తీసుకోవాలని కోరుతూ శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఎదుట ధర్నా నిర్వహించి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని గ్రామపంచాయతీ



అటెండర్ కు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ మాట్లాడుతూ వారం రోజుల క్రితం పంచాయితీ ఆఫీసులో విధులు నిర్వహించడానికి వచ్చిన కవులూరి విజయలక్ష్మి యశోద వెంకటమ్మలపై అనప రెడ్డి పల్లి గ్రామానికి చెందిన కవులూరి పద్మ బంధువులు అకారణంగా దాడి చేసి గాయపరిచారని అన్నారు. గ్రామపంచాయతీ ఆవరణలో విధుల్లో ఉన్న దాడి కి గురైన కార్మికులను ఓదార్చాల్సింది పోయి గ్రామపంచాయతీ కార్యదర్శి విధులకు రావద్దని బయటికి పంపడం దుర్మార్గమని అన్నారు. తొలగించిన పాశుద్ధ్య కార్మికులను వెంటనే వీధిలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు మురహరి రఘు, విజయలక్ష్మి వెంకటమ్మ యశోద శ్రీను సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు అండగా ఉంటుంది...

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు.

సిగాచి పరిశ్రమను సందర్శించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి...శాఖల అధికారులతో సమీక్ష నిర్వహణ



సంగారెడ్డి జిల్లా, పటాన్చెరు నియోజకవర్గం,పాష మైలారం /జూలై 04(వుదయం ప్రతినిధి): సిగాచి పరిశ్రమంలో జరిగిన ప్రమాదంలో మృతిచెందిన, గాయపడిన కార్మికుల కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు అండగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. శుక్రవారం ఆయన పటాన్చెరువు మండలం, పాశమైలారం పారిశ్రామిక వాడలోని సిగాచి ఫార్మా పరిశ్రమను సందర్శించారు. స్పెషల్ సెక్రటరీ రెవెన్యూ %డ% డిజాస్టర్ మేనేజ్మెంట్ శాఖ,అరవింద్ కుమార్ , పరిశ్రమలు, కార్మిక శాఖ , స్పెషల్ సెక్రటరీ దాన కిషోర్, జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరతోష్ పంకజ్, అగ్నిమాపక శాఖ అధికారుల తో పరిశ్రమలో అగ్నిమాపక శాఖ, పొల్యూషన్, డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది, పరిశ్రమల శాఖ సిబ్బంది,కంపెనీ ప్రతినిధులు ,పోలీసులు ,రెవెన్యూ అధికారులతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీక్ష జరిపారు. ప్రమాదానికి దారితీసిన కారణాలు, పరిశ్రమల భద్రతా ప్రమాణాలు, సేఫ్టీ మెకానిజం నిర్వహణపై సంబంధిత శాఖలతో ఆయన సమీక్షించారు. పరిశ్రమలో రియాక్టర్లు, డ్రైయర్లు, ఫైర్ ఫైట్ సిస్టం, ఉద్యోగుల రక్షణ మార్గాలు, ఇతర భద్రతా అంశాలపై ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ... ప్రమాదంలో గాయపడినవారికి మెరుగైన వైద్య సేవలందించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నామని స్పష్టం చేశారు. పరిశ్రమల భద్రతా ప్రమాణాలపై పూర్తి స్థాయిలో చర్యలు చేపడతామన్నారు. ప్రమాదంలో గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారి వివరాలు మృతుల వివరాలు మృతుల ఐడెంటిఫికేషన్ తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యుల కోసం ఐలా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సహాయక కేంద్రాన్ని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సందర్శించారు. బాధిత కుటుంబ సభ్యులతోమాట్లాడారు. ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా త్వరలో మృతుల కుటుంబాలకు క్షతగాత్రుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. సహాయ చర్యలు మరింత సమర్థవంతంగా సాగేందుకు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలి

## పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు సాయికుమార్



నారాయణపేట టౌన్ జూలై 04(వుదయం ప్రతినిధి) ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్నం భోజనం పథకం అమలు చేసి ప్రభుత్వ విద్యా సంస్థలలో మౌలిక వసతులు కల్పించాలని పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షుడు ఎస్.సాయికుమార్ అన్నారు.నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రంలో పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ,హై స్కూల్ నుంచి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న 8000 వేల కోట్ల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రైవేట్,కార్పొరేట్ విద్యా సంస్థలు విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్న పరిస్థితి ఉందని తక్షణమే ఫీజుల నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి గ్రామానికి విద్యార్థుల సంఖ్యకు అనుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలని,ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు జిల్లా ఉపాధ్యక్షుడు గౌస్ , మండల కార్యదర్శి ప్రసాద్ , కృష్ణ ,అంజి ,నరసింహ,సాయి , ప్రవీణ్ నాయక్ , అనిల్ , శృతి , వైశాలి ,అనురాధ ,రాధిక , అరవింద్ తో పాటు కళాశాల, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# భూ భారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులు పరిష్కరానికి కార్యచరణ చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జులై 04(వుదయం ప్రతినిధి) భూ భారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులు పరిష్కరానికి తహశీల్దార్లు మరింత ఫోకస్ చేయాలని, షెడ్యూల్ సిద్ధం చేసి నోటీసులు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తహసీల్దార్లను ఆదేశించారు.శుక్రవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో భూ భారతి రెవెన్యూ సదస్సుల దరఖాస్తులు పరిష్కారానికి తీసుకున్న చర్యలు, ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ ప్రగతిపై రెవెన్యూ, గృహ నిర్మాణ, పంచాయతీ రాజ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తహసీల్దార్లతో మండలాల వారీగా భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల వివరాలు, నోటీసులు జారీ వివరాలను అడిగి తెలుసుకున్నారు.దరఖాస్తుల పరిష్కారానికి తగిన షెడ్యూల్ సిద్ధం చేసి, దరఖాస్తుదారులకు నోటీసులు జారీ చేయాలని, నోటీసుల్లో సూచించిన తేదీన విచారణ పూర్తి చేయాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో 48,651 దరఖాస్తులు వచ్చాయని, కానీ ఇప్పటి వరకు 1600 నోటీసులు జారీ చేశారని వేగం పెంచాలని కలెక్టర్ వెల్లడించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆగస్టు 15వ తేది వరకు భూ భారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన అన్ని దరఖాస్తులు పరిష్కరించాల్సి ఉన్నందున అంతకుముందే దరఖాస్తుల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. దరఖాస్తులు పరిష్కారంలో పురోగతి చాలా తక్కువగా ఉందని వేగం పెంచాలని ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం గురించి ప్రస్తావిస్తూ ఇండ్ల నిర్మాణానికి మహిళా స్వయం సహాయక సంఘాలకు రుణాలు మంజూరు చేయాలని డిఆర్డీఓకు సూచించారు. ఇళ్ళ నిర్మాణానికి ఇసుక కొరత లేదని దశల వారిగా నిర్మాణ ప్రగతిపై నిధులు జమ జరుగుతుందని జాప్యం చేయక నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. జిల్లాలో మొత్తం 4779 ఇండ్లు మంజూరు అయ్యాయని 1558 ఇండ్లు గ్రౌండింగ్ అయ్యాయని, 2794 ఇళ్లు మంజూరు ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. మంజూరు ఉత్తర్వులు జారీ చేసిన ఇండ్లు నిర్మాణం చేపట్టాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీఓ రవి, డిపిఓ వీరభద్రయ్య, డిఆర్డీఓ బాలకృష్ణ, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపిడీఓలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అంతరాయాల పట్ల అప్రమత్తంగా లేకపోతే చర్యలే

## జగిత్యాల ఎన్పీడీసీఎల్ ఎస్ఇ సుదర్శనం



మెట్ పల్లి జూలై 4 (వుదయం విలేఖరి) ప్రస్తుత వర్షాకాలంలో బ్రేక్ డౌన్ విద్యుత్ అంతరాయాలు ఏర్పడినప్పుడు అధికారులు క్షేత్ర స్థాయి సిబ్బంది సకాలంలో స్పందించి పునరుద్ధరించక పోతే కఠినమైన చర్యలు తప్పవని జగిత్యాల జిల్లా ఎన్పీడీసీఎల్ ఎస్ ఇ సుదర్శనం అన్నారు మెట్ పల్లి లో నిర్వహించిన డివిజన్ స్థాయి సమీక్షా సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ నిరంతరాయ విద్యుత్ సరఫరా కొత్త కనెక్షన్లు పౌర సేవా పత్రం అనుసరించి వేగంగా విడుదల చేయడం అంశాలని తదనుగుణంగా పురాతన విద్యుత్ లైన్లు సబ్ స్టేషన్ లలో లోపాలు సరిదిద్ది నెట్వర్క్ ను ఆధునీకరించాలని శాశ్వత ప్రాతిపదికన విద్యుత్ వ్యవస్థ ను బలోపేతం చేయాలని నాణ్యమైన విద్యుత్ వినియోగదారులకు అందించడానికి కృషి చేయాలని సూచించారుకాలిపోయిన ట్రాన్స్ఫార్మర్ల ను మార్చే ప్రక్రియలో సిబ్బంది విధిగా ఉండాలని రైతులను అట్టి పనులకు పురమాయించి ప్రమాదాలు కోరి తెచ్చుకోవద్దని అన్నారు గత నెల రోజుల్లో మెట్ పల్లి డివిజన్ లో సంభవించిన విద్యుత్ ప్రమాదాలు పునరావృతం కాకూడదని అందుకు సిబ్బంది అన్ని ముందస్తు రక్షణ చర్యలు గైకొనాలని ఆదేశించారు ప్రతీ రోజు ఉదయం 8 గంటల్లోగా ఏఇ లు తమ కార్య క్షేత్రంలో మొత్తం సిబ్బందిని ఒకే చోట సమావేశ పరిచి రక్షణ సామగ్రి వాడకంపై అవగాహన కల్పించి విలువైన తమ ప్రాణాలు ప్రజలు పశువుల ప్రాణాల రక్షణకు ప్రతిజ్ఞ చేయాలని జగిత్యాల ఎన్పీడీసీఎల్ ఎస్ఇ సుదర్శనం ఆదేశించారు.ఈకార్యక్రమంలో మెటుపల్లి డీఈ మధుసూదన్ డిఈ టెక్నికల్ గంగారం ఏడీఇలు మనోహర్ రఘుపతి ఏఇలు రవి ప్రదీప్ శివకుమార్ అజయ్ ఏఏఓ భూమయ్య సబ్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు

# వరదల నేపథ్యంలో అధికార యంత్రాంగం పూర్తిగా అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





జయశంకర్ భూపాలపల్లి జులై 04(వుదయం ప్రతినిధి) జిల్లాలో వరదల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ప్రాణహాని జరగకుండా యంత్రాంగం పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు.బుధవారం ఐడిఓసి కార్యాలయంలో వరద సహాయక చర్యలపై రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, వైద్య, పశు సంవర్ధక, ఆర్‌డబ్ల్యూఎస్, ఇరిగేషన్, మున్సిపల్, విద్యా, అగ్నిమాపక శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాలు, వరదలు ఎపుడు సంభవిస్తాయో తెలీదని యంత్రాంగం పూర్తిగా సన్నద్ధంగా ఉండాలని సూచించారు. గ్రామాలు, మండలాల వారిగా వరద సహాయక చర్యలపై కార్యా చరణ ప్రణాళికలు తయారు చేయాలని తెలిపారు. ముంపు గ్రామాలు, పునరావాస కేంద్రాల ఏర్పాటుపై తహసీల్దార్లను అడిగి తెలుసుకున్నారు. ప్రతి మండలానికి ఫ్లడ్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పునరావాస కేంద్రాల ఏర్పాటులో ప్రాధాన్యతగా ఫంక్షన్ హాళ్లు, రైతు వేదికలు, అవసరమైతే పాఠశాలలను ఉపయోగించాలని సూచించారు ఇరిగేషన్ అధికారులు చెరువుల పటిష్టతను పరిశీలించి, అవసరమైన రక్షణ చర్యలు చేపట్టాలని, చెరువు కట్టల వద్ద ఇసుక బస్తాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. 2022-23 వరద అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ప్రజల రక్షణకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వరద నీరు రహదారులపై చేరిన సందర్భాలలో బారికేడింగ్ ఏర్పాటు చేసి, ప్రజల రాకపోకలను నియంత్రించాలని, తగు జాగ్రత్తలతో అత్యవసర సేవలు మినహా ప్రయాణాలు నిలిపివేయాలని సూచించారు. రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ప్రసవ సమయం దగ్గరలో ఉన్న గర్భిణీ మహిళలను గుర్తించి ఆసుపత్రులకు తరలించి వైద్య సేవలు అందించాలని వైద్యశాఖ అధికారులకు సూచించారు. అత్యవసర వైద్య సేవలకు. మందులు అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. అవసరమైన ఔషధాలు, అంబులెన్సులు సిద్ధంగా ఉంచాలని స్పష్టం చేశారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పని చేసి ప్రజల రక్షణకు పూర్తి స్థాయిలో కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలతో పాటు పశువుల రక్షణ కూడా చాలా ముఖ్యమని, వరదల సమయంలో లోతట్టు ప్రాంతాల నుండి ఎత్తయిన ప్రదేశాలకు తరలించి రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. వర్షాలు, వరదలు వచ్చినపుడు విద్యుత్తు ప్రమాదాలు జరుగకుండా తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. సురక్షిత మంచినీరు సరఫరా చేయాలని, ముందస్తుగా మంచినీటి పైపులు, కుళాయిలు పరిశీలించి లేకేజీలు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న పాఠశాలల నివేదిక ఇవ్వాలని, ఆర్ అండ్ బి అధికారులు ధ్రువీకరణ తదుపరి కూల్చివేత చర్యలు తీసుకుంటామని తెలిపారు. పంచాయతి, మున్సిపల్ అధికారులు పారిశుద్ధ్య కార్యక్రమాలు ముమ్మరం చేయాలని తెలిపారు. వరదల సమయంలో అత్యవసర సేవలకు కంట్రోల్ రూము ఏర్పాటు చేయాలని తెలిపారు. అత్యవసర సేవలకు అగ్నిమాపక, ఎస్డీఆర్ ఎఫ్ టీములు సిద్ధంగా ఉండాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఆశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డిఓ రవి, డిఎస్పీ సంపత్ రావు, రెవెన్యూ, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, విద్యా, పంచాయతి రాజ్, విద్యా, వైద్య, డిఆర్డీఓ, అగ్నిమాపక శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో దొడ్డి కొమరయ్య వర్థంతి కార్యక్రమం

మిర్యాలగూడ, జూలై 04(వుదయం ప్రతినిధి): మిర్యాలగూడ పట్టణం బీసీ భవనంలో బీసి హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాక ధనుంజయ నాయుడు ఆధ్వర్యంలో దొడ్డి కుమరయ్య 79 వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ బీసీ జేఏసీ కో కన్వీనర్ చేగొండి మురళీ యాదవ్, బీసీ జేఏసీ కో కన్వీనర్ దాసరాజు జయరాజు, బీసీ సంఘం నాయకులు, జ్వాలా, కస్తూరి ప్రభాకర్, బంటు కవిత, కే సురేష్ యాదవ్, ఊరి బండి శ్రీనివాస్, పున్న రాములు తదితరులు పాల్గొన్నారు.


# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

మెదక్, జూలై 04(వుదయం ప్రతినిధి): మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు పడాలపల్లిలో మాజీ సర్పంచ్ బొంది వెంకట్ గౌడ్ సమక్షంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుని అందజేశారు. లబ్దిదారుడు లంబ శ్రీనివాస్ తండ్రి కిష్టయ్యకి 60 వేల రూపాయలు చెక్కుని అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు లంబరాజు యాదవ్, మాజీ వార్డ్ మెంబర్ కానుకుంట సుదర్శన్, గ్రామ పెద్దలు, గ్రామ యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా ఓటర్ జాబితాను నిర్వహించాలి.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భూత్ స్థాయి అధికారులకు శిక్షణ కార్యక్రమం. తహసిల్దార్ నంగునూరి రమేష్.





ఖానాపురం జూలై 04(వుదయం ప్రతినిధి): పకడ్బందీగా ఓటర్ జాబితా సవరణ ప్రక్రియను నిర్వహించాలని తాహసిల్దార్ నంగునూరి రమేష్ తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బూత్ స్థాయి అధికారులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసి ముఖ్యఅతిథిగా తహసిల్దార్ పాల్గొని మాట్లాడుతూ ఓటరు జాబితాను క్షుణంగా పరిశీలిస్తూ నకిలీ ఓటర్లు, చనిపోయిన వారిని గుర్తించి వెంటనే జాబితా నుంచి తొలగించాలని నకిలీ ఓట్లకు ఆస్కారం లేకుండా ఓటర్ జాబితాను పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు తెలుపుతూ,18 ఏళ్ల పైబడిన వారిని గుర్తించి తగిన ఆధారాలతో నూతనంగా ఓటరు జాబితాలో పేర్ల నమోదు చేసే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని తెలుపుతూ, ఫారం 6,7,8 ముఖ్యమైనవని వీటిలో వివరాలను నమోదు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఎస్ఓ సుగుణ, ఏఆర్ఐ స్వామి, ఎమ్మార్ఐ గాయత్రిరావు, రికార్డు అసిస్టెంట్లు భైరబోయిన ఐలేష్, కొండపర్తి రవి, మాస్టర్ ట్రైనర్స్ సుధాకర్ రావు, సతీష్ కుమార్, బిఎల్వోలు అంగన్వాడీ టీచర్లు పల్లెపాటి రాణి, పొడుపుగంటి సునీత, దేవినేని సుజాత, ఇందిరా, యశోద, ఐలమ్మ, మంజుల, సంపూర్ణ, నిర్మల, శ్రీను, కుమారస్వామి, బిక్షపతి, రాజు, వీరస్వామి, వెంకటాచారి, అయిలుమల్లు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 9న జరిగే సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలని కార్మిక సంఘాల పిలుపు





కాసిపేట జులై 4 (వుదయం విలేకరి) శుక్రవారం మందమర్రి ఏరియా కాసిపేట 1వ గని పై ఈ నెల 9న భారతదేశంలో సార్వత్రిక సమ్మె ఒక రోజు కార్యక్రమని జయప్రదం చేయాలని సింగరేణి కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో గేటు మీటింగ్ ఏర్పాటు చేశారు సభాధ్యక్షులు దాగం మల్లేష్ బ్రాండ్ సెక్రెటరీ (ఏఐటీయూసీ)ముఖ్య అతిథులు కామ్రేడ్ ముస్కె సమ్మయ్య డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఏఐటియుసి పాల్గొన్నారు సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 9 తారీఖున భారతదేశ వ్యాప్తంగా ఒక్కరోజు సార్వత్రిక సమ్మె జరుపుటకు ఆలిండియా యూనియన్లు స్థానిక యూనియన్లు నిర్ణయించడం జరిగింది కావున కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా 44 చట్టాలను నాలుగు కోట్లుగా విభజించి కార్మికుల హక్కులను అరిస్తున్న సందర్భంగా ఈ దేశంలో సుమారు 35 కోట్ల మంది కార్మిక వర్గం ఈ సమ్మెలో పాల్గొననున్నారని ఆయన తెలిపారు మన హక్కుల కోసం మన సంస్థ కోసం కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈ సమ్మె జరుగుతుంది కాబట్టి కార్మిక వర్గం అంతా ఈ సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు అనంతరం జేఏసీ నాయకులు సమ్మె వాల్ పోస్టర్ ను విడుదల చేశారు ఈ కార్యక్రమంలో నాగరాజు గోపాల్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ సిఐటియు, బన్న లక్ష్మణ్ దాస్ సెంట్రల్ ఆర్గనైజర్ సెక్రెటరీ ఐఎన్టియుసి, కె సురేందర్ రెడ్డి జనరల్ సెక్రెటరీ టీబీజీకేఎస్ ఏఐటీయూసీ బ్రాంచి నాయకులు ఎస్ నాగేశ్వరరావు, సాంబారి వెంకటస్వామి ఏరియా ప్రెసిడెంట్ సీఐటీయూ, బడికల సంపత్ టీబీజీకేఎస్, ఎస్సే రాజన్న ఐ ఎన్ టి యు సి, ఫిట్ కార్యదర్శి మీనుగు లక్ష్మీనారాయణ, ఏఐటీయూసీ శనిగార రవీందర్ ఐఎన్టియుసి, ఎన్ శ్రీధర్ సిఐటియు, బైరి శంకర్ టీబీజీకేఎస్ కార్యదర్శులు, గుర్తింపు కార్మిక సంఘం వి. రాజేందర్, పార్వతి సురేష్, జంజిరాల రంజిత్ కుమార్, సపార్ట్ అశోక్, శనిగారపు గణేష్, మేన్ వర్క్ ఇన్స్పెక్టర్, మైన్స్ కమిటీ, పిట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని జులై 9 న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె



పరకాల జులై 4 (వుదయం ప్రతినిధి): కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్ల వల్ల కార్మికులకు తీవ్ర నష్టం జరుగుతుందని వీటిని రద్దు కోసం జరిగే దేశవ్యాప్త సమ్మెలో పరకాల ప్రాంతంలోని కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఉపాధ్యక్షులు టీ. ఉప్పలయ్య బొట్లచక్రపాణి లు పిలుపునిచ్చారు. సిఐటియు మండల ముఖ్య కార్యకర్తల సమావేశం పోతిరెడ్డి సమ్మక్క అధ్యక్షతన ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఆవరణలో జరిగింది. ఈ సమావేశం లో పాల్గొన్న వారు మాట్లాడుతూ.... బ్రిటిష్ కాలంలోనే కార్మికులు తమ న్యాయమైన సమస్యల పరిష్కారానికి,కార్మిక భద్రతకి సంక్షేమానికి అనేక పోరాటాలు చేసి కార్మిక చట్టాలను సాధించుకున్నారని అన్నారు.కార్మిక చట్టాలని కరోనా కాలంలో మోడీ ప్రభుత్వం ముజువాణి ఓటుతో పార్లమెంట్ లో మార్పులు చేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చారన్నారు.కార్పొరేట్ యాజమాన్యాలను సంతృప్తి పరచడానికి వారి ఆదాయాలను మరింత రెట్టింపు ఛేయడానికి కార్మిక వర్గం ముల్లులు పీల్చి పిప్పి చేయడానికి నాలుగు లేబర్ కోడ్ లను మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు.ఇప్పటికే దేశంలోని బిజెపి పాలిత రాష్ట్రాలలో నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేస్తున్నారని,బిజెపి మిత్రుడుగా ఉన్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఏడాది పాలను పూర్తైనా సందర్భం లో కార్మికులకు ఎనిమిది గంటల పని స్థానంలో పది గంటల పని దినాన్ని అమలు చేస్తున్నారన్నారు.కాంగ్రెసు పాలిత కర్ణాటక,రాజస్థాన్ లలో నాలుగు లేబర్ కోడ్ ల అమలుకు రంగం సిద్ధం చేశారన్నారు.ఏ ప్రభుత్వం అధికారం లో ఉన్నా,కార్మిక వర్గాన్ని తీవ్ర ఇబ్బంది గురి చేయడం తప్ప మరొకటి లేదన్నారు.కార్మిక చట్టాల పరిరక్షణ కొరకు జులై 9 న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెని జిల్లా అన్ని రంగాల్లో అత్యంత జయప్రదంగా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం ఎంఈఓ కి మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ సమ్మె నోటీస్ అందించడం జరిగిందిఈ సమావేశంలో సిఐటియు నాయకులు భయ్యా కృష్ణరాజు నిర్మల యాదమ్మ కళ సమ్మయ్య కరుణ సంధ్య తారాబాయి నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

# మధిరలో ఘనంగా కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు



మధిర, జూలై 4 (వుదయం ప్రతినిధి) మధిర శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు శుక్రవారం నాడు ఉమ్మడి రాష్ట్ర మాజీముఖ్యమంత్రి, తమిళనాడు రాష్ట్ర మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపం అధ్యక్షులు కురువెళ్ల కృష్ణ ఆధ్వర్యంలో రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండప ప్రధాన కార్యదర్శి నాళ్ల శ్రీనివాసరావు, కుంచం మల్లీశ్వరి, చారుగుండ్ల నరసింహమూర్తి, మాధవరపు నాగే శ్వరరావు, మిరియాల రమణ గుప్త, కుంచం కృష్ణారావు, కపిలవాయి జగన్ మోహన్ రావు, పల్లపోతు ప్రసాదరావు, గుండేల ముత్తయ్య, మాధవరపు రమేష్ బాబు, మహంకాళి శ్రీనివాసరావు, వేములపల్లి విశ్వనాథం, కోన శ్రీనివాస రావు, కొత్త మాసు వెంకటేశ్వరరావు, భవిరిశెట్టి సాంబశివరావు, నేరెళ్ల శ్రీనివాసరావు, నంబూరు మురళి, దాచేపల్లి రాము, పల్ల పోతుల గోపాలకృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు

# ఈనెల 7 నుండి రెవెన్యూ మేళా

నాగర్ కర్నూల్ జూలై 07(వుదయం ప్రతినిధి)



ఈనెల 7వ తేదీ నుండి 11వ తేదీ వరకు (సోమవారం నుండి శుక్రవారం వరకు) రెవెన్యూ సమస్యల పరిష్కారం కొరకు మున్సిపల్ కార్యాలయంలో రెవెన్యూ మేళా నిర్వహిస్తున్నట్లు మునిసిపల్ కమిషనర్ బి. నాగిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ యందు దరఖాస్తులు సమర్పించాలన్నారు. ఇట్టి రెవెన్యూ మేళాలో నూతన ఇంటి నెంబర్, ఇంటి పేరు మార్పిడి, పేరు సవరణ, టాక్స్ రివిజన్, తండ్రి / భర్త పేరు సరి చేయుటకు అవకాశం కల్పించబడినది. రెవెన్యూ మేళాలో దరఖాస్తు చేసుకునేవారు ఈ క్రింద తెలిపిన జిరాక్స్ పత్రములను దరఖాస్తుకు జత చేసి వారి దరఖాస్తులను మునిసిపల్ కార్యాలయంలో సమర్పించవలెను.

1. రిజిస్టర్ డాక్యుమెంట్
2. ఆధార్ కార్డు జిరాక్స్
3. బిల్డింగ్ పర్మిషన్ జిరాక్స్ కాపీ
4. నిర్మించిన గృహము యొక్క ఫోటో

కావున పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని తమ యొక్క రెవిన్యూ సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు. ప్రజలు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి 7 రోజుల్లోపు వారు తెలిపిన సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# ఆశాజ్యోతి ఫౌండేషన్ సౌజన్యంతో యుపిఎస్ ఖమ్మంపాడు విద్యార్థులకు స్కూల్ బ్యాగులు నోటు పుస్తకాలు పంపిణీ





మధిర జూలై4 (వుదయం ప్రతినిధి) మధిర మండలం ప్రాథమికోన్నత పాఠశాల ఖమ్మంపాడు విద్యార్థిని విద్యార్థులకు శుక్రవారం ఆశాజ్యోతి ఫౌండేషన్ సౌజన్యంతో మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్,ఆశాజ్యోతి ఫౌండేషన్ సభ్యులు కోన లక్ష్మీ మోహన్ రావు చేతుల మీద 100 స్కూల్ బ్యాగులను 1000(వెయ్యి) నోటు పుస్తకాలను అందించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్వి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంఈఓ వై ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు వేలాది రూపాయలు విలువ చేసే స్కూల్ బ్యాగులు,నోట్ బుక్స్ అందించినందుకు ఆశాజ్యోతి ఫౌండేషన్ కి మండల విద్యాశాఖ తరుపున ధన్యవాదాలు తెలుపుతున్నామని పేర్కొన్నారు.ఈ పాఠశాలకు ఆశాజ్యోతి ఫౌండేషన్ ద్వారా వితరణ రావడం లో చొరవ చూపిన వాసిరెడ్డి రాంమోహన్ కి,కళ్యాణపు రాజాకి,పాఠశాల ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలియజేశారు.విద్యార్థినీ విద్యార్థులు కష్టపడి చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా కోన లక్ష్మీ మోహన్ రావు మాట్లాడుతూ ఆశాజ్యోతి ఫౌండేషన్ ద్వారా రెండు తెలుగు రాష్ట్రాల్లో వివిధ పాఠశాలల్లో వేలాది మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగులు,నోట్ బుక్స్ ప్రతి సంవత్సరం అందజేస్తున్నట్లు పేర్కొన్నారు.చిన్నారులంతా బాగా చదువుకునితల్లిదండ్రులకు,గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో మోహన్ రావు మిత్రులు మాధవరపునాగేశ్వరరావు,కుదుముల వెంకట్రామి రెడ్డి ఏఏపి చైర్మన్ బంక.మాణిక్యమ్మ ,గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ ముప్ప వెంకయ్యబాబు,గ్రామస్థులు కళ్యాణపు రాజా,ఉపాధ్యాయులు ఎస్.కె మదార్, జి.రామచంద్రారెడ్డి,ఆర్. బ్రహ్మ రెడ్డి, వి.లక్ష్మీ ప్రసన్న, కె. సునీత, ఎండి జమీర్, వి. లక్ష్మారెడ్డి పాల్గొన్నారు

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



లక్షెట్టిపేట, జులై 04 (వుదయం ప్రతినిధి): పట్టణంలోని స్థానిక నీరజ హాస్పిటల్ లో మంచిర్యాల వసుధ హాస్పిటల్ వారి సౌజన్యంతో శుక్రవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. సుమారు నూటయాభై వందమంది కి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్. సురేష్ మాట్లాడుతూ.... సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలు ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకోవడం ద్వారా వ్యాధులను తెలుసుకోవచ్చున్నారు. కిడ్నీ, గుండె సమస్యలను నిర్లక్ష్యం చేయకూడదన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో డా. వేణుగోపాలరావు కార్డియాలజిస్ట్, డా. వినోద్ కుమార్ జనరల్ ఫిజీషియన్, డా. రేవంత్ వర్మ జనరల్ సర్జన్, మేనేజ్మెంట్ భాస్కర్ రెడ్డి, ప్రశాంత్, రాజు, ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హామీలపై ఆటో డ్రైవర్ల అసంతృప్తి

.మహాలక్ష్మి పథకంతో ఆదాయాలు తగ్గినట్లు వాపోతున్న యూనియన్ నేతలు
.ప్రధాన డిమాండ్లు వెంటనే నెరవేర్చాలనీ ప్రభుత్వానికి గడువు
. స్థానిక ఎన్నికల్లో వ్యతిరేకంగా ప్రచారం చేసే హెచ్చరిక




పెద్దపల్లి జిల్లా జూలై, 4 (వుదయం) ప్రతినిధి:తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆటో డ్రైవర్లు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంపై రాష్ట్ర వ్యాప్తంగా ఆటో యూనియన్ జేఏసీ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.పెద్దపల్లి ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు మంద రవికుమార్, రాష్ట్ర చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్ మాట్లాడుతూ ం కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఆటో డ్రైవర్ల కోసం సంక్షేమ బోర్డు, నెలకు రూ.12 వేలు ఆర్థిక సహాయం, ఇళ్ల నిర్మాణం వంటి హామీలను ఇచ్చి గెలుపొందిన ప్రభుత్వం ఇప్పటి వరకు ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని అన్నారు.మహాలక్ష్మి పథకంతో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం వల్ల తమ ఆదాయాలపై తీవ్ర ప్రభావం పడిందని, ఇప్పటికే వంద మందికి పైగా ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకున్నారని వెల్లడించారు. తమ బాధలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.కేబినెట్ సమావేశంలో తమ డిమాండ్లపై తక్షణ నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. సంక్షేమ బోర్డు ఏర్పాటు, నెలకు రూ.12 వేలు ఆర్థిక సహాయం వంటి ప్రధాన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని స్పష్టం చేశారు.తమ డిమాండ్లు పరిష్కరించకపోతే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ రాజకీయ బలాన్ని చూపిస్తామని హెచ్చరించారు. మంచిర్యాలలో భారీ బహిరంగ సభ నిర్వహించి ప్రభుత్వానికి గుణపాఠం చెబుతామని పేర్కొన్నారు. అలాగే ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీకి కూడా తమ సమస్యలపై స్పందించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు రేకుంట్ల సురేష్, ఉపాధ్యక్షులు ఎనగందుల నాంపల్లి, చిలుముల కుమార్, తొగరి సుధాకర్, ప్రధాన కార్యదర్శి ఆయుధాల సదానందం, కోశాధికారి లంకెల వెంకటేష్, ఎస్కె జబ్బార్, బండ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

## కలెక్టర్ బి.ఎమ్.సంతోష్





అలంపూర్ జూలై 03 (వుదయం ప్రతినిధి) ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులను కల్పించేందుకు ప్రభుత్వం నిరంతరంగా కృషి చేస్తోందని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ తెలిపారు. శుక్రవారం ఎర్రవల్లి మండలం బీచుపల్లి గ్రామంలోని తెలంగాణ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. పర్యటనలో భాగంగా కలెక్టర్ పాఠశాలలోని తరగతి గదులు, హాస్టల్ గదులు, మరుగు దొడ్లు తదితర సదుపాయాలను పరిశీలించి తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా మరుగుదొడ్లలో నీటి సరఫరా లేకపోవడం గమనించిన కలెక్టర్ వెంటనే మిషన్ భగీరథ అధికారులకు ఆదేశాలు జారీ చేసి, తక్షణంగా నీటి సరఫరా కల్పించాలని స్పష్టం చేశారు. హాస్టల్ గదులలో ఒక్క గదిలో ఎంత మంది విద్యార్థులు సౌకర్యవంతంగా ఉండగలరో, అందుకు అవసరమైన బెడ్స్ సంఖ్యను విద్యార్థుల వారీగా ప్రణాళిక రూపొందించి సమర్పించాలని ఆదేశించారు. పదవ తరగతి విద్యార్థుల తరగతి లోకి వెళ్లి వారి అధ్యయన విధానాన్ని పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న మౌలిక సదుపాయాలు, వసతులు సంతృప్తికరంగా ఉన్నాయా అనే విషయాన్ని తెలుసుకున్నారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని, పదో తరగతిలో ఉన్నత ఫలితాలు సాధించాలని కలెక్టర్ ప్రోత్సహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎర్రవల్లి సమీపంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్/ జూనియర్ కళాశాల, ఐజా సందర్శించారు. ఇంటర్మీడియట్ కళాశాలలో అడ్మిషన్ల ప్రక్రియను సమీక్షించారు. ఖాళీలు ఉన్న విషయాన్ని గుర్తించిన కలెక్టర్, ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, మూడవ కౌన్సిలింగ్ అనంతరం ఖాళీలన్నింటినీ భర్తీ చేయనున్నట్లు తెలిపారు. రెసిడెన్షియల్ బ్లాక్స్, బాత్రూంలు, టాయిలెట్లు, ఇతర మౌలిక సదుపాయాలపై తనిఖీ చేశారు. విద్యార్థులు తల్లిదండ్రులతో మాట్లాడేందుకు ప్రభుత్వం అందిస్తున్న ఫోన్ సదుపాయం ఎలా వినియోగ మవుతున్నదీ స్వయంగా తనిఖీ చేశారు. ఈ ఫోన్ సదుపాయం ద్వారా విద్యార్థులు తల్లిదండ్రులతో నేరుగా మాట్లాడే అవకాశం పొందుతుండటం విద్యార్థుల భావోద్వేగ స్థిరత్వానికి ఎంతో తోడ్పడుతోందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల సంక్షేమం పట్ల ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని, మంచి ర్యాంకులు సాధించేందుకు పూర్తి మద్దతు అందించబడుతుందని తెలిపారు. తదనంతరం గద్వాల్ మండలం వీరాపురం గ్రామంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాయ్స్/జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించారు. భోజనం మెనూ ప్రకారం అందుతున్నదా అని తనిఖీ చేసి, భోజనం నాణ్యతపై విద్యార్థుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు భోజనం రుచిగా, బాగా ఉందని తెలియజేశారు. అదే విధంగా అడ్మిషన్లకు సంబంధించిన వివరాలను సేకరించారు. తరగతి గదులు, బాత్రూం, తదితర వసతుల క్షేత్రస్థాయి పరిస్థితులను పూర్తిగా పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి అవసరాలను తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల కోసం ప్రభుత్వం అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పెట్టుకొని, అవసరమైన అన్ని మౌలిక వసతులను సమకూర్చేందుకు నిరంతరం కృషి చేస్తోందన్నారు. చదువునకు అనుకూలమైన వాతావరణం కల్పించడమే కాకుండా, హాస్టల్ వసతులు, శుద్ధమైన తాగునీరు, శుభ్రమైన టాయిలెట్లు, పౌష్టికాహారం, మెరుగైన బోధన పద్ధతులు, విద్యార్థులకు మానసిక ఆరోగ్య పరిరక్షణ వంటి అంశాల్లో కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని వివరించారు. విద్యార్థులు తమ లక్ష్యాలపై దృష్టి సారించి, క్రమశిక్షణతో, అంకితభావంతో చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, రామాంజనేయులు, రాజు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల వివరాలు ఖచ్చితంగా ఉండాలి: ఆర్డీవో గంగయ్య



పెద్దపల్లి జిల్లా జూలై 04(వుదయం ప్రతినిధి): నిధికల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలోఓటర్లకు సంబంధించి ఖచ్చితమైన సమాచారం సేకరించాలని బూత్ స్థాయి అధికారులను ఆర్డీవో గంగయ్య ఆదేశించాడు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బిఎల్వోలు కోసం నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నాడు.ప్రత్యేకించి ఇంటింటి సర్వే నిర్వహించి, అర్హులైన కొత్త ఓటర్లను నమోదు చేయాలని, మరణించిన వారి పేర్లను తొలగించాలనీ, అవసరమైన సవరణలతో ఓటర్ల జాబితా ఖచ్చితంగా సిద్ధం చేయాలని సూచించాడు.తహసిల్దార్ పుల్లూరు జగదీశ్వరరావు మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ పారదర్శకంగా ఓటర్ల నమోదును పూర్తి చేయాలన్నాడు.మాస్టర్ ట్రైనర్ ఈర్ల సమ్మయ్య బిఎల్వోల కర్తవ్యాలు,
బాధ్యతలు, ఫారమ్ 6, 6%ూ%, 7, 8ల వినియోగం, నమోదు ప్రక్రియ వంటి అంశాలపై అవగాహన కల్పించాడు. బిఎల్వోల చేత రోల్ ప్లే చేయించారు.కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ జి.శంకర్, రెవెన్యూ అధికారులు వజాహత్ అలీ, నిహారిక, అన్వర్, టి.రాజయ్య, బి.వెంకటేష్, ఎండి అజీముద్దీన్, మండలంలోని బిఎల్వోలు పాల్గొన్నారు.

# తులసి మాలలతో దర్శనమిచ్చిన అమ్మవారు

జన్నారం, జూలై 4(వుదయం విలేఖరి) జన్నారం పట్టణంలోని శ్రీ అభయాంజనేయ సహిత శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలోని అమ్మవారు భక్తులకు తులసి మాలలతో దర్శనమిచ్చారు. వారాహి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం ఉదయం దేవాలయంలోని అమ్మవారిని వేద పండితులు గుండి గణేష్ శర్మ తులసి మాలలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు.అనంతరం అమ్మవారికి మహిళలతో వివిధ పూజలు చేయించారు.

అలాగే మహిళా భక్తులు భజనలు పారాయణాలు చేయడంతో దేవాలయం పరిసరాలలో ఆధ్యాత్మిక వాతావరణం ఏర్పడింది.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు.



## సమ్మేళన సభకు భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు ...



కుత్బుల్లాపూర్, జులై 4,(వుదయం ప్రతినిధి),కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ కార్యాలయం నుండి కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి, టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి ఆధ్వర్యంలో దుండిగల్ గండిమైసమ్మ చౌరస్తా లోని ఫంక్షన్ హాల్ నుండి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు,

కార్యకర్తలు, అభిమానులు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథులుగా టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఎల్బీ స్టేడియంలో నిర్వహిస్తున్న సంవిధాన్ సభకు భారీ ఎత్తున తరలి వెల్లారు.

## బిజెపి అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపిన సుమన్ రావు.



హైదరాబాద్, జులై 4,(వుదయం ప్రతినిధి),భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన ఎన్ రామచంద్ర రావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షులుగా నియమితులైన పి వి ఎన్ మాధవ్ ను మల్కాజిగిరి పార్లమెంట్ మీడియా సెల్ కన్వీనర్ సుమన్ రావు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణలో కాషాయ జెండా ఎగరడమే లక్ష్యంగా పని చేయాలని కార్యకర్తలకు తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచంద్ర రావు సూచించడం జరిగిందని తెలిపారు.

## పుట్టినరోజున సేవాగుణం చాటుకున్న మల్లన్న



బెల్లంపల్లి, జులై04 (వుదయం ప్రతినిధి) తాండూరు మండలం కొత్తపల్లి చెందిన అన్నం మల్లేష్ (మల్లన్న) యాదవ్ తన పుట్టినరోజు సందర్భంగా గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ సెంటర్లో విద్యార్థులకు స్వీట్లు, నోటుబుక్కులు, పెన్నులు పంపిణి చేసి సేవాగుణం చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యావత పుట్టినరోజు నాడు హంగు ఆర్భాటాలు లేకుండా తమకు తోచినంత నిరుపేదలకు సాయం చేయాలని సూచించారు.

## గ్రామంలో శాంతిభద్రతలకు సహకరించాలి

**- విలేజ్ ఆఫీసర్ ముజాఫర్**



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/( వుదయం ప్రతినిధి) డోర్నకల్ మండలంలోని వెన్నారంలో గ్రామ అధికారి కానిస్టేబుల్ ముజాఫర్ ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు పౌరులందరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ముజాఫర్ మాట్లాడుతూ.. సీఐ రాజేష్ నాయక్ ఆదేశాల మేరకు గ్రామంలో సామరస్యతకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుగుటకు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు స్వాతి, నాగేశ్వరావు, ఉస్సేన్, వెంకయ్య, యాదగిరి, బాలు, ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు

## ఫార్మర్ భూదార్ కార్డ్ రిజిస్ట్రేషన్ కు చివరి అవకాశం

అలంపూర్ జులై 03 (వుదయం ప్రతినిధి) అయిజ శివారులోని 601 నుండి 1120 వరకు సర్వే నెంబర్లలో పొలాలు కలిగి ఉన్న ప్రతి రైతు తప్పనిసరిగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూధార్ కార్డు యొక్క రిజిస్ట్రేషన్ తప్పక చేసుకోవాలి. మీరు ఈ యొక్క ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకొని యెడల పిఎమ్ కిసాన్ లో వచ్చే సంవత్సరానికి 6000 రూపాయల సహాయాన్ని పొందలేరు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే ఏ ఇతర పథకాలు కూడా పొందలేరు. కాబట్టి ప్రతి ఒక్క రైతు తప్పనిసరిగా తేది 8/7/25 మంగళవారం లోపు అయిజ రైతువేదిక నందు చేయబడునని మండల వ్యవసాయ విస్తరణ అధికారి జనార్దన్ తెలిపారు. పొలం కలిగిన రైతు ఆధార్ కార్డు, పొలం పాసుపుస్తకంతో పాటు ఆధార్ కార్డుతో లింక్ అయిన ఫోన్ తీసుకుని స్వయంగా రైతు తప్పనిసరిగా రావాలని తెలిపారు.

## దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



కాసిపేట జులై 4 (వుదయం విలేకరి) కాసిపేట మండలం కేంద్రంలో శుక్రవారం దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య ను స్మరించుకున్నారు దొడ్డి కొమురయ్య 1927 ఏప్రిల్ 3న జనగామ జిల్లాలోని కడవెండి గ్రామంలో జన్మించిన ఆయన. నిజాం నిరంకుశ పాలన, భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించారు. 1946 జూలై 4న కడివెండిలో దొరల గడిని ముట్టడించే క్రమంలో దొరల గుండాల తూటాలకు బలయ్యారు. ఆయన మరణం తెలంగాణ సాయుధ పోరాటానికి ఒక మలుపు తిప్పింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం దొడ్డి కొమురయ్య వర్ధంతిని తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా నిర్వహిస్తుంది . ఈ కార్యక్రమంలో కాసిపేట మండల యాదవ్ సంఘం అధ్యక్షుడు ముత్యాల.రాజమౌళి కాసిపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రత్నం ప్రదీప్ మల్కేపల్లి యాదవ సంఘం అధ్యక్షుడు కసిడి శ్రీనివాస్ యాదవ్ మడావి వెంకటేష్ కాసిపేట మండల ఆదివాసి సేన అధ్యక్షుడు ముత్యాల నాగేష్ యాదవ్ నందం తదితరులు పాల్గొన్నారు

## రెవిన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించాలి

### అసైడ్ మెంట్ కమిటీలను పునరుద్దరించాలి

### తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి వెంకట్రాములు

### భూ సదస్సు తీర్మానం



నాగర్ కర్నూల్ జూలై 04 (వుదయం ప్రతినిధి) జిల్లా కేంద్రం సిఐటియు భవనంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన భూ సదస్సులో మళ్లీ రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తుల స్వీకరించాలని భూ సదస్సు తీర్మానించడం జరిగింది ఈ సందర్భంగా శుక్రవారం నాడు ఈ సదస్సు కు హాజరైన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్ రాములు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పేదలకు సంబందించిన భూ సమస్యలు పరిష్కరించాబడలేదని ఆవేదన వ్యక్తం చేశారు జిల్లాలో పేదల భూములకు సంబందించిన సమస్యలను ఇటీవల నిర్వహించ న రెవిన్యూ సదస్సులో దరఖాస్తులను నిరకరించరన్నారు అసైడ్ మెంట్ భూములకు ఎన్నో సంవత్సరాల నుండి మోకా మీద ఉన్న రైతులకు పట్టాలు ఇవ్వకుండా అసైన్డ్ మెంట్ కమిటీలు రద్దు చేసారని వెంటనే ఆ కమిటీ లను పునరుద్దరించాలని డిమాండ్ చేశారు గతంలో సాధబైనామా దరఖాస్తులు ఇచ్చినప్పటికి పరిష్కరించలేదని అన్నారు భూ సదస్సులో పాల్గొన్న పేద రైతులు అభిప్రాయాల మేరకు మరొక్కసారి రెవిన్యూ సదస్సులు నిర్వహించాలని భూ సదస్సు తీర్మానించిందన్నారు నేడు తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య స్ఫూర్తిగా సమస్యలు పరిష్కరించే వరకు సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు అనంతరం జిల్లా అధ్యక్షులు చింత ఆంజనేయులు కార్యదర్శి పి నరసింహ మాట్లాడుతూ సంఘం నిర్వహించిన భూ సర్వేలో సాగుచేసుకుంటున్న భూములకు పట్టాలు లేవని సొంత పట్టా ఉన్నప్పటికీ ధరణి పేర్లు గల్లంతు అయ్యాయని కెఎల్ ఐ కల్వలా తవ్వ కాల్లో ముంపు గురైన రైతుల భూములకు నష్టపరిహారం నేటికీ రాలేదని పలువురు రైతులు సూచించారన్నారు

ఈ కార్యక్రమం లో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వర్ధం పర్వతాలు కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు రామయ్య గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్ డి వై ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు శివశంకర వరప్రసాద్ వ్యాకస జిల్లా ఉపాధ్యక్షులు బాలస్వామి నందిపేట భాస్కర్ సహాయ కార్యదర్శినాగరాజు వివిధ మండలాల రైతులు తదితరులు పాల్గొన్నారు

## నకిలీ పురుగు మందులు నకిలీ విత్తనాలు అమ్మితే డీలర్ లైసెన్స్ రద్దు చట్టపరమైన చర్యలు.

**పురుగు మందుల విత్తనల షాపులపై వ్యవసాయ శాఖ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తనిఖీలు.**



ఖానాపురం జూలై 04(వుదయం ప్రతినిధి): నకిలీ పురుగు మందులను నకిలీ విత్తనాలను రైతులకు అమ్మితే అట్టి డీలర్ లైసెన్స్ రద్దు చేస్తూ అట్టి షాపు యజమానిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని మండల పురుగుమందుల విత్తన షాపుల డీలర్లకు మండల వ్యవసాయ శాఖ అధికారి భోగ శ్రీనివాస్, ఎన్ఐ సి హెచ్ రఘుపతి తెలిపారు. మండలంలోని 20 గ్రామ పంచాయతీల పరిధిలోని పురుగుమందుల విత్తనశాల షాపులలో తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని 20 గ్రామ పంచాయతీల పరిధిలోని ఉన్న షాపులలో పురుగు మందులుగాని, విత్తనాలుగాని నకిలీవి రైతులకు అంటగడితే డీలర్ షాప్ లైసెన్స్ రద్దు చేసన్తా అట్టి షాపు యజమానిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ప్రతి డీలర్ షాపులోని పురుగు మందులుగాని విత్తనాలుగాని కొనుగోలు చేసిన రైతుకు షాపు యజమాని తప్పనిసరి బిల్లు అందజేయాలని షాపు యజమానులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు పోలీస్ సిబ్బంది సంబంధిత పురుగు మందుల విత్తనాల షాపుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## గోండుగూడ రైతులకు పలు సూచనలు చేసిన వ్యవసాయ అధికారులు



కాసిపేట జులై 4 (వుదయం విలేకరి) కాసిపేట మండలంలోని మామిడి గూడ గ్రామపంచాయతీ పరిధి గోండు గూడ గ్రామంలో పత్తి పంటను సందర్శించిన మండల వ్యవసాయ అధికారి చల్ల ప్రభాకర్ ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు రైతులకు ఎరువుల యాజమాన్యం చీడపీడల సస్యరక్షణ చర్యలపైన అలాగే అంతర పంటల పైన అవగాహన కల్పించారు. పత్తిలో మోతాదుకు మించి ఎరువులు వాడవద్దని అధికంగా ఎరువులు వాడడం వలన చీడపీడలు ముఖ్యంగా రసం పీల్చే పురుగులు ఆశించే అవకాశం ఉన్నందున సిఫార్స్ మేరకే యూరియా వాడాలని అలాగే యూరియాకు బదులుగా నానో యూరియా ప్లస్ వాడాలని, నానో యూరియా ప్లస్ వాడడం వలన పంట దిగుబడి నాణ్యతను పెంచుతుంది అని, పోషక వినియోగ సామర్థ్యం అధికంగా ఉంటుంది, అని చీడపీడల తెగులు ఉధృతిని తగ్గిస్తుందని, అలాగే పత్తి పంటలో వచ్చే చీడపీడాలు తెగుల్ల పైన అవగాహన కల్పించారు, పత్తి లో అంతర పంటగా కంది పంట సాగు చేయాలని, రైతులు రైతు గుర్తింపు కార్డు కోసం ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, పట్టా పాస్ పుస్తకం లేకుండా భూమి సాగు చేస్తున్న రైతులు పంట వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సిహెచ్. ప్రభాకర్, వ్యవసాయ విస్తరణ అధికారి డి శ్రీధర్ రైతులు పాల్గొన్నారు

## బిసి మహిళా విభాగం అధ్యక్షురాలుగా పోతు విజయ



జన్నారం, జూలై 4(వుదయం విలేకరి) బీసీ కులాల ఐక్య ఉద్యమ పోరాట సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలుగా పోతు విజయ శంకర్ నియామకమాయ్యారు.జన్నారం మండల కేంద్రానికి చెందిన పోతు విజయ అనేక మహిళా ఉద్యమాలలో కీలకపాత్ర పోషించారని,ఆమె సేవలను గుర్తించి ఆమెను జిల్లా అధ్యక్షురాలుగా నియమించామని ఉమ్మడి జిల్లా కన్వీనర్ కోడూరి చంద్రయ్య శుక్రవారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా పోతు విజయ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ పదవిని కట్టబెట్టినందుకు నాకు మరింత బాధ్యత పెరిగిందని మహిళ బీసీ ల సమస్యలను పరిష్కరించే విధంగా తన వంతు కృషి చేస్తానన్నారు.ఈ సందర్భంగా ఆమెకు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

**సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దాగాం రాజారాం**



బెల్లంపల్లి, జులై04 (వుదయం ప్రతినిధి) దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు మంచిర్యాల జిల్లా సహాయ కార్యదర్శి దాగాం రాజారాం పిలుపునిచ్చారు. శుక్రవారం తాండూరు మండల కేంద్రంలో జులై9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె కరపత్రాలు విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని, పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలిచ్చేందుకు తీసుకొచ్చిన 4 లేబరు కోడ్స్ తెచ్చింది దేశమంతటా పూర్తిస్థాయిలో లేబర్ కోడ్లు అమల్లోకి రాకముందే జమ్ము కాశ్మీర్లో 420 యూనియన్ల రిజిస్ట్రేషన్ లను ఆ రాష్ట్ర ప్రభుత్వం దుర్మార్గంగా రద్దు చేసిందని అన్నారు. కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం లేబర్ కోడ్లను అమలు చేస్తామని మహాటంగా ప్రకటించి అమలుకు పూనుకున్నది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల మంత్రివర్గ సమావేశంలో 8 గంటల పని దినాన్ని 10 దినంగా మార్చింది రాత్రి షిఫ్ట లలో మహిళలు పనిచేయాలని నిర్ణయించిందని ఆరోపించారు. కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ ను కఠిన తరం చేస్తూ, కార్మికుల సమస్యలపై సమ్మె చేయడం, నిరాశనాలపై ఉక్కు పాదం మోపుతుంది. కార్మిక శాఖను పూర్తిగా పేసి లిటేడ్ విభాగంగా మార్చడం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో కార్మిక హక్కులను నిర్వీర్యం చేస్తుందని తెలిపారు. కార్మిక సంఘాలు లేని భారతదేశాన్ని పెట్టుబడిదారులు కార్పొరేట్ శక్తులకు బహుమానంగా ఇవ్వడం కేంద్ర ప్రభుత్వం బిజెపి యొక్క ప్రధాన ఉద్దేశం. దశాబ్దాల పాటు కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను, హక్కులను, భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత కార్మిక వర్గంపై ఉంది. ప్రజల ఆస్తులను కార్పొరేట్లకు దోచిపెడుతూ మతోన్మాద చర్యల ద్వారా కార్మిక వర్గ ఐక్యతకు విచ్చిన్నం చేసే చర్యల ను ప్రతిఘటించేందుకు 2025 జులై 9న జరగబోయే దేశవ్యాప్త స్వారత్రిక సమ్మెను తెలంగాణ రాష్ట్రంలోని కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు ఫెడరేషన్లు, పిలుపునిచ్చాయి, జిల్లాలోని కార్మిక వర్గం, ప్రజలు మేధావులు రైతులు యువకులు, విద్యార్థులు ప్రజాసంఘాల నాయకులు సామాజిక సంఘాలు అందరు కూడా ఈ సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు భవన నిర్మాణ కార్మికులుఎస్ పోశం, ఉమా శంకర్, యు పోశం, ఇప్ప వంశీ, లింగాల కుమార్, గోలేటి, కార్మికులు పాల్గొన్నారు

## ప్రెస్ క్లబ్ సీసీ కెమెరా లను ప్రారంభించిన ఎస్ఐ అనూష



జన్నారం, జూలై 4(వుదయం విలేకరి) ఒక్క సీసీ కెమెరా వంద మందితో సమానమని జన్నారం ఎస్సై గొల్లపల్లి అనూష అన్నారు.శుక్రవారం జన్నారం పట్టణంలో గల స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలను ఎస్సై అనూష ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ జనసందోహం కలిగిన ప్రాంతాలలో, రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయంలో సీసీ కెమెరా లు ఉన్నట్లయితే కేసు విచారణలో సీసీ కెమెరాలు నాలుగో సింహం గా పనిచేసి నిందితులకు శిక్ష పడేవిధంగా దోహదపడతాయన్నారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చిలువేరి నరసయ్య, ప్రధాన కార్యదర్శి గాజుల లింగన్న, కోశాధికారి శీల చంద్రశేఖర్, విలేఖరులు సత్యం, మల్లేశం, వెంకట్, వేణుగోపాల్ పాల్గొన్నారు.

## కంది పంట ద్వారా భూసారం పెరుగుతుంది




జన్నారం, జూలై 4(వుదయం విలేకరి) పంట మార్పిడి విధానం ద్వారా భూసారం పెరుగుతుందని జన్నారం మండల వ్యవసాయ అధికారి సంగీత అన్నారు.జాతీయ ఆహార భద్రత పథకంలో భాగంగా శుక్రవారం జన్నారంలోని వ్యవసాయ కార్యాలయంలో 4 కేజీల కంది బ్యాగులను రైతులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు అంతర్ పంటలు వేయడం ద్వారా భూసారం మరింత పెరగడంతో యూరియా వాడకాన్ని తగ్గించవచ్చని దీంతో రైతులకు లాభదాయకమని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ఏం.త్రిసంధ్య, కె.దివ్య, రైతులు భీమయ్య, అక్తర్, బాదావత్ రాజన్న, పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి డయల్ యువర్ కమిషనర్.



పరకాల జులై 4( వుదయం ప్రతినిధి): పరకాల పురపాలక సంఘం పరకాల యందు మున్సిపల్ శాఖకు సంబంధించిన పలు సమస్యలు చరవాణి ద్వారా పరకాల కమిషనర్ కి తెలియపరచి అట్టి సమస్యలను పరిష్కరించుకొనుటకు పరకాల పట్టణ ప్రజలకు ఇకనుండి ప్రతి సోమవారము ఉదయం 11:00 నుండి 12 గంటల వరకు డయల్ యువర్ కమీషనర్ కార్యక్రమం నిర్వహించబడును. కావున పట్టణ ప్రజలు ఇట్టి కార్యక్రమంలో పాల్గొని తమ సమస్యలను తెలిపి పరిష్కరించుకోవాలని కోరారు.

# బిజినెస్





## తగ్గుతున్న డాలర్ ఆధిపత్యం

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఆర్థిక విధానాలు, సుంకాలు, ఫెడరల్ రిజర్వ్‌పై ఒత్తిడి తదితర అంశాలు డాలర్‌ను బలహీనపర్చుతున్నాయి. ట్రంప్ దెబ్బకు ఈ ఏడాదిలో డాలర్ సురక్షిత ఆస్తి స్థితిని దెబ్బతీసిందని.. ఇది రికార్డు స్థాయిలో క్షీణతకు దారి తీస్తోందని రిపోర్టులు వస్తోన్నాయి. అయినప్పటికీ డాలర్ ప్రపంచ రిజర్వ్ కరెన్సీగా కొనసాగుతుంది. మరోవైపు యూరో, స్విస్ ఫ్రాంక్ వంటి ఇతర కరెన్సీలు బలపడుతున్నాయి. ట్రంప్ రెండో సారి అధికారంలోకి వచ్చిన తర్వాత 2025 తొలి ఆరు మాసాల్లో డాలర్ విలువ 10.8 శాతం క్షీణించింది. ఇది 1973 తర్వాత అత్యంత కనిష్ట స్థాయి కావడం విశేషం. 2025 ఏప్రిల్ 2న ట్రంప్ ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల నుంచి దిగుమతులపై కఠినమైన సుంకాలను ప్రకటించారు. ఇది అమెరికా ఆర్థిక వ్యవస్థపై విశ్వాసాన్ని దెబ్బతీసింది. ఈ సుంకాలు ఆ దేశంలోని వినియోగదారులకు అధిక ఖర్చుల రూపంలో భారంగా మారాయి. ఈ పరిణామాలు యూఎస్ కరెన్సీపై ప్రతికూల ప్రభావం చూపాయని ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు. ట్రంప్ అస్థిర ఆర్థిక విధానాలతో రాబోయే దశాబ్దంలో యూఎస్ అప్పులను ట్రిలియన్ల డాలర్ల మేరకు పెంచే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇది వాషింగ్టన్ రుణ స్థిరత్వంపై ఆందోళనలను పెంచింది. యుఎస్ ట్రెజరీ మార్కెట్ పట్ల పెట్టుబడిదారుల విముఖతకు దారి తీసింది. ఫెడరల్ రిజర్వ్ స్వాతంత్ర్యంపై ట్రంప్ దాడులు డాలర్ సురక్షిత ఆస్తి స్థితిని బలహీనపరిచాయని నిపుణులు పేర్కొంటున్నారు. ఇటీవలి కాలంలో డాలర్‌తో పోల్చితే యూరో విలువ 13 శాతం పెరిగింది.

## తప్పుడు ప్రకటనలు ఆపండి

డాబర్ చ్యవన్‌ప్రాస్‌పై ప్రజలను తప్పుదోవ పట్టించే వ్యాపార ప్రకటనలు చేయవద్దని ఢిల్లీ హైకోర్టు పతంజలిని ఆదేశించింది. ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ప్రజాబాహుళ్యం కలిగిన తన ఉత్పత్తి గురించి పతంజలి సంస్థ అవమానకరమైన ప్రకటనలు చేస్తోందని ఆరోపిస్తూ డాబర్ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ మిని పుష్కర్ణ ఈ ఉత్తర్వులు ఇచ్చారు. ఆయుర్వేద గ్రంథాలు, ప్రాచీన ఇతిహాసాల ప్రకారం తాము మాత్రమే చ్యవన్‌ప్రాస్‌ను తయారు చేస్తున్నామని పతంజలి ప్రకటనలు ఇచ్చింది. డాబర్ వంటి ఇతర బ్రాండ్లకు ప్రామాణిక పరిజ్ఞానం లేదని చెప్పింది. దీనిపై డాబర్ సంస్థ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. ఈ ప్రకటనలపై తక్షణమే స్టే ఇవ్వాలని అభ్యర్థించింది. తన బ్రాండ్ ప్రతిష్టకు నష్టం కలిగించినందుకు రెండు కోట్ల రూపాయల పరిహారం ఇప్పించాలని కూడా కోరింది. పతంజలి చ్యవన్‌ప్రాస్ మాత్రమే నిజమైన ఉత్పత్తి అని అర్థం వచ్చేలా తప్పుడు ప్రకటన ఇచ్చారని డాబర్ తన పిటిషన్‌లో తెలిపింది. తమ చ్యవన్‌ప్రాన్ 'ఆర్డినరీ' నలభై వనమూలికలతో తయారైందని కూడా పతంజలి ఆ ప్రకటనలో ప్రత్యేకంగా ప్రస్తావించింది.




ఇలాంటి ప్రకటనలు వినియోగదారులను తప్పుదోవ పట్టిస్తాయని, కఠినమైన నియంత్రణ ప్రమాణాలతో తయారైన ఉత్పత్తులపై విశ్వాసాన్ని తగ్గిస్తాయని దాబర్ తన పిటిషన్‌లో తెలిపింది. తప్పుడు ప్రకటనలపై నిషేధాన్ని విధించిన ఢిల్లీ హైకోర్టు కేసు తదుపరి విచారణను ఈ నెల 14వ తేదీకి వాయిదా వేసింది. పతంజలి ప్రకటనలపై న్యాయస్థానాలు ఆగ్రహం వ్యక్తం చేయడం ఇది మొదటిసారి కాదు. గతంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) దాఖలు చేసిన కేసు విషయంలో కూడా కోర్టు పతంజలిపై మొట్టికాయలు వేసింది. పతంజలి ఆయుర్వేద ఉత్పత్తులపై తప్పుడు ప్రకటనలు ఇవ్వబోమని బాబా రాందేవ్, ఆచార్య బాలకృష్ణ హామీ ఇవ్వడంతో కోర్టు ధిక్కరణ చర్యలను నిలిపివేసింది.

## లక్ష మంది టెకీలపై వేటు ఉద్యోగుల్లో తీవ్ర ఆందోళన

టెక్నాలజీ రంగంలోని కంపెనీలు భారీ లాభాలను గడిస్తున్నప్పటికీ.. మరింత ఆదాయాల కోసం పొదుపు చర్యలకు దిగుతు న్నాయి. ఈ క్రమంలోనే వేలాది మంది ఉద్యోగులకు ఉద్వాసన పలుకుతున్నాయి. కేవలం ఆరు నెలల సమయంలోనే లక్ష మంది పైగా ఉద్యోగుల పై వేటు వేశాయని రిపోర్టులు వచ్చాయి. గతేడాది ఆర్థిక మాంద్యం భయాలతో వేలాది మందిని రోడ్డున పడేసిన కంపెనీలు.. తాజాగా కృత్రిమ మేధను బూచీగా చూపి, అదే విధంగా పునర్ వ్యవస్థీకరణ పేరుతో వేటు వేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈ ఏడాది తొలి అర్ధభాగంలో ఇప్పటికే లక్ష మందికి పైగా ఉద్యోగులను తొలగించాయి. అత్యధికంగా సిబ్బందిపై వేటు వేసిన వాటిలో మైక్రోసాఫ్ట్, అమెజాన్, మెటా, ఇంటెల్ వంటి సంస్థలున్నాయి. టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ మొత్తం ఉద్యోగుల్లో దాదాపు 4 శాతానికి సమానమైన 9,100 మందిని తొలగిస్తున్నట్లు ఈ వారంలోనే



తెలిపింది. ఈ ఏడాదిలో తొలగింపులు నాలుగోసారి కావడం ఆందోళనకరం. జనవరిలో 1 శాతం మందిని తొలగించగా.. మేలో 6,000 మందిని, జూన్‌లోనూ 300 మంది సిబ్బందిపై వేటు వేసింది. గతేడాది కూడా ఈ కంపెనీ దాదాపు 10,000 మందిని అర్ధంతరంగా తొలగించింది. ఎలక్ట్రానిక్ చిప్‌ల తయారీ సంస్థ ఇంటెల్ ఇప్పటికే జర్మనీలోని ఆటోమోటివ్ చిప్ యూనిట్ ను మూసేసి అందులోని మొత్తం సిబ్బందిని తొలగించింది. కంపెనీ హెడ్ క్వార్టర్స్‌లోనూ దాదాపు 100 మందికి ఎసరు పెట్టింది. జులై మధ్యలో కంపెనీకి ప్రపంచవ్యాప్తంగా ఉన్న మొత్తం సిబ్బందిలో 20శాతం మందిని ఇంటికి పంపించే పనిలో ఉంది. అమెజాన్ ఈ ఏడాదిలో ఇప్పటి వరకు నాలుగు సార్లు ఉద్వాసనలు చేపట్టింది. ఆయా దశల్లో మొత్తంగా 14,000 మంది పైగా సిబ్బందిపై వేటు వేసింది. రానున్న రోజుల్లోనూ మరింత ఎక్కువ తొలగింపులు ఉండొచ్చని సంకేతాలు ఇచ్చింది. ఐబిఎం ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 8.000 మందిని తొలగించింది. భారత్‌కు చెందిన ఇన్ఫోసిస్ ఇటీవల 240 మంది ఎంట్రీ లెవల్ ఉద్యోగులను తొలగించింది. ఫిబ్రవరిలోనూ 300 మంది ఫ్రెషర్స్‌ను ఇంటికి పంపించింది. గూగుల్ వరుస ఉద్వాసనలకు పాల్పడినప్పటికీ స్పష్టమైన సంఖ్య బయటికి రాలేదు. మెటా దాదాపు 3600 మంది సిబ్బందిని రోడ్డున పడేసింది. హెచ్‌పి 2000 మందిని తొలగించింది. టిక్‌టాక్ తన డబ్లిన్ కార్యాలయంలో 300 మందిపై వేటు వేసింది. ఓలా ఎలక్ట్రిక్ వెయ్యి మందికి పైగా ఉద్యోగులకు కోత పెట్టింది. సేల్స్‌ఫోర్స్, బ్లూఆర్జిన్ సంస్థలు 1000 మంది చొప్పున తొలగించాయి. ఈ పరిణామాలు టెకీలను బెంబేలెత్తిస్తున్నాయి. తమ ఉద్యోగం ఎప్పుడు ఊడుతోందోననే భయాందోళనలో ఉన్నారు.



## భారీగా తగ్గిన బంగారం ధర..

అంతర్జాతీయ మార్కెట్‌లో బులియన్ మార్కెట్ రేట్లు మన దేశంలో బంగారం ధరలపై ప్రభావం చూపుతాయి. ఇంకా అమెరికా డాలర్, రూపాయి మారక విలువ కూడా ఎఫెక్ట్ చూపిస్తుంది. భౌగోళిక ఉద్రిక్త పరిస్థితులు కూడా బంగారం ధరలను నిర్ణయిస్తాయి. అందుకే గోల్డ్ ధరలు స్థిరంగా ఉండవు. ఇటీవల నుంచి తగ్గుతూ వచ్చిన బంగారం ధరలు.. గత రెండు, మూడు రోజుల నుంచి పరుగులు పెడుతోంది. ఉదయం పెరిగిన బంగారం ధరలు.. కొన్ని గంటల్లోనే భారీగా పతనమైపోయింది. దేశంలో సామాన్యులు కొనలేని పరిస్థితుల్లో బంగారం ధరలు ఉంటున్నాయి. మళ్లీ లక్ష రూపాయలకు చేరువలో ఉన్న పసిడి.. శుక్రవారం ఉదయం 10 గంటల సమయానికి తగ్గుముఖం పట్టింది. జూలై 3న బంగారం ధరలో పెరుగుదల కనిపించింది. అయితే, ఈరోజు బంగారం ధర మునుపటి రోజుతో పోలిస్తే భారీగా తగ్గింది. గుడ్ రిటర్న్స్ ప్రకారం.. ఈరోజు ఉదయం వరకు బంగారం ధర రూ.600 తగ్గింది. దీనితో, ఈరోజు దేశవ్యాప్తంగా 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ.98,730 వద్ద కొనసాగుతుండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాములకు రూ.90,500 వద్ద కొనసాగుతోంది. ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ.98,880కి కొనుగోలు చేయవచ్చు. ఇది రూ.600 తగ్గింది. 22 క్యారెట్ల బంగారం ధర రూ.90,650కి చేరుకోగా, 18 క్యారెట్ల బంగారం 74,170కి చేరుకుంది. ముంబైలో 24 క్యారెట్ల బంగారం (10 గ్రాములకు) ధర రూ.98,730. 22 క్యారెట్ల బంగారం ధర రూ.90,500, 18 క్యారెట్ల బంగారం రూ.74,050కి కొనుగోలు చేయవచ్చు. ఇక హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం (10 గ్రాములకు) ధర రూ.98,730 ఉండగా. 22 క్యారెట్ల బంగారం ధర రూ.90,500, 18 క్యారెట్ల బంగారం రూ.74,050కి కొనుగోలు చేయవచ్చు. ఇక వెండి విషయానికొస్తే కిలో వెండిపై వెయ్యి రూపాయల వరకు తగ్గుముఖం పట్టి ప్రస్తుతం కిలో వెండి ధర 1 లక్షా 10 వేల రూపాయల వద్ద కొనసాగుతోంది. ఇక చెన్నై, హైదరాబాద్, కేరళ రాష్ట్రాల్లో కిలో వెండి ధర ఎక్కువగానే ఉంది. ప్రస్తుతం 1 లక్షా 20 వేల వరకు ఉంది.

## ఈ బ్యాంకు కస్టమర్లకు బిగ్ రిలీఫ్..

### మినిమమ్ బ్యాలెన్స్ ఛార్జీల ఎత్తివేత

సేవింగ్స్ ఖాతాల్లో కనీస బ్యాలెన్స్ నిర్వహణ ఛార్జీలను పూర్తిగా ఎత్తివేస్తున్నట్లు బ్యాంక్ ప్రకటించింది. సేవింగ్స్ అకౌంట్లో మినిమమ్ బ్యాలెన్స్ ఉండాలన్న నిబంధనలను ఎత్తివేస్తున్నట్లు




స్పష్టం చేసింది. ఈ నియమం ఈనెల అంటే జూలై 7 నుంచి అమల్లోకి రానున్నట్లు తెలిపింది.. బ్యాంకు అకౌంట్లో మినిమమ్ బ్యాలెన్స్ లేకుండా ఛార్జీల బాదుడు ఉంటుందన్న విషయం అందరికి తెలిసిందే.

కొన్ని బ్యాంకులు కనీస బ్యాలెన్స్ ఛార్జీలు ఎత్తివేసినా చాలా బ్యాంకులు ఈ విధానం కొనసాగిస్తూనే ఉన్నాయి. దేశీయంగా బ్యాంకింగ్ సేవలు అందిస్తున్న ప్రభుత్వ రంగ బ్యాంకులు వరుసగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నాయి. దేశంలోని రెండో అతిపెద్ద బ్యాంకుగా పేరుగాంచిన పంజాబ్ నేషనల్ బ్యాంక్ ప్రకటన చేసిన మరుసటి రోజునే మరో ప్రభుత్వ బ్యాంక్ అలాంటి కీలక ప్రకటన చేసింది.

సేవింగ్స్ ఖాతాల్లో కనీస బ్యాలెన్స్ నిర్వహణ ఛార్జీలను పూర్తిగా ఎత్తివేస్తున్నట్లు ఇండియన్ బ్యాంక్ ప్రకటించింది. సేవింగ్స్ అకౌంట్లో మినిమమ్ బ్యాలెన్స్ ఉండాలన్న నిబంధనలను ఎత్తివేస్తున్నట్లు స్పష్టం చేసింది. ఈ నియమం ఈనెల అంటే జూలై 7 నుంచి అమల్లోకి రానున్నట్లు తెలిపింది.

## టీవీఎస్ నుంచి మరో ఎలక్ట్రిక్ స్కూటర్..

ఇప్పటికే ఐక్యూబ్ మాడల్ 6 లక్షల యూనిట్లకు పైగా అమ్ముడయ్యాయి. ఈ కొత్త వేరియంట్ ప్రతిరోజు ప్రయాణించడానికి అనుకూలంగా రూపొందించింది కంపెనీ. డ్యూయల్ టోన్ కలర్స్, బ్యాక్‌రెస్ట్, బ్యాటరీ కెపాసిటీని అప్‌గ్రేడ్ చేసి ఈ మాడల్‌ను మార్కెట్లోకి తీసుకువచ్చారు.. ప్రస్తుతం పెట్రోల్, డీజిల్ ధరలు భారీగా ఉన్న నేపథ్యంలో చాలా మంది ఎలక్ట్రిక్ వాహనాల వైపు మొగ్గు చూపుతున్నారు. ప్రస్తుతం ఆటోమొబైల్ రంగంలో సరికొత్త ఎలక్ట్రిక్ కార్లు, స్కూటర్లు వస్తున్నాయి. కంపెనీలు కూడా తక్కువ ధరల్లో వాహనాలను అందుబాటులోకి తీసుకువస్తున్నాయి. ఇప్పటికే కార్లు, స్కూటర్లు రాగా, మరిన్ని ఎలక్ట్రిక్ స్కూటర్లు మార్కెట్లో విడుదలవుతున్నాయి. పోటీపోటీగా కంపెనీలు అత్యధునిక ఫీచర్స్‌ను జోడిస్తూ ఎలక్ట్రిక్ వాహనాలను తీసుకువస్తున్నాయి. ఇక ప్రముఖ వాహన సంస్థ టీవీఎస్ మోటర్



మార్కెట్లోకి సరికొత్త ఐక్యూబ్ ఈ-స్కూటర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. టీవీఎస్ ఐక్యూబ్ సిరీస్‌కు మరో కొత్త వేరియంట్‌ను జోడించింది. మెరుగైన ఫీచర్స్‌తో తీర్చిదిద్దిన ఈ మాడల్ ధరను రూ.1.03 లక్షలుగా నిర్ణయించింది. హిల్ హోల్డ్ అసిస్ట్, 3.1 కిలోవాట్ల బ్యాటరీ కలిగిన ఈ మాడల్ సింగిల్ చార్జింగ్‌తో 123 కిలోమీటర్ల మైలేజీ ఇవ్వనుంది.కాగా, ఇప్పటికే ఐక్యూబ్ మాడల్ 6 లక్షల యూనిట్లకు పైగా అమ్ముడయ్యాయి. ఈ కొత్త వేరియంట్ ప్రతిరోజు ప్రయాణించడానికి అనుకూలంగా రూపొందించింది కంపెనీ. డ్యూయల్ టోన్ కలర్స్, బ్యాక్‌రెస్ట్, బ్యాటరీ కెపాసిటీని అప్‌గ్రేడ్ చేసి ఈ మాడల్‌ను అభివృద్ధి చేసినట్టు కంపెనీ వర్గాలు వెల్లడించాయి.

# జాతీయం – అంతర్జాతీయం

## ప్రజాగ్రహానికి తలవంచిన ఢిల్లీ సర్కార్



న్యూఢిల్లీ: ప్రజల నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తం కావడంతో ఢిల్లీ సర్కార్ వెనక్కితగ్గింది. పజాభిప్రాయానికి తలవంచింది. 15 సంవత్సరాల కన్నా ఎక్కువ కాలం నుంచి ఉన్న పెట్రోల్ వాహనాలు, పది సంవత్సరాలకన్నా ఎక్కువ వాడకంలో ఉన్న పాత డీజిల్ వాహనాలకు ఇంధనాన్ని నిరాకరించే వివాదాస్పద ఉత్తర్వులను ఢిల్లీ సర్కార్ నిలిపివేసింది. పలు సాంకేతిక సమస్యల వల్ల పాత వాహనాలకు ఇంధన నిషేధం కష్టసాధ్యమని డిల్లీ పర్యావరమ శాఖమంత్రి మంజిందర్ సింగ్ సిర్సా మీడియాకు తెలిపారు. తమ వాహనాలను ఎంతో ప్రేమతో చూసుకునే వ్యక్తులకు కష్టం కలిగించే బదులు, సరిగా నిర్వహించని వాహనాలను స్వాధీనం చేసుకునే ఓ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జీవితాంతం, లేదా ఎండ్ ఆఫ్ లైఫ్ విధానానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున ప్రజాగ్రహం పెల్లుబికింది. దేశ రాజధానిలో పెరిగిపోతున్న వాహన కాలుష్యాన్ని అరికట్టే ఉద్దేశంతో జూలై 1 నుంచి కమిషన్ ఆఫ్ ఎయిర్ క్వాలిటీ మేనేజిమెంట్ ఆర్డర్. (సిఎక్యూఎం) అమలులోకి వచ్చింది. ఢిల్లీలో ముఖ్యంగా శీతాకాలంలో విపరీతమైన,విషపూరితమైన పొగమంచు వల్ల నానా ఇక్కట్లు పడుతున్నారు. అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. మిగతా సంవత్సరం అంతా కూడా నాణ్యత లేని గాలి వల్ల బాధపడుతున్నారు. ఢిల్లీలో అత్యధిక కాలుష్యాన్నివెదజల్లు తున్న వాహనాలు 62 లక్షలకు పైగా ఉన్నాయి. వాటిలో కార్లు, ద్విచక్రవాహనాలు, ట్రక్కులు, పాతకాలపు ఆటో మొబైల్స్ ఉన్నాయి. సిఎక్యూఎం అమలులోకి రావడంతో ఆ వాహనాలన్నింటి పై ప్రభావం పడింది. 50 శాతం కాలుష్యానికి కారణం ఈ వాహనాలే అని డేటా చెబుతోంది.

## ప్రధాని మోడీకి ఘనా అత్యున్నత పౌర పురస్కారం



భారత ప్రధాని మోడీకి ఘనా దేశపు అత్యున్నత పౌర పురస్కారం అందించారు. ఘనా దేశపు నక్షత్ర స్థాయి గౌరవ హెూదాను ప్రధాని మోడీ విశిష్ట రాజనీతిజ్ఞత , ప్రపంచ స్థాయిలో ఆయన నాయకత్వానికి ఉన్న గుర్తింపు క్రమంలో ఈ పురస్కారం ఇస్తున్నట్లు ప్రకటించారు. ప్రెసిడెంట్ నుంచి ఆయన ఈ గౌరవం స్వీకరించారు. ఈ గౌరవం తనకు సవినయపూర్వక గర్వకారణం అని, దీనిని స్వీకరిస్తున్నానని మోడీ తెలిపారు. 140 కోట్ల మంది భారతీయుల తరపున ఈ స్టార్ అవార్డును అందుకుంటున్నట్లు తెలిపారు. ఇరుదేశాల యువత ఉజ్వల భవితకు వారి ఆకాంక్షలకు దీనిని అంకితం చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ గౌరవంతో తన బాధ్యత పెరిగిందన్నారు. మరింత బలోపేత ఇండియా ఘనా బంధం కోసం అంకిత భావంతో ముందుకు సాగుతానని వెల్లడించారు. ఘనా ప్రజానీకానికి, వారి ఆదరణకు, ఇక్కడి ప్రభుత్వానికి తన కృతజ్ఞతలు అని చెప్పారు. ఘనా విశిష్ట పురస్కారం ఇంతకు ముందు క్వీన్ ఎలిజబెత్, నెల్సన్ మండేలా, కోఫీ అన్నన్ , కింగ్ ఛార్లెస్ 3 వంటి వారికి దక్కింది.

## మహారాష్ట్రలో అన్నదాతల మృత్యుఘోష పట్టించుకోని డబుల్ ఇంజిన్ సర్కార్

ముంబై: కేంద్రంలోనూ, రాష్ట్రాల లోనూ డబుల్ ఇంజిన్ సర్కార్ అధికారంలో ఉంటే అభివృద్ధి పరుగులు పెడుతుందని బీజేపీ నేతలు చెప్పుకుంటారు. అభివృద్ధి మాట ఏమో కానీ మహారాష్ట్రలో మాత్రం బీజేపీ నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వ ఏలుబడిలో అన్నదాతల ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయి. ఈ సంవత్సరం తొలి మూడు నెలల వ్యవధిలోనే 767 మంది రైతులు బలవన్మరణానికి పాల్పడ్డారు. ఇది ప్రతిపక్షాల ఆరోపణ కాదు.. సాక్షాత్తూ రాష్ట్ర సహాయ, పునరావాస శాఖ మంత్రి మకరంద్ పాటిల్ శాసనమండలికి ఇచ్చిన లిఖితపూర్వక సమాధానం. రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయంటూ ప్రతిపక్ష సభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేయడంతో మంత్రి ఈ విషయాన్ని తెలియజేశారు. 'జనవరి–మార్చి నెలల మధ్య 767 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. వీరిలో 373 రైతు కుటుంబాలకు నష్టపరిహారం ప్రకటించాం. 200 కుటుంబాలకు అది వర్తించదు. 194 కేసులు పెండింగులో ఉన్నాయి' అని ఆయన వివరించారు. ఇప్పటి వరకూ 327 రైతు కుటుంబాలకు నష్టపరిహారాన్ని అందజేయడం జరిగిందని మంత్రి తెలియజేశారు. ఆత్మహత్య చేసుకున్న ప్రతి రైతు కుటుంబానికీ ప్రస్తుతం లక్ష రూపాయల చొప్పున పరిహారాన్ని ఇస్తున్నామని ఆయన చెప్పారు. ప్రభుత్వ అధికారిక డేటా ప్రకారం 2023లో 2,851 మంది, 2024లో 2,635 మంది అన్నదాతలు ఆత్మహత్య చేసుకున్నారు. రైతుల ఆత్మహత్యలకు ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని ఆరోపిస్తూ ప్రతిపక్ష సభ్యులు బుధవారం శాసనమండలి నుండి వాకౌట్ చేశారు. ప్రభుత్వ సంస్థలు సోయాబీన్ రైతుల నుండి పంటను సేకరించినప్పటికీ వారికి చెల్లింపులు జరపడం లేదని ఆరోపించారు. మహారాష్ట్రలో ప్రతిరోజూ రైతులు బలవన్మరణానికి పాల్పడుతూనే ఉన్నప్పటికీ బీజేపీ ప్రభుత్వం మృత్యుఘోషను వినిపించుకోవడం లేదు. 2015–2019 మధ్యకాలంలో రాష్ట్రంలో 12,600 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని గణాంకాలు చెబుతున్నాయి.

## బీహార్‌లో ఒంటరిగానే పోటీ చేస్తాం



న్యూఢిల్లీ: త్వరలో బీహార్ రాష్ట్రంలో ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆమ్ ఆద్మీ పార్టీ ఎన్నికల్లో పోటీపై సంచలన నిర్ణయం తీసుకుంది. గతంలో పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసినట్లు.. ఈ సారి బీహార్‌లో కూడా ఒంటరిగా పోటీ చేయనున్నట్లు ప్రకటించింది. పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమిలో ఉన్న ఆప్.. అసెంబ్లీ ఎన్నికలు వచ్చేసరికి వింత వైఖరిని కనబరుస్తుంది. కాగా బీహార్ అసెంబ్లీ ఎన్నికలు 2025 అక్టోబర్, నవంబర్‌లో నిర్వహించేందుకు ఎన్నికల అధికారులు కసరత్తు చేస్తున్నారు. మొత్తం 243 నియోజకవర్గాలకు ఎన్నికలు రెండు, మూడు దశల్లో నిర్వహించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఓటరు జాబితా సవరణ ప్రక్రియ ప్రారంభం అయింది. అయితే భారత దేశ చరిత్రలో మొదటి సారి.. ఎన్నికల సంఘం బీహార్‌లో మొబైల్ యాప్ ద్వారా ఓటింగ్ సౌకర్యాన్ని పరీక్షించనుంది. ఇటీవల జరిగిన ఉపఎన్నికల్లో గుజరాత్, పంజాబ్ ల్లో ఆ పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు.

## బ్రిటన్ ఫైటర్ జెట్ తరలింపునకు మాస్టర్ ప్లాన్..



తిరువనంతపురం: సాంకేతిక లోపంతో జూన్ 14న కేరళ తిరువనంతపురంలో ఎయిర్ పోర్టులో బ్రిటన్ కు చెందిన ఫైటర్ జెటర్ అత్యవసరంగా ల్యాండ్ అయిన విషయం తెలిసిందే. అయితే నిపుణులతో పలు పలుమార్లు ఆ ఫైటర్ జెట్ కు మరమ్మతులు చేసినా ఎటువంటి ప్రయోజనం కలుగలేదు. దీంతో అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. F-35B స్టెల్త్ ఫైటర్ జెట్ ను విడిభాగాలుగా చేసి బ్రిటన్ దేశానికి తరలించాలని అధికారులు నిర్ణయించారు. రక్షణ రంగ నిపుణుల ప్రకారం.. ఈ జెట్‌ను C-17 గ్లోబ్‌మాస్టర్ III కార్గో విమానంలో తరలించే అవకాశం ఉంది.

ఈ విమానంలోని వెడల్పు పరిమితి కారణంగా F-35 రెక్కలను విడదీయాల్సి ఉంటుంది. రెక్కలను సురక్షితంగా వేరు చేసి, జెట్‌ను కాంపాక్ట్ యూనిట్‌గా మార్చడం వల్ల మాత్రమే దానిని లోడ్ చేయడం సాధ్యమవుతుంది. దీని కోసం అనుభవజ్ఞులైన సాంకేతిక నిపుణులు ప్రత్యేకంగా పని చేస్తున్నారు. C-17 గ్లోబ్‌మాస్టర్ III కార్గో విమానం దాదాపు రెండు F-35B ఫైటర్ జెట్ లను తీసుకెళ్లే సామర్థ్యం కలిగి ఉంటుంది.

## డెలివరీ బాయ్‌లా వచ్చి లైంగికదాడి!

ముంబై: మహారాష్ట్రలోని పుణెలో అత్యంత దారుణమైన ఘటన చోటుచేసుకుంది. డెలివరీ ఏజెంట్ ముసుగులో ఓ అపార్ట్‌మెంట్‌లోకి ప్రవేశించిన ఆగంతకుడు, ఒంటరిగా ఉన్న 22 ఏళ్ల ఐటీ ఉద్యోగినిపై లైంగికదాడికి పాల్పడ్డాడు. వెళ్తూ వెళ్తూ, బాధితురాలి ఫోన్‌కు 'నేను మళ్లీ వస్తా' అని సందేశం పంపి బెదిరించడం నగరంలో కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పుణెలోని కొంధవా ప్రాంతంలో నివసిస్తున్న యువతి బుధవారం రాత్రి 7.30 గంటల సమయంలో తన ఫ్లాట్‌లో ఒంటరిగా ఉంది. ఆమె సోదరుడు బయటకు వెళ్లిన సమయం చూసి, నిందితుడు డెలివరీ ఏజెంట్‌లా అక్కడికి వచ్చాడు. ఓ బ్యాంకు పత్రం చూపిస్తూ సంతకం చేయాలని కోరాడు. బాధితురాలు పెన్ను కోసం లోపలికి వెళ్లగా, ఆమె వెనుకే ఫ్లాట్‌లోకి చొరబడిన నిందితుడు వెంటనే తలుపు గడియపెట్టి అఘాయిత్యానికి ఒడిగట్టాడు. ఈ దారుణం తర్వాత స్పృహ కోల్పోయిన బాధితురాలి ఫోన్‌తో నిందితుడు పాక్షికంగా కనిపించేలా ఒక సెల్ఫీ తీసుకున్నాడు. ఆమె ఫొటోలు తీసి, ఈ విషయం పోలీసులకు చెబితే వాటిని వైరల్ చేస్తానని హెచ్చరించాడు. దాదాపు గంట తర్వాత బాధితురాలు స్పృహలోకి వచ్చి, వెంటనే బంధువులకు సమాచారం అందించింది. వారి సహాయంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఘటనా స్థలాన్ని గురువారం పరిశీలించిన పుణె పోలీస్ కమిషనర్ అమితేశ్ కుమార్, నిందితుడిని పట్టుకునేందుకు 12 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బాధితురాలి ఫోన్‌లో లభించిన సెల్ఫీ ఆధారంగా పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.

## ట్రంప్‌కు భారీ రాజకీయ విజయం..



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన రెండోసారి పదవీకాలంలో కీలకమైన రాజకీయ విజయాన్ని అందుకున్నారు. అమెరికా స్వాతంత్ర్య దినోత్సవానికి ఒక రోజు ముందు, ఆయన ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న పన్నులు, వ్యయాల బిల్లుకు కాంగ్రెస్‌లో స్వల్ప మెజారిటీతో ఆమోదం లభించింది. గురువారం జరిగిన ఉత్కంఠభరిత ఓటింగ్‌లో ఈ 'బిగ్ బిల్లు'కు అనుకూలంగా 218 ఓట్లు, వ్యతిరేకంగా 214 ఓట్లు పడ్డాయి. దీంతో ట్రంప్ తన అజెండాను ముందుకు తీసుకెళ్లేందుకు మార్గం సుగమమైంది. ఈ విజయంపై ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్' లో స్పందిస్తూ, "ఇది అత్యంత ప్రభావవంతమైన బిల్లుల్లో ఒకటి. ప్రపంచంలోనే అమెరికా ఇప్పుడు హాటెస్ట్ దేశం" అని వ్యాఖ్యానించారు. ఈ బిల్లుపై శుక్రవారం సాయంత్రం 5 గంటలకు అధ్యక్షుడు సంతకం చేస్తారని ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లెవిట్ తెలిపారు. ఈ బిల్లు ద్వారా ట్రంప్ తన ఎన్నికల వాగ్దానాలను నెరవేర్చుకోనున్నారు. సైనిక వ్యయాన్ని పెంచడం, వలసదారులను వెనక్కి పంపే కార్యక్రమానికి నిధులు సమకూర్చడం, పన్నుల ఉపశమనాన్ని పొడిగించేందుకు 4.5 ట్రిలియన్ డాలర్లు కేటాయించడం వంటివి ఇందులో ప్రధానాంశాలు. అయితే, ఈ బిల్లు వల్ల దేశ జాతీయ అప్పు మరో 3.4 ట్రిలియన్ డాలర్లు పెరుగుతుందని అంచనా. అదే సమయంలో పేదల కోసం ఉద్దేశించిన ఫుడ్ అసిస్టెన్స్ కార్యక్రమం, మెడికేడ్ ఆరోగ్య బీమా పథకాలకు భారీగా కోతలు విధించనున్నారు. దీనివల్ల సుమారు 17 మిలియన్ల మంది బీమా కవరేజీని కోల్పోవచ్చని నిపుణులు భావిస్తున్నారు.

## సందిగ్ధంలో మధ్యంతర వాణిజ్య ఒప్పందం?

భారత్, అమెరికా మధ్య జరుగుతున్న వాణిజ్య చర్చలు తుది దశకు చేరుకున్నాయి. 48 గంటల్లో 'మధ్యంతర' ఒప్పందం కుదరవచ్చని విశ్వసనీయ సమాచారం. అయితే వ్యవసాయం, డెయిరీ రంగాలలోకి అమెరికా ఉత్పత్తులను పూర్తి స్థాయిలో అనుమతించే విషయంపై భారత్ అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. అదే సమయంలో వస్త్రాలు, రత్నాలు–ఆభరణాలు, తోలు వస్తువులు, ప్లాస్టిక్ వస్తువులు, రసాయనాలు సహా కార్మికులతో ముడిపడిన భారతీయ పరిశ్రమలకు అమెరికా మార్కెట్‌లో మరింత ప్రవేశం కల్పించాలని కోరుతోంది

. ప్రతీకార సుంకాల విధింపునకు ఇచ్చిన 90 రోజుల విరామ సమయం శనివారంతో ముగుస్తుండడంతో ఈ లోగానే ఏదో ఒక ఒప్పందం కుదుర్చుకోవాలని భారత్ భావిస్తోంది. వాణిజ్య ఒప్పందం విషయంలో బేరసారాలు జరుగుతుండడంతో చిక్కుముడులు ఎదురవుతున్నాయి. ప్రత్యేక కార్యదర్శి రాజేష్ అగర్వాల్ నేతృత్వంలోని భారత ప్రతినిధి బృందం వాషింగ్టన్‌లో మకాం వేసి సంప్రదింపులు కొనసాగిస్తున్నది. భారత వ్యవసాయ రంగంలోకి అమెరికా ఉత్పత్తులను విస్తృత స్థాయిలో అనుమతించాలని ట్రంప్ ప్రభుత్వం డిమాండ్ చేస్తున్నది. అయితే అమెరికాలో జన్యుపరంగా అభివృద్ధి చేసి పండిస్తున్న మొక్కజొన్న, సోయాబీన్, బియ్యం, గోధుమలపై సుంకాలు తగ్గించేందుకు భారత్ ససేమిరా అంటోంది. మన దేశంలో పాడి పరిశ్రమ రంగంలో ఎనిమిది కోట్ల మందికి పైగా ఉపాధి పొందుతున్నారు. కోట్లాది మందికి జీవనభృతి కల్పిస్తున్న ఈ రంగంలోకి అమెరికాను అనుమతించడంపై కూడా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నది. రాజకీయంగా సున్నితమైన అంశం కావడంతో విదేశీ ఉత్పత్తులకు విస్తృత ప్రవేశం కల్పిస్తే మరోసారి రైతుల ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందని కేంద్ర ప్రభుత్వం ఆందోళన చెందుతున్నది. అమెరికాలో వ్యవసాయ రంగానికి భారీ సబ్సిడీలు అందుతున్నాయి.

## మహోద్యమంగా సార్వత్రిక సమ్మె



ఘజియాబాద్: దేశవ్యాప్తంగా ఈ నెల 9న చేపట్టబోయే సార్వత్రిక సమ్మె మహోద్యమంగా నిర్వహించాలని శ్రమజీవులకు భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ప్రధానకార్యదర్శి ఎంఎ బేబీ పిలుపునిచ్చారు. కార్మిక, కర్షక పోరాటాల చరిత్రలో 2025 జులై 9 నిలిచేలా సమ్మెను దిగ్విజయం చేయాలని ఆయన కోరారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, వివిధ రాష్ట్రాల్లోని బీజేపీ, దాని భాగస్వామ్యపక్షాల ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, కార్మిక, కర్షక హక్కుల అణచివేత చర్యలను ప్రతిఘటించాలని పిలుపునిస్తూ కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు ఐక్యంగా సార్వత్రిక సమ్మెకు సన్నద్ధత అవుతున్న తరుణంలో వారికి సంఘీభావంగా వామపక్షాలు వివిధ రూపాల్లో సమ్మె ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లోని ఒక పారిశ్రామిక వాడలో నిర్వహించిన ఫ్యాక్టరీ గేటు మీటింగ్‌లో సీపీఐ(ఎం) ప్రధానకార్యదర్శి ఎంఎ బేబీ పాల్గొన్నారు. అనంతరం సిపిఎం ఘజియాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక నాయకులు బ్రిజేష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సభకు పరిసర ప్రాంతాల నుంచి మహిళా కార్మికులు సైతం పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఎంఎ బేబీతో పాటు పొలిట్‌బ్యూరో సభ్యులు అరుణ్ కుమార్, ఢిల్లీ రాష్ట్ర కార్యదర్శి అనురాగ్ సక్సేనా తదితరులు ప్రసంగించారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లు అమల్లోకి వస్తే దేశంలోని కార్మికవర్గం మొత్తం బానిసత్వంలో కూరుకుపోతుందని ఎంఎ బేబీ ఆందోళన వ్యక్తం చేశారు. మోడీ సర్కార్ అండదండలతో క్రోనీ కేపటలిస్టులు శ్రమదోపిడీని మరింత తీవ్రతరం చేస్తారని తెలిపారు. రోజుకు 8 గంటలు మాత్రమే పనిచేస్తామంటూ దానిని ఒక హక్కుగా ప్రపంచ ప్రజలకు అందించిన చికాగో కార్మికుల ప్రాణత్యాగాలను ఈ సందర్భంగా బేబీ గుర్తు చేశారు. అలాగే శ్రామిక వర్గం పోరాటాలకు మద్దతుగా తన కళను అంకింతం చేసి వీధి నాటకాన్ని ప్రదర్శిస్తూనే పాలకుల తూటాలకు బలైపోయిన ప్రజా కళాకారుడు సఫ్దర్ హష్మీ, నాటి ఘటనలోనే మరణించిన కార్మిక నేత రామ్ బహదూర్ త్యాగాలను ఆయన స్మరించుకున్నారు.

## సంపన్నులకు వరాలు సామాన్యులకు వాతలు !

ప్రధానంగా పన్నుల్లో కోతలు, సామాజిక వ్యయంలో కుదింపులకు ఉద్దేశించిన బిగ్ బ్యూటిఫుల్ బిల్‌ను అమెరికా సెనెట్ బుధవారం స్వల్ప మెజారిటీ 51–50ఓట్ల తేడాతో ఆమోదించింది. ప్రధానంగా సంపన్నులైన అమెరికన్లకు లబ్ది చేకూర్చే ఈ బిల్లుపై ఓటింగ్ సమయంలో టై కావడంతో ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్ తన ఓటుతో ఆ బిల్లును గట్టెక్కించారు. 975 బిలియన్ల డాలర్ల మేరకు వుండే పన్ను రిలీఫ్‌ను కేవలం ఒక్క శాతం మంది కుబేరులు అనుభవించనున్నారు. అదే సమయంలో 0.2శాతం మంది సంపన్నులు 211 బిలియన్ల డాలర్లను అందుకోనున్నారు.

మరోవైపు ఖర్చులను తగ్గించేందుకు ఈ బిల్లు మెడికెయిడ్, అఫర్డబుల్ కేర్ యాక్ట్ వంటి సామాజిక కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున కోతలు విధించాలని కోరుతోంది. దీనివల్ల కోటీ 60లక్షల మందికి పైగా ప్రజలకు ఆరోగ్య బీమా లేకుండా పోతుంది. ఈ పరిస్థితి ప్రతి ఏటా 50వేలకు పైగా నివారించదగ్గ మరణాలకు దారి తీస్తుందని ఒక అధ్యయనంలోకూడా వెల్లడైంది. ఇప్పటికే సామాన్యులు ట్రంప్ ప్రభుత్వం తీసుకువచ్చిన పరస్పర సుంకాల భారాన్ని మోస్తున్నారు. అమెరికన్ వర్కర్లను పరిరక్షించడం, సక్రమ వాణిజ్యం అన్న నినాదాలతో ఈ సుంకాల యుద్ధాన్ని ట్రంప్ మొదలు పెట్టినా వాస్తవానికి దిగుమతుల ధరలు పెరగడానికి మాత్రమే దారి తీసింది. సంపన్నులకు పన్నుల్లో కోతలు విధించడం, సామాన్యులకు సంక్షేమ కార్యక్రమాలను కుదించడం ద్వారా ఈ బిగ్ బ్యూటిఫుల్ బిల్ అమెరికాలో ఆదాయ అసమానతలను మరింత అధ్వాన్నం చేస్తుందని, సామాజిక ఉద్రిక్తతలను పెచ్చరిల్లేలా చేస్తుందని విమర్శకులు పేర్కొంటున్నారు.

## సుప్రీం వద్దన్నా 8,350 ఎన్నికల బాండ్ల ముద్రణ

న్యూఢిల్లీ : ఎన్నికల బాండ్ల జారీ రాజ్యాంగ విరుద్ధమంటూ సుప్రీంకోర్టు తీర్పు చెప్పిన తర్వాత కూడా వాటి ముద్రణ కొనసాగింది. ఎన్నికల బాండ్ల ముద్రణను నిలిపివేయాలంటూ 2024 ఏప్రిల్‌లో కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఎస్‌బీఐని ఆదేశించింది. సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన 12 రోజుల తర్వాత ఈ ఆదేశాలు జారీ అయ్యాయి. అయినప్పటికీ ఒక్కొక్కటీ కోటి రూపాయల విలువ కలిగిన 8,350 బాండ్లను ముద్రించారు. ఇందుకు రూ.3.72 లక్షలు ఖర్చు చేశారు. సమాచార హక్కు చట్టం కింద రిటైర్డ్ నౌకాదళ అధికారి లోకేష్ బత్రా అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఈ విషయం వెలుగు చూసింది. అయితే ముద్రించిన బాండ్లను విక్రయించలేదు. ఎన్నికల బాండ్ల పథకం చెల్లుబాటును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు 2023 నవంబర్ 2న తీర్పును రిజర్వ్ చేసింది. అయినా 2024 జనవరి 12న ఒక్కొక్కటీ కోటి రూపాయల విలువ కలిగిన పదివేల బాండ్ల ముద్రణకు నాసిక్‌లోని ఇండియన్ సెక్యూరిటీ ప్రెస్‌కు ఆర్డర్ ఇచ్చేందుకు ఎస్‌బీఐకి ఆర్థిక శాఖ అనుమతి ఇచ్చింది. దానికి ఆరు రోజుల ముందు ఎన్నికల బాండ్ల ముద్రణకు ఆర్థిక వ్యవహారాల విభాగాన్ని ఎస్‌బీఐ అనుమతి కోరింది. లోక్‌సభకు, వివిధ రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు జరగాల్సి ఉన్నందున ఎన్నికల బాండ్ల కోసం డిమాండ్ పెరుగుతుందని ఎస్‌బీఐ అంచనా వేసింది. అందుకే బాండ్ల ముద్రణకు అనుమతించాలని కోరింది. జనవరి 12న ఆర్థిక వ్యవహారాల విభాగం నుండి అనుమతి రాగానే అదే రోజు ఎన్నికల బాండ్ల ముద్రణకు ఇండియన్ సెక్యూరిటీ ప్రెస్‌కు ఎస్‌బీఐ ఆర్డర్ ఇచ్చింది.

# చక్కని ఆరోగ్యం

## ఫుడ్‌ను ఇలా తింటున్నారా..బాడీ షెడ్డుకే..



మనం దాదాపు ప్రతిరోజూ ఉపయోగించే సాధారణ ఆహార ప్యాకేజింగ్ నుంచి సూక్ష్మ, నానోప్లాస్టిక్‌లు మన శరీరంలోకి ప్రవేశిస్తున్నాయని ఇటీవలి అధ్యయనంలో తేలింది. ప్లాస్టిక్ సీసాలు, ప్లాస్టిక్ చాపింగ్ బోర్డులు, ప్లాస్టిక్ మూతలు ఉన్న గాజు సీసాలు, ప్లాస్టిక్ టీ బ్యాగులు మన ఆహారం, పానీయాలలోకి మైక్రోప్లాస్టిక్‌లను విడుదల చేస్తున్నాయి. మైక్రోవేవ్ చేయగల ప్లాస్టిక్ కంటైనర్లలో ఆహారాన్ని వేడి చేయడం కూడా మైక్రోప్లాస్టిక్ కాలుష్యానికి దారితీస్తుంది. పదేపదే ఉపయోగించడం, వేడికి గురికావడం మైక్రోప్లాస్టిక్ షెడ్డింగ్ పెరుగుదల వెనుక ఉన్న కొన్ని ప్రధాన కారకాలు. ప్లాస్టిక్‌లలో ప్యాక్ చేయబడిన ఆహార పదార్థాలు సూక్ష్మ, నానోప్లాస్టిక్‌లతో ఎలా కలుషితమవుతుందో స్విట్జర్లాండ్‌లోని లాభాపేక్షలేని ఫుడ్ ప్యాకేజింగ్ ఫోరమ్‌కు చెందిన జీవశాస్త్రవేత్త లిసా జిమ్మెర్‌మాన్ వెల్లడించారు. ఆహార ప్యాకేజింగ్ వాస్తవానికి ఆహారంలో కలిసే సూక్ష్మ, నానోప్లాస్టిక్‌లకు ప్రత్యక్ష మూలం అనే తెలిపారు. ప్లాస్టిక్ బాటిల్ క్యాప్ ఓపెన్ చేసిన ప్రతిసారి మైక్రోప్లాస్టిక్‌ల సంఖ్య పెరుగుతుందని పరిశోధనలో వెల్లడైంది. ఇది ఎక్కువగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ద్వారా జరుగుతుందని శాస్త్రవేత్తలు వెల్లడించారు. ఈ ప్లాస్టిక్ కూల్ డ్రింక్స్, నీళ్లు ప్యాక్ చేయబడిన బాటిల్స్ కోసం ఎక్కువగా వాడుతున్నారు. అందుకే ఈ బాటిల్స్ వాడిన వెంటనే నలిపి పారవేయండి.అధ్యయనం ప్రకారం, పరిశోధకులు బీరు, డబ్బా చేపలు, బియ్యం, మినరల్ వాటర్, టీ బ్యాగులు, టేబుల్ సాల్ట్‌లు, టేక్-అవుట్ ఫుడ్స్, శీతల పానీయాల వంటి ఆహార, పానీయాల ఉత్పత్తులలో సూక్ష్మ, నానోప్లాస్టిక్‌లను కనుగొన్నారు. ఇటీవలి శాస్త్రీయ ఆధారాలు ఆహార సంబంధ వస్తువులుమిల్లీమీటర్ నుండి నానోమీటర్ పరిధిలో చిన్న ప్లాస్టిక్ కణాలను విడుదల చేస్తాయని సూచిస్తున్నాయి, వీటిని మైక్రో, నానోప్లాస్టిక్స్ అని పిలుస్తారు. వీటివల్ల భవిష్యత్తులో సమస్యలు వస్తాయని అంటున్నారు. మైక్రోప్లాస్టిక్ వినియోగం వల్ల జీర్ణవ్యవస్థలో వాపు, జీవక్రియ మార్పులు, అవయవ నష్టం వంటి ఆరోగ్య ప్రమాదాలు సంభవిస్తాయి. మైక్రోప్లాస్టిక్‌కు గురికావడాన్ని తగ్గించడానికి, ఆహారాన్ని నిల్వ చేయడానికి, వేడి చేయడానికి గాజు లేదా సిరామిక్ కంటైనర్‌లను ఉపయోగించడం, తక్కువ ప్రాసెస్ చేసిన ఆహారాన్ని తినడం, పండ్లు. కూరగాయలను పూర్తిగా కడగడం వంటివి అలవరచుకోవాలి.

## బ్యాక్ పెయిన్ గుట్టు తెలిసిపోయింది.. వీటిలో మీరు చేస్తున్న పొరపాటు ఏది?



బ్యాక్ పెయిన్ అనేది చాలా సాధారణ సమస్య. ఈ మధ్యకాలంలో వయసుతో సంబంధం లేకుండా ఈ సమసస్య వేధిస్తోంది. చాలా మంది జీవితంలో కనీసం ఒకసారైనా ఈ సమస్యను ఎదుర్కొంటారు. ఇది తేలికపాటి నొప్పి నుండి తీవ్రమైన, రోజువారీ కార్యకలాపాలను అడ్డుకునే నొప్పి వరకు ఉండవచ్చు. బ్యాక్ పెయిన్ రావడానికి అనేక కారణాలు ఉంటాయి. ఈ విషయాలు తెలుసుకుని జాగ్రత్తపడటం మంచిది. కండరాల బెణుకులు, ఓవర్ స్ట్రెచింగ్ వంటివి నడుము నొప్పికి అత్యంత సాధారణ కారణం. భారీ వస్తువులను తప్పుగా ఎత్తడం, అకస్మాత్తుగా వంగడం లేదా నడుమును మెలికలు తిప్పడం, లేదా అవసరానికి మించి శ్రమ పడటం వల్ల నడుములోని కండరాలు లేదా లిగమెంట్లు (ఎముకలను కలిపే కణజాలాలు) సాగవచ్చు లేదా బెణకవచ్చు. ఇది నొప్పికి దారి తీస్తుంది. సరికాని భంగిమ : ఎక్కువసేపు వంగి కూర్చోవడం (ఉదాహరణకు, కంప్యూటర్ ముందు), సరిగా నిలబడకపోవడం, లేదా నిద్రపోయేటప్పుడు సరైన భంగిమ లేకపోవడం వల్ల వెన్నెముకపై అదనపు ఒత్తిడి పడి నొప్పి వస్తుంది. డిస్క్ సమస్యలు : వెన్నెముక ఎముకల (వెన్నుపూసలు) మధ్య కుషన్లుగా ఉండే డిస్క్‌లు బయటకు జారడం (బుల్జింగ్) లేదా పూర్తిగా చిరగడం (హెర్నియేషన్) వల్ల పక్కన ఉన్న నరాలపై ఒత్తిడి పడుతుంది. ఇది తీవ్రమైన నడుము నొప్పి, కాళ్ళలో తిమ్మిర్లు, బలహీనత లేదా జలదరింపుకు దారితీస్తుంది. సయాటికా : సయాటిక్ నరంపై ఒత్తిడి పడటం వల్ల ఈ నొప్పి వస్తుంది. సయాటిక్ నరం నడుము నుండి పిరుదులు, కాలు వెనుక భాగం గుండా పాదం వరకు వెళ్తుంది. ఈ నరంపై ఒత్తిడి పడినప్పుడు నడుము నుండి కాలు కింద వరకు తీవ్రమైన, షూటింగ్ నొప్పి వస్తుంది.ఆర్థరైటిస్ : ఆస్టియో ఆర్థరైటిస్ వంటి కీళ్ల వాపు వ్యాధులు వెన్నెముకలోని కీళ్లను ప్రభావితం చేయవచ్చు. దీనివల్ల కీళ్ల మధ్య ఉండే మృదులాస్థి (కార్టిలేజ్) అరిగిపోయి నొప్పి, దృఢత్వం వస్తాయి. కొన్నిసార్లు వెన్నెముక లోపల నరాలకు వెళ్ళే మార్గాలు ఇరుకుగా మారతాయి (స్పైనల్ స్టెనోసిస్).

బోలు ఎముకల వ్యాధి : వయసు పెరిగే కొద్దీ ఎముకలు బలహీనపడి, పెళుసుగా మారడం వల్ల (ఆస్టియోపోరోసిస్), వెన్నెముకలోని చిన్న ఎముకలు (వెన్నుపూసలు) సులభంగా పగుళ్లు (కంప్రెషన్ ఫ్రాక్చర్స్) ఏర్పడవచ్చు. ఇది తీవ్రమైన నడుము నొప్పికి దారితీస్తుంది. బరువు పెరగడం/ ఊబకాయం : అధిక బరువు, ముఖ్యంగా పొట్ట భాగంలో కొవ్వు పేరుకుపోవడం వల్ల వెన్నెముకపై అదనపు భారం పడుతుంది. ఇది నడుము కండరాలపై ఒత్తిడిని పెంచి నొప్పిని కలిగిస్తుంది. శారీరక శ్రమ లేకపోవడం : క్రమం తప్పకుండా వ్యాయామం చేయకపోవడం వల్ల నడుము, పొట్ట కండరాలు బలహీనపడతాయి. బలహీనమైన కండరాలు వెన్నెముకకు సరైన మద్దతు ఇవ్వలేవు, ఇది నొప్పికి కారణమవుతుంది. వయసు : 30 లేదా 40 సంవత్సరాల వయస్సు నుండి నడుము నొప్పి సాధారణం. వయస్సు పెరిగే కొద్దీ వెన్నెముకలోని డిస్క్‌లు క్షీణించడం, కండరాలు బలహీనపడటం వంటి సహజ మార్పులు నొప్పికి దారితీస్తాయి. మానసిక కారకాలు : ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్ వంటి మానసిక సమస్యలు నడుము కండరాలపై ఒత్తిడిని పెంచి నొప్పికి దారి తీస్తాయి లేదా నొప్పిని మరింత తీవ్రతరం చేయవచ్చు. ధూమపానం : ధూమపానం వెన్నెముకలోని డిస్క్‌లకు రక్త ప్రసరణను తగ్గించి, వాటిని బలహీనపరుస్తుంది. ఇది డిస్క్ సమస్యలు, నొప్పి వచ్చే ప్రమాదాన్ని పెంచుతుంది.

## టమోటా తింటున్నారా..?

### గుండెపోటు, క్యాన్సర్ రోగాలన్నీ పరార్..!



టమోటా సోలనేసి కుటుంబానికి చెందిన మొక్క. ఇది ప్రతి ఇంటి వంటింట్లో తప్పక ఉండే కూరగాయ. టమాట లేకుండా వంట సాధ్యం కాదు. అందుకే దీనిని ఎంత ధరైనా చెల్లించి ప్రతి వంటకంలో ఉపయోగిస్తుంటారు. ఇది వంటకాలకు ప్రత్యేక రుచిని ఇస్తుంది. వంటకం రుచిని పెంచుతుంది. అంతే కాదు ఆరోగ్యానికి. టమోటా.. ఈ పేరు వినని వారు దాదాపు ఉండరంటే అతిశయోక్తి కాదేమో! టమోటా సోలనేసి కుటుంబానికి చెందిన మొక్క. ఇది ప్రతి ఇంటి వంటింట్లో తప్పక ఉండే కూరగాయ. టమాట లేకుండా వంట సాధ్యం కాదు. అందుకే దీనిని ఎంత ధరైనా చెల్లించి ప్రతి వంటకంలో ఉపయోగిస్తుంటారు. ఇది వంటకాలకు ప్రత్యేక రుచిని ఇస్తుంది. వంటకం రుచిని పెంచుతుంది. అంతే కాదు ఆరోగ్యానికి కూడా మంచిది. కాబట్టి దీన్ని క్రమం తప్పకుండా తినడం వల్ల బోలెడన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. టమోటాలలో లైకోపీన్ అనే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ ఉంటుంది. ఇది గుండె ఆరోగ్యానికి చాలా మంచిది. అంతే కాదు గుండెకు హాని కలిగించే చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. అదనంగా అంతేకాకుండా టమాటాలో ఉండే పొటాషియం కంటెంట్ రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. టమోటాలలో విటమిన్ ఎ తో పాటు లుటిన్, బీటా-కెరోటిన్, జియాక్సంతిన్ వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి కంటి చూపును మెరుగుపరుస్తాయి. వయస్సు సంబంధిత మాక్యులర్ క్షీణత నుంచి రక్షించడంలో సహాయపడతాయి. డిజిటల్ పరికరాలు విడుదల చేసే నీలి కాంతి నుంచి కళ్ళను రక్షించడంలో కూడా ఇవి సహాయపడతాయి.

టమోటాలలో లభించే లైకోపీన్ క్యాన్సర్ నివారణకు కూడా సహాయపడుతుంది. ఇది క్యాన్సర్ కణాల పెరుగుదలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ప్రోస్టేట్, ఊపిరితిత్తులు, కడుపు, కొలొరెక్టల్ క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గించడంలో ఇది ప్రభావవంతంగా ఉంటుందని అనేక అధ్యయనాలు చూపించాయి. టమోటాలలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. వాటిలో లైకోపీన్ కూడా ఉంటుంది. ఈ రెండూ చర్మ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఈ రెండు అంశాలు కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రేరేపిస్తాయి. ఫలితంగా ఆరోగ్యకరమైన చర్మం లభిస్తుంది. అంతే కాదు సూర్యకాంతి వల్ల కలిగే నష్టం నుంచి చర్మాన్ని రక్షించడంలో, చర్మ క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో కూడా ఇవి సహాయపడతాయి. టమోటాలలో విటమిన్ సితో పాటు యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. శరీరాన్ని ఇన్ఫెక్షన్లు, వ్యాధుల నుంచి రక్షించడంలో సహాయపడతాయి. టమోటాలలో విటమిన్ కె, కాల్షియం ఉంటాయి. ఇవి ఎముకలను బలోపేతం చేయడానికి, శరీరానికి తక్షణ శక్తిని అందించడానికి సహాయపడతాయి. ప్రతిరోజూ టమోటాలు తినడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. అంతే కాదు టమోటాలలో కేలరీలు తక్కువగా, ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. దీంతో అతిగా తినడం తగ్గుతుంది.

## వానాకాలంలో జీర్ణశక్తికి బూస్ట్ ఇచ్చే ఆహారాలు...



వానాకాలం వచ్చిందంటే దాని వెంటే అనారోగ్య సమస్యలు కూడా మొదలవుతుంటాయి. అందులోనూ పొట్టకు సంబంధించిన సమస్యలు ఇబ్బంది పెడుతుంటాయి. ఇక ఆషాఢమాసంలో ఏం తిన్నా పొట్ట జీర్ణం చేసుకోవడం కష్టంగా ఉంటుందని పెద్దవాళు కూడా చెప్తుంటారు. పొట్ట నొప్పి, కడుపు ఉబ్బరం, తిన్నది సరిగా జీర్ణం కాకపోవడం వల్ల వచ్చే సమస్యలు ఇవన్నీ ఇబ్బంది పెడుతుంటాయి. పిల్లలు, పెద్దవాళ్ల విషయంలో మరింత అసౌకర్యాన్ని కలిగిస్తుంది. అందుకే ఫుడ్ డైట్ లో వీటిని చేర్చుకుంటే ఈ సమస్యలకు చెక్ పొట్టొచ్చు. వర్షాకాలం రాగానే వాతావరణం ఆహ్లాదకరంగా మారుతుంది. కానీ, ఈ చల్లని, తేమతో కూడిన వాతావరణం మన జీర్ణవ్యవస్థపై ప్రభావం చూపుతుంది. జీర్ణశక్తి నెమ్మదిస్తుంది. కొందరిలో తినగానే కడుపునొప్పి, అసౌకర్యం కలుగుతుంది. అంతేకాదు, ఈ సీజన్‌లో బయటి ఆహారాలు, పండ్లపై సూక్ష్మక్రిములు పెరిగే అవకాశం ఉంది. మరి ఇలాంటి సమయంలో జీర్ణక్రియను మెరుగుపరిచి, రోగనిరోధక శక్తిని పెంచే ఆహారాలు ఏవి? పసుపు: కిచెన్‌లో ఉండే ఈ పసుపు కేవలం రంగు కోసమే కాదు. ఇందులో ఉండే కర్కుమిన్ అనే పదార్థం అద్భుతమైన యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు కలిగి ఉంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరిచి, పేగుల ఆరోగ్యానికి తోడ్పడుతుంది. అల్లం: అల్లం జీర్ణశక్తిని పెంచే దివ్యౌషధం. అల్లంలోని జింజెరోల్స్, షోగాల్స్ జీర్ణ ఎంజైమ్‌లను ప్రేరేపిస్తాయి. ఆహారం త్వరగా జీర్ణమయ్యేలా చూస్తాయి. గ్యాస్, ఉబ్బరం, వికారం వంటి సమస్యలకు ఇది మంచి పరిష్కారం. వెల్లుల్లి: వెల్లుల్లికి సహజసిద్ధమైన యాంటీబయాటిక్, యాంటీఫంగల్ గుణాలు ఉన్నాయి. ఇవి పేగులలోని హానికరమైన బ్యాక్టీరియాను తొలగించి, ఆరోగ్యకరమైన బ్యాక్టీరియా వృద్ధికి సహాయపడతాయి. వాము (అజ్వైన్): వర్షాకాలంలో జీర్ణ సమస్యలకు వాము ఒక అద్భుతమైన మందు. వాములోని థైమోల్ జీర్ణ రసాల ఉత్పత్తిని పెంచుతుంది. గ్యాస్, అజీర్ణం, కడుపు ఉబ్బరాన్ని తగ్గిస్తుంది. మెంతులు: మెంతులలో ఉండే ఫైబర్ మలబద్ధకాన్ని నివారిస్తుంది, జీర్ణవ్యవస్థను శుభ్రంగా ఉంచుతుంది. పుదీనా: పుదీనా ఆకులు జీర్ణవ్యవస్థలోని కండరాలను సడలించి, ఆహారం సులువుగా కదిలేలా చూస్తాయి. దీన్ని టీలో గానీ, రసంలో గానీ తీసుకోవచ్చు. పెరుగు/మజ్జిగ: ప్రోబయోటిక్స్ (మంచి బ్యాక్టీరియా) పుష్కలంగా ఉండే పెరుగు, మజ్జిగ పేగుల ఆరోగ్యానికి చాలా మంచివి. ఇవి జీర్ణక్రియను మెరుగుపరిచి, రోగనిరోధక శక్తిని పెంచుతాయి. రాత్రిపూట మజ్జిగ తీసుకోకుండా ఉండటం మంచిది. నారింజ, జామ, కివి: విటమిన్ సి అధికంగా ఉండే ఈ పండ్లు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఇవి అంటువ్యాధులను నివారించి, జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. తేలికపాటి కూరగాయలు: బీరకాయ, సొరకాయ, పొట్లకాయ, బచ్చలికూర, గుమ్మడికాయ వంటి తేలికపాటి, నీటి శాతం ఎక్కువ ఉన్న కూరగాయలు జీర్ణం కావడానికి సులువు.

## మొత్తం గుడ్డు లేదా తెల్లసొన? ఇందులో ఏది మంచి ప్రోటీన్..



మీరు వైద్యుడు లేదా డైటీషియన్ పచ్చసొనను తినకూడదని సలహా ఇస్తే తప్ప, మీరు మీ కండరాలను నిర్మించే ఆహారంలో పూర్తి గుడ్లను క్రమం తప్పకుండా చేర్చుకోవాలి. గుడ్లలో తొమ్మిది ముఖ్యమైన అమైనో ఆమ్లాలు ఉంటాయి. అవి పూర్తి ప్రోటీన్‌గా మారుతాయి.చాలా సంవత్సరాలుగా ఫిట్‌నెస్ కోసం మొత్తం గుడ్డు తినాలా లేదా తెల్లసొనను మాత్రమే తినాలా ? అనే సందేహాలు వ్యక్తం చేస్తుంటారు. గుడ్డులోని తెల్లసొన తరచుగా అధిక ప్రోటీన్, తక్కువ కొవ్వు పదార్థం కోసం ఇష్టపడతారు. అయితే కొంత మంది నిపుణులు గుడ్లు స్పష్టమైన ప్రయోజనం కలిగి ఉన్నాయని నిరూపిస్తున్నారు. ముఖ్యంగా కండరాలను నిర్మించడంలో కీలక పాత్ర పోషిస్తుందని అధ్యాయనాల ద్వారా తెలుస్తోంది. 2017లో జరిగిన ఒక అధ్యయనంలో గుడ్డులోని తెల్లసొన తినడం కంటే మొత్తం గుడ్లు 42 శాతం ఎక్కువ కండరాల ప్రోటీన్ సంశ్లేషణను ప్రేరేపిస్తాయని తేలింది. రెండింటిలోనూ ఒకే మొత్తంలో ప్రోటీన్ ఉన్నప్పటికీ.. కండరాలను సన్నగా చేసుకోవాలనుకునే ఎవరికైనా ఇది గణనీయమైన తేడా అని చెబున్నారు. కానీ పచ్చసొన ఎందుకు అంత ప్రత్యేకమైనది. గుడ్డులోని తెల్లసొన ప్రధానంగా అల్బుమిన్‌తో తయారవుతుంది. ఇది కండరాల పునరుద్ధరణకు అద్భుతమైన అధిక నాణ్యత కలిగిన ప్రోటీన్. అయితే, వాటిలో పచ్చసొనలో కనిపించే అనేక సహాయక పోషకాలు లేవు.ఆహార కొలెస్ట్రాల్: ఇది రక్త కొలెస్ట్రాల్ స్థాయిలపై తక్కువ ప్రభావాన్ని చూపుతుంది. కానీ కండరాల పెరుగుదలకు కీలకమైన హార్మోన్ అయిన టెస్టోస్టెరాన్ ఉత్పత్తికి అవసరం. గుడ్లలో తొమ్మిది ముఖ్యమైన అమైనో ఆమ్లాలు ఉంటాయి. అవి పూర్తి ప్రోటీన్‌గా మారుతాయి. గుడ్డులోని తెల్లసొనలో కూడా ఈ అమైనో ఆమ్లాలు ఉన్నప్పటికీ, పచ్చసొనలో కొవ్వులు, విటమిన్లు ఉండటం వల్ల వాటి శోషణ, వినియోగాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది.


## బీట్‌రూట్ ఆకులు పడేస్తున్నారా..?

ఆకుకూరల్లో కొవ్వు తక్కువగా, ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులో అధిక మొత్తంలో ఫైబర్ ఉంటుంది. ఐరన్, జింక్, ఫోలిక్ యాసిడ్ కూడా పుష్కలంగా ఉన్నాయి. ఆకు కూరలు తినడం ద్వారా మలబద్ధకాన్ని నివారించవచ్చు. ఆకుకూరల్లో విటమిన్ ఎ, సి, అలాగే కాల్షియం పుష్కలంగా ఉంటాయి. అయితే, మీరు ఎప్పుడైనా బీట్‌రూట్ ఆకుల్ని తినటం వల్ల కలిగే లాభాల గురించి విన్నారా..? బీట్‌రూట్ మాదిరిగానే బీట్‌రూట్ ఆకుల్లో కూడా పోషకాలు అధికంగా ఉంటాయి. వీటిలో విటమిన్ ఎ, సి, బి6తో పాటు ఐరన్ వంటివి సమృద్ధిగా లభిస్తాయి. బీట్‌రూట్ ఆకులు తింటే ఇన్ఫెక్షన్ల నుంచి దూరంగా ఉండొచ్చు. ఎందుకంటే బీట్‌రూట్ ఆకుల్లో విటమిన్ సి కంటెంట్ పుష్కలంగా ఉంటుంది. ఇది రోగనిరోధకశక్తిని పెంచుతుంది. బీట్‌రూట్ ఆకుల్లో కరిగే ఫైబర్, కరగని ఫైబర్ ఉంటుంది. ఇవి పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. బీట్‌రూట్ ఆకులు తింటే గట్ బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. జీర్ణ సమస్యలు రావు. బీట్‌రూట్ ఆకులు తింటే ఫెర్టిలిటీ రేటు పెరుగుతుంది. ఇందులోని ఫోలేట్ శిశువు ఎదుగుదలకు సహాయపడుతుంది.బీట్‌రూట్ ఆకుల్లో నైట్రేట్లు ఉంటాయి. ఇవి శరీరంలో ఆక్సిజన్ లెవెల్స్‌ను పెంచుతాయి. రక్తపోటును కంట్రోల్ చేస్తాయి. గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. బీట్‌రూట్ ఆకుల్లో విటమిన్ ఎ కంటెంట్ పుష్కలంగా ఉంటుంది. ఇది కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. బీట్‌రూట్ ఆకుల్లో మెగ్నీషియం, కాల్షియం, విటమిన్ డి అధిక మోతాదులో లభిస్తుంది. ఇవి ఎముకలను బలంగా, ఆరోగ్యవంతంగా మార్చుతాయి. బీట్‌రూట్ ఆకుల్లో ఉండే విటమిన్ బి6 మెదడు ఆరోగ్యాన్ని కాపాడుతుంది. బీట్‌రూట్ ఆకులు తింటే మెదడు పనితీరు మెరుగుపడుతుంది. జ్ఞాపకశక్తి పెరుగుతుంది. బీట్‌రూట్ ఆకులు తింటే వయస్సుతో పాటు వచ్చే కంటి సమస్యలు తగ్గుతాయి.

# సినిమా

## ఇది గమనించారా..
## పవన్ హరిహర వీరమల్లు ట్రైలర్‌లో మోదీ డైలాగ్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఎన్నో రోజులుగా హరిహర వీరమల్లు సినిమా కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న విషయం తెలిసిందే. దాదాపు ఐదేళ్లుగా కొనసాగుతున్న ఈ మూవీ షూటింగ్ ఎట్టకేలకి పూర్తైంది. అయితే పలుమార్లు వాయిదా పడిన ఈ మూవీ ఎట్టకేలకు జూలై 24న విడుదల కానుంది. క్రిష్ జాగర్లమూడి, జ్యోతి కృష్ణ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. కొంత భాగం షూటింగ్ పూర్తయ్యాక ఈ చిత్రం నుంచి క్రిష్ తప్పుకున్నారు. ఏఎం రత్నం, దయాకర్ రావు ఈ చిత్రాన్ని నిర్మించారు. పవన్ కళ్యాణ్ నటించిన తొలి పాన్ ఇండియా చిత్రం ఇదే కావడం విశేషం. కొద్ది సేపటి క్రితం మూవీ ట్రైలర్ విడుదల చేయగా, ఇది ఫ్యాన్స్‌లో అంచనాలు భారీగా పెంచింది. 2 నిమిషాల 57 సెకన్ల నిడివితో ట్రైలర్ రిలీజ్ అయింది. హిందువుగా జీవించాలంటే పన్ను కట్టాల్సిన సమయం.. ఈ దేశ శ్రమ బాద్షా పాదాల కింద నలిగిపోతున్న సమయం.. ఒక వీరుడి కోసం ప్రకృతి పురుడు పోసుకుంటున్న సమయం అంటూ వాయిస్ ఓవర్ తో ట్రైలర్ మొదలవుతుంది. ఆ తర్వాత ఔరంగజేబు పాత్రలో బాబీ డియోల్ ఎలాంటి అరాచకాలు చేస్తారో చూపిస్తారు. ఈ భూమ్మీద ఉన్నది ఒక్కటే కోహినూర్.. దాన్ని కొట్టి తీసుకురావడానికి తిరుగులేని రామబాణం కావాలి అని తనికెళ్ళ భరణి డైలాగ్ చెప్పినప్పుడు గుర్రాన్ని ఛేజ్ చేస్తూ పవన్ పవర్ ఫుల్ ఎంట్రీ ఇవ్వడం ఫ్యాన్స్‌కి గూస్ బంప్స్ తెప్పించింది. ఇప్పటి వరకు మేకల్ని తినే పులుల్ని చూసి ఉంటారు.. ఇప్పుడు పులుల్ని వేటాడే బెబ్బులిని చూస్తారు అంటూ పవన్ చెప్పే డైలాగ్ ట్రైలర్ లో హైలైట్. చివర్లో బాబీ డియోల్ ఆంధీ వచ్చేసింది అని పవన్ ని తుఫాన్ తో పోల్చడం మరో హైలైట్. ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ..పవన్ నహీ.. ఆంధీ హై అని మాట్లాడిన విషయం తెలిసిందే. ఇప్పుడు మోదీ చెప్పిన డైలాగ్ పవన్ సినిమాలో వినిపించడంతో ఈ డైలాగ్‌ని తెగ వైరల్ చేస్తున్నారు.




## ఓర చూపులతో పిచ్చెక్కిస్తున్న శ్రీలీల



## సుహాస్ రామా... భలే ఛాన్సు భామా



జూలై 11 విడుదల కావాల్సిన అనుష్క ఘాటీ మళ్ళీ వాయిదా పడటం దాదాపు ఫిక్స్. ఇంకా అధికారిక ప్రకటన రానప్పటికీ పోస్ట్ ప్రొడక్షన్ పనులు బ్యాలన్స్ ఉండటం వల్లే రేసు నుంచి తప్పుకున్నట్టు ఫ్రెష్ అప్డేట్. అందుకే ప్రమోషన్లు చేయకుండా సైలెంట్ గా ఉన్న యువి క్రియేషన్స్ మొత్తం వర్క్ అయ్యాక కొత్త డేట్ మీద నిర్ణయం తీసుకోబోతున్నారు. ఇదిలా ఉండగా ఘాటీ వాయిదా సుహాస్ కు చాలా పెద్ద ప్లస్ కానుంది. ఎందుకంటే తన కొత్త సినిమా ఓ భామ అయ్యో రామా జూలై 11నే వస్తోంది. ప్రమోషన్లు చేస్తున్నారు, ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. మొన్న మహా న్యూస్ ఛానల్ మీద దాడి జరిగినప్పుడు సుహాస్ అక్కడే ఉన్నాడు. చాలా పోటీగా మారుతుందనుకున్న ఘాటీ తప్పుకోవడంతో ఓ భామ అయ్యో రామా మీద ఆడియన్స్ అటెన్షన్ వెళ్ళిపోతుంది. అసలే సోలోగా సరైన హిట్ కోసం ఎదురు చూస్తున్న సుహాస్ ఆశలన్నీ దీని మీద ఉన్నాయి. రైటర్ పద్మభూషణ్ తర్వాత మళ్ళీ ఆ స్థాయి సక్సెస్ దొరకలేదు. ఎప్పుడో ఒప్పుకుని చేసిన గొర్రె పురాణం, శ్రీ రంగనీతులు లాంటివి దారుణంగా ఫ్లాప్ కాగా అంబాజీ పేట మ్యారేజీ బ్యాండు కొంత పర్వాలేదనిపించుకుంది. దిల్ రాజు నిర్మించిన జనక అయితే గనక మీద నమ్మకంతో సుహాస్ ఓవర్సీస్ హక్కులు కొంటే అదేమో ఇంకో సూపర్ ఫ్లాప్ చేతిలో పెట్టి కష్టం, నష్టం రెండూ మిగిల్చింది. ఆర్టిస్టుగా ఎంత బిజీగా ఉన్నా సుహాస్ సరైన బ్రేక్ కోసం ఎదురు చూస్తున్నాడు. ఓ భామ అయ్యో రామా కంటెంట్ చూస్తుంటే మంచి ఎంటర్ టైన్మెంట్ ఉన్నట్టే అనిపిస్తోంది. కాకపోతే బజ్ లేని ఇలాంటి టైంలో వసూళ్లు రావాలంటే పాజిటివ్ టాక్ చాలా కీలకం. అందులోనూ బాక్సాఫీస్ కొంచెం అప్ అండ్ డౌన్ లో ఉంది. కుబేర హిట్టయినా కన్నప్ప ఆశించిన స్థాయిలో దూసుకెళ్లడం లేదు.తమ్ముడు ఫలితం ఎల్లుండి వస్తుంది. ఈ నేపథ్యంలో ఓ భామ అయ్యో రామా కనక క్లిక్ అయితే థియేటర్ ఆడియన్స్ వస్తారు.సుహాస్, కీర్తి సురేష్ జంటగా నటించిన ఉప్పు కప్పురంబు జూలై 4 నేరుగా అమెజాన్ ప్రైమ్ లో స్ట్రీమింగ్ కాబోతోంది.



## ఆ తేడా పట్టించుకోను.. 'తమ్ముడు'తో నా డ్రీమ్ నెరవేరింది

ఇంటర్నెట్ డెస్క్: 'చూసీ చూడంగానే' తెలుగు ప్రేక్షకులకు నచ్చేసింది. 'మిడిల్‌క్లాస్ మెలొడీస్'లో సంధ్యగా, 'స్వాతిముత్యం'లో భాగ్యలక్ష్మిగా సాఫ్ట్‌గా కనిపించి.. ఇప్పుడు చిత్రగా యాక్షన్ చూపించేందుకు సిద్ధమైంది. ఆ నటి ఎవరో కాదు వర్ష బొల్లమ్మ 'తమ్ముడు'లో పవర్‌ఫుల్ పాత్ర పోషించిన ఆమె ఆ మూవీ విశేషాలను మీడియాతో పంచుకుంది. నితిన్ హీరోగా దర్శకుడు శ్రీరామ్ వేణు తెరకెక్కించిన చిత్రమిది. సప్తమీ గౌడ, లయ తదితరులు ఇతర కీలక పాత్రలు పోషించారు. సినిమా శుక్రవారం విడుదల కానుంది. వర్ష చెప్పిన సంగతులివీ.. "శ్రీ వేంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌లో ఇంతకుముందు 'జాను' సినిమాలో నటించా. లుక్ టెస్ట్ చేసి 'తమ్ముడు'లో ఎంపిక చేశారు. శ్రీరామ్ వేణు ఈ మూవీ గురించి చెబుతూ అడవిలో షూటింగ్ చేయాల్సి ఉంటుందని, ఇబ్బంది అయితే చెప్పమని అన్నారు. దాన్ని సవాలుగా తీసుకుని చేస్తానని చెప్పా. అలా చిత్ర పాత్రలో నటించే అవకాశం వచ్చింది. ఏదైనా చేయాలనుకుంటే వెంటనే చేసే క్యారెక్టర్ చిత్రది. నేను నిజ జీవితంలో అందుకు పూర్తి భిన్నం" "హీరో క్యారెక్టర్ జైకి, చిత్ర డ్రైవింగ్ ఫోర్స్‌లా ఉంటుంది. ఈ రెండు పాత్రల మధ్య అనుబంధం అందరినీ ఆకట్టుకుంటుంది. మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలన్న నా కల ఈ సినిమాతో నెరవేరింది. 'బిగిల్' తర్వాత శారీరకంగా ఎక్కువ కష్టపడిన సినిమా ఇదే. తమ్ముడు' టైటిల్ ఈ కథకు సరిపోతుంది. పవన్ కల్యాణ్ సూపర్ హిట్ మూవీ టైటిల్‌తో మా సినిమా తెరకెక్కడం ఆనందంగా ఉంది. పెళ్లి తర్వాత సినిమాలకు దూరమైన లయ ఈ సినిమాతో రీ ఎంట్రీ ఇస్తున్నారు. ఆమె ప్రయాణం స్ఫూర్తిదాయకం. సెట్స్‌లో ఆమె మాతో ఎన్నో విషయాలు పంచుకునేవారు" "సహజత్వం కోసం మారేడుమిల్లి అడవిలో చిత్రీకరణ చేశాం. పాత్రను బట్టి లయ చెప్పులు లేకుండా నటించారు. దీంతో రోజూ గాయాలయ్యేవి. అయినా ఆమె ఉత్సాహంగా షూటింగ్‌లో పాల్గొనేవారు. నితిన్ చాలా సరదాగా ఉంటారు. జోక్స్‌తో ఆయన్ను నేను విసిగించేదానిని" "హీరోయిన్, క్యారెక్టర్ ఆర్టిస్ట్ అనే తేడాను నేను పట్టించుకోను. 'వర్ష బాగా పెర్ఫామ్ చేసింది' అనే పేరు తెచ్చుకుంటే చాలు. ఈ విషయంలో నిత్యా మేనన్ స్ఫూర్తి. ప్రస్తుతం 'కానిస్టేబుల్ కనకం' వెబ్‌సిరీస్‌లో నటిస్తున్నా. మరో సిరీస్ టైటిల్ ఖరారు కాలేదు. రెండు సినిమాల వివరాలు త్వరలో చెబుతా. సైకో కిల్లర్ క్యారెక్టర్ ప్లే చేయాలన్నది నా డ్రీమ్" అని చెప్పారు.



## హీరోలు కలవకుండా వార్ 2 ప్రమోషన్లు

అదేంటి అంత పెద్ద ప్యాన్ ఇండియా మల్టీస్టారర్ ప్రమోషన్లలో హీరోలు కలవకపోవడం ఏమిటని అనుకుంటున్నారా. అసలు మెలిక ఇక్కడే ఉంది. ఆగస్ట్ 14 విడుదల కాబోతున్న వార్ 2 కోసం యష్ రాజ్ ఫిలింస్ ఒక వెరైటీ స్ట్రాటజీ వేస్తోంది. అదేంటంటే పాతిక రోజుల పాటు జరిగే ప్రమోషన్లు, ఈవెంట్లు, ఇంటర్వ్యూలలో ఎక్కడా జూనియర్ ఎన్టీఆర్, హృతిక్ రోషన్ కలిసి పాల్గొనరట. ఏదైనా, ఎక్కడైనా సరే విడివిడిగానే కనిపిస్తారు. ఎంత పెద్ద మీడియా అడిగినా సరే సపరేట్ గా వస్తారు తప్పించి చేతుల్లో చేతులు వేసుకుని మాత్రం కాదు. నిర్మాత ఆదిత్య చోప్రా సెంటిమెంట్ ప్లస్ పద్ధతి ప్రకారం ఈ నిర్ణయం తీసుకున్నారట. గతంలో వార్ టైంలో కూడా హృతిక్, టైగర్ శ్రోఫ్ లకు సైతం ఇదే ఫాలో అయ్యారు. సక్సెస్ మీట్ నుంచి ఇద్దరినీ కలిపారు. ఇక వార్ 2 విషయానికి వస్తే మొదటిసారి ఒక క్రేజీ కాంబినేషన్ తెరకెక్కింది కాబట్టి దాన్ని పదే పదే టీవీలు, యూట్యూబ్ లో చూపిస్తూ ఉంటే బిగ్ స్క్రీన్ మీద చూసేనాటికి థ్రిల్ తగ్గిపోతుందని యష్ అధినేత ఆలోచనట. ఒకేసారి థియేటర్ కు వచ్చాక వాళ్ళ కలయికను చూసినప్పుడు కలిగే కిక్కుని ముందుగానే చంపకూడదనే ఉద్దేశంతో ఇలా ప్లాన్ చేశారన్న మాట. ఒకరకంగా చెప్పాలంటే రాజమౌళికి రివర్స్ ప్లాన్. ఆర్ఆర్ఆర్ కోసం ఆయన ఇద్దరు హీరోలను దేశమంతా తిప్పడం చూశాం. కూలీ నుంచి చాలా పెద్ద కాంపిటీషన్ ఎదురుకుంటున్న వార్ 2 తెలుగు రాష్ట్రాల హక్కులను సితార ఎంటర్ టైన్మెంట్స్ సొంతం చేసుకోవడంతో ఫ్యాన్స్ హ్యాపీగా ఉన్నారు. దేవర తరహాలో థియేటర్లు బాగా దక్కుతాయని వాళ్ళ నమ్మకం. ఏపీ తెలంగాణ కలిపి సుమారు 80 కోట్లకు డీల్ జరిగిందనే టాక్ ఉంది.

# కేరళలో 20 రోజులుగా బ్రిటిష్ ఎఫ్ 35 జెట్..
# రిపేర్ కుదరదు, ఇక మిగిలింది ఒక్కటే ఆప్షన్!

అత్యవసర పరిస్థితులతో కేరళలో దిగిన యూకే యుద్ధ విమానం ఎఫ్ 35 ఎపిసోడ్ మరో మలుపు తిరిగింది. 20 రోజుల తర్వాత మరమ్మత్తుల విషయంలో యూకే నిపుణులు చేతులెత్తేసినట్లు తెలుస్తోంది. దీంతో మిగిలిన ఒకే ఒక్క ఆప్షన్‌నే పరిశీలిస్తున్నట్లు సమాచారం. బ్రిటన్‌కు చెందిన నౌకాదళ విమాన వాహక నౌక ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో మిషన్‌లో పాల్గొంది. జూన్ 14వ తేదీన ఈ నౌక నుంచి ఎగిరిన ఎఫ్ 35 ఫైటర్ జెట్ మిలిటరీ కార్గో ఎయిర్‌క్రాఫ్ట్.. ? తిరువంతపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండ్ అయ్యింది. తొలుత సాంకేతిక సమస్యగా భావించిన నిపుణులు.. త్వరగతినే ఇది రిపేర్ అవుతుందని భావించారు. అయితే.. ఇంధనం తక్కువగా ఉండడం, ప్రతికూల వాతావరణం కారణంగానే ఇది ల్యాండ్ అయ్యిందని తర్వాతే తేలింది. ఈలోపు.. ల్యాండింగ్ అనంతరం హైడ్రాలిక్ స్నాగ్ అనే లోపం తలెత్తడంతో అది గాల్లోకి లేవలేదు. అప్పటి నుంచి సిబ్బంది విమానానికి నిరంతర భద్రత కల్పించారు. అలాగే భారత వైమానిక దళం లాజిస్టికల్ సహాయం అందిస్తూ వచ్చింది. ఈలోపు.. సుమారు 40 మంది బ్రిటిష్ ఇంజనీర్లు మరమ్మతుల కోసం కేరళకు వచ్చారు. కానీ సమస్య పరిష్కారం కాకపోవడంతో విమానాన్ని విడదీసి ఆ భాగాల్ని తరలించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇన్నిరోజులకుగానూ.. విమానం పార్కింగ్, హ్యాంగర్ ఛార్జీలను చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. భారత వైమానిక దళం, నౌకాదళం, తిరువనంతపురం విమానాశ్రయ అధికారుల సహకారానికి హై కమిషన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

మీమ్స్ వైరల్

తిరువనంతపురంలో నిలిచిపోయిన బ్రిటన్ ఎఫ్-35బీ యుద్ధ విమానం గురించి సోషల్ మీడియాలో మీమ్స్ వైరల్ అయ్యాయి. %వాూశ%లో 4 కోట్లకే అమ్మకానికి! అని ఓ యూజర్ చమత్కరించారు. ఇది స్టెల్త్ కాదు... స్టక్! అంటూ మరో వ్యక్తి పోస్ట్ చేశారు. బ్రిటన్ టెక్నాలజీ.. చివరకు భారతీయ భూభాగంలో ఓడింది అంటూ ఓ మీమ్ దేశభక్తి టచ్‌తో వైరల్ అయ్యింది. ఇది ఫైటర్ జెట్ కాదు... పార్కింగ్ జెట్ అంటూ మరో యూజర్ ఎద్దేవా చేశారు.



ఇది టూమచ్ గురూ..

ఎఫ్ 35 జెట్. స్టెల్త్ యుద్ధ విమానం.. ఫిఫ్త్ జనరేషన్ స్టెల్త్ ఫైటర్ జెట్. ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన యుద్ధ విమానాల్లో ఒకటి. ఇది షార్ట్ టేకాఫ్ %ు% వర్టికల్ ల్యాండింగ్ సామర్థ్యం కలిగి ఉంది. ఇలాంటి అత్యాధునికమైన విమానాలను ఇప్పటిదాకా అమెరికా, ఇజ్రాయెల్ వంటి దేశాలే వినియోగిస్తున్నాయి. అమెరికాకు చెందిన సంస్థ ఎఫ్ 35 జెట్.స్టెల్త్ యుద్ధ విమానాలను తయారు చేస్తోంది. ఎఫ్ 35 జెట్. ధర సుమారుగా 135.8 మిలియన్ డాలర్లు అంటే దాదాపు ?1,170 కోట్ల రూపాయలు ఉంటుంది. ఈ విమానంలో ఇంజిన్, ఆయుధ వ్యవస్థలు, స్టెల్త్ టెక్నాలజీ, అధునాతన సెన్సార్‌లు కూడా ఉంటాయి. ఇంజిన్ ఖర్చు మాత్రమే సుమారుగా %వి%19.7 మిలియన్ (169 కోట్లు) వరకు ఉంటుంది. ఒక్క గంట ఎగరడానికి సుమారుగా 38,000 (32.88 లక్షలు) ఖర్చవుతుంది. %ఖీ-35దీ% యొక్క వార్షిక నిర్వహణ ఖర్చు సుమారుగా 6.8 మిలియన్ (58.8 కోట్లు) ఉంటుంది. అంతెందుకు.. ఈ జెట్‌లో వాడే హెల్మెట్ ధర %వి400,000 (3.4 కోట్లు). అంటే ఒక్క హెల్మెట్ ఒక లగ్జరీ కారు ధరతో సమానమన్నమాట. అంతేకాదు.. విమానాన్ని నడిపేందుకు ప్రత్యేక శిక్షణ అవసరం. ఇది కూడా ఖరీదైనదే.

**పార్కింగ్ ఫీజు ఎంత చెల్లిస్తారంటే..**

తిరువనంతపురం ఎయిర్‌పోర్టును వినియోగించుకున్నందుకు అధికారికంగా యూకే ప్రభుత్వం ఎంత పార్కింగ్ ఛార్జీలు చెల్లిస్తుంది అనే వివరాలు బయటకు రాలేదు. అయితే అది లక్షల్లోనే ఉండే అవకాశం ఉంది. తిరువనంతపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో పార్కింగ్, భద్రత, హ్యాంగర్ ఛార్జీలు కలిపి రోజుకు ?2%-%3 లక్షలు వరకు ఉండొచ్చని విమానాశ్రయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. 20 రోజుల పాటు విమానం అక్కడే నిలిచిన నేపథ్యంలో, మొత్తం ఖర్చు ?40%-%60 లక్షలు, అంతకంటే ఎక్కువ అయ్యే అవకాశం ఉంది.

# కర్ణాటకను భయపెడుతున్న హార్ట్ ఎటాక్

**బెంగళూరు :** ర్ణాటకలో గుండెపోటు మరణాలు కలకలం రేపుతున్నాయి. ముఖ్యంగా యువత గుండెపోటుతో మృతి చెందడం ఆందోళన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో సీఎం సిద్ధరామయ్య స్పందించి, కారణాలు తెలుసుకునేందుకు కమిటీని ఏర్పాటు చేశారు. డాక్టర్ రవీంద్రనాథ్ నేతృత్వంలోని కమిటీ పది రోజుల్లో నివేదిక ఇవ్వనుంది. కొవిడ్ టీకాల ప్రభావం, ఇతర ఆరోగ్య సమస్యలపై అధ్యయనం చేయను న్నారు. ప్రజారోగ్యం కోసం ప్రభుత్వం 'హృదయ జ్యోతి', 'గృహ ఆరోగ్య' పథకాలను అమలు చేస్తోంది. పూర్తి వివరాలు మీ కోసం...కర్ణాటకను హార్ట్ ఎటాక్ భయపెడుతుంది. గత కొన్ని రోజులుగా వరుసగా యువత గుండెపోటుతో మృతి చెందడం స్థానికంగా కలకలం రేపుతుంది. కర్ణాటక యువతలో పెరుగుతున్న గుండెపోటు మరణాల పట్ల ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధ రామయ్య ఆందోళన వ్యక్తం చేశారు. వీటికి కాంణాలు గుర్తించి.. ఈ సమస్య పరిష్కారం కోసం ఒక కమిటీని కూడా నియమించారు. గత నెలలో అనగా జూన్‌లో ఒక్క హాసన్ జిల్లాలోనే ఇరవై మందికి పైగా గుండెపోటు కారణంగా మరణించడం చర్చనీయాంశంగా మారింది. మంగళవారం నాడు కూడా 27 ఏళ్ల సంజయ్ అనే యువకుడు గుండెపోటుతో చనిపోయాడు. ఈ గుండెపోటు మరణాలకు గల కారణాలు, ఇందుకు పరిష్కారం చూపాలంటూ సీఎం సిద్ధ రామయ్య జయదేవ హృద్రోగ ఆసుపత్రుల డైరెక్టర్ డాక్టర్ రవీంద్రనాథ్‌ను ఆదేశించారు. ఆయన నేతృత్వంలో ఉన్నతస్థాయి కమిటీని నియమించారు. పదిరోజుల్లో నివేదిక ఇవ్వాలని సీఎం ఆదేశించారు. దీని గురించి ఎక్స్ వేదికగా సిద్ధ రామయ్య పోస్ట్ చేశారు. యువకుల్లో ఆకస్మిక మరణాలపై సమగ్ర అధ్యయనం చేయాలని ఫిబ్రవరిలోనే ఆదేశాలు జారీ చేశామని సీఎం సిద్ధరామయ్య ఈ సందర్భంగా తెలిపారు. గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారిని పరీక్షించి, సమస్యలను విశ్లేషించాలని కమిటీకి సూచించారు. కొవిడ్ టీకాల ప్రభావం, గుండె సంబంధిత సమస్యలపై అధ్యయనం కొనసాగుతోందని సీఎం వెల్లడించారు. హాసన్ జిల్లాతో పాటు



రాష్ట్ర వ్యాప్తంగా ఆకస్మిక మరణాల వెనుక గల కారణాలను గుర్తించి.. వాటిని నివారించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ సమస్యలను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని బీజేపీ నేతలపై ఆయన మండిపడ్డారు. ప్రజారోగ్యాన్ని పరిరక్షించేందుకు తమ ప్రభుత్వం హృదయ జ్యోతి, గృహ ఆరోగ్య వంటి పథకాలను అమలు చేస్తోందన్నారు. యువత, అమాయక ప్రజల జీవితాలు తమకు చాలా ముఖ్యమని సీఎం సిద్ధరామయ్య ఈ సందర్భంగా స్పష్టం చేశారు. హాసన్ జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఈ తరహా ఆకస్మిక మరణాల వెనుక ఉన్న అసలు కారణాలను గుర్తించడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది. వాటిని నివారించడానికి కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. డాక్టర్ రవీంద్రనాథ్ మార్గదర్శకత్వంలోని నిపుణుల కమిటీ నివేదిక ఆధారంగా తగిన చర్యలు తీసుకుంటామని సీఎం తెలిపారు. ఛాతిలో నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు ఉంటే వెంటనే దగ్గరలోని ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నిర్లక్ష్యం చేయకుండా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కర్ణాటకలో ఒక్కసారిగా ఇన్ని గుండెపోటు మరణాలు నమోదు కావడం పట్ల జనాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ఆ హక్కు ఆయనది మాత్రమే.. దలైలామా వారసుడి ఎంపికపై భారత్ స్పందన

**న్యూఢిల్లీ:** దలైలామా 90వ పుట్టినరోజు వేడుకలకు ధర్మశాల ముస్తాబయ్యింది. మెక్లియోడ్‌గంజ్‌లోని ప్రధాన ఆలయమైన సుగ్లగ్‌ఖాంగ్‌లో వేడుకలు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. ఈ వేడుకలకు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు భారత ప్రభుత్వం తరఫున హాజరు కాబోతున్నారు. తాజాగా.. దలైలామా వారసత్వం ఎంపికపై చర్చ నడుస్తుండడంతో ఆయన స్పందించారు. తన వారసుడి ఎంపిక ప్రక్రియ పూర్తిగా ప్రస్తుత దలైలామా చేతుల్లోనే ఉంటుందని కేంద్రమంత్రి కిరణ్ రిజిజు గురువారం ప్రకటించారు. టిబెట్‌ను గుప్పిట పెట్టుకోవడానికి తమ అదుపులో ఉండే వ్యక్తిని దలైలామా వారసుడిగా ఎంపిక చేయాలని చైనా ప్రయత్నాలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో దలైలామాదే అంతిమ నిర్ణయమని కిరణ్ రిజిజు అన్నారు. "15వ దలైలామా ఎంపిక ప్రక్రియ పూర్తిగా ప్రస్తుత దలైలామా చేతుల్లోనే ఉంటుంది. దలైలామా వారసుడిని నిర్ణయించే అధికారం టిబెటన్ ఆధ్యాత్మిక నాయకుడు తప్ప మరెవరికీ లేదు. దలైలామా స్థానం టిబెటన్లకు మాత్రమే కాదు.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆయన అనుచరులందరికీ అత్యంత ముఖ్యమైనది. తన వారసుడిని నిర్ణయించే హక్కు దలైలామాకే ఉంది" అని కిరణ్ రిజిజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కొత్త దలైలామాను తామే ఎన్నుకుంటామంటూ చైనా ప్రకటించిన సంగతి తెలిసిందే. దీనిపై 14వ దలైలామా టెన్జిన్ గ్యాట్సో బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. దలైలామా ఎంపిక 600 సంవత్సరాలుగా బౌద్ధ సంప్రదాయాల ఆధారంగానే జరుగుతోందని, తాను ఏర్పాటు చేసిన గాడెన్ ఫోడ్రాంగ్ ట్రస్ట్



తదుపరి దలైలామా ఎంపిక ప్రక్రియ ను చేపడుతుందని, ఇందులో ఎవరి జోక్యం ఉండబోదని కుండబద్ధలు కొట్టారు. దలైలామా తన వారసుడు చైనా వెలుపల జన్మించాలని, బీజింగ్ నుంచి ఎంపిక చేసిన వ్యక్తిని ఎవరినైనా తిరస్కరించాలని ఆయన సూచించారు. అయితే చైనా 14వ దలైలామా ప్రకటనపై అభ్యంతరాలు వ్యక్తం చేసిం ది. టిబెట్ చైనాకి చెందిన భూమిగా పేర్కొంటూ.. దలైలామా ఎంపికపై తమకే హక్కు ఉందని డ్రాగన్ వాదిస్తోంది. దలైలామా, పాంచెన్ లామా, ఇతర ప్రముఖ బౌద్ధ గురువుల ఎంపిక తప్పనిసరిగా 'గోల్డెన్ అర్న్' పద్ధతిలో.. అదీ చైనా ప్రభుత్వ ఆమోదంతోనే జరగాలి అని చైనా విదేశాంగ ప్రతినిధి మావో నింగ్ తెలిపారు. ఈ పద్ధతి 18వ శతాబ్దంలో చింగ్ వంశాధిపతి ప్రవేశపెట్టిన విధానమని పేర్కొన్న ఆమె.. చైనా ప్రభుత్వం మత స్వేచ్ఛకు కట్టుబడి ఉందని, అలాగని మత సంబంధిత వ్యవహారాలపై నియంత్రణలు, బౌద్ధ గురువుల నియామకాల కోసం ప్రత్యేక నిబంధనలు ఉన్నాయి అని ఆమె గుర్తు చేశారు. దలైలామా వారసుడి ఎంపికను బీజింగ్ ఆమోదించాలన్న చైనా డిమాండ్‌పై అమెరికా ఇప్పటికే తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇందుకోసం ఆ దేశ పార్లమెంట్‌లో ఓ ప్రత్యేక చట్టాన్ని కూడా చేసింది. వారసత్వంలో జోక్యం చేసుకోవడం మానేయాలని, మత స్వేచ్ఛను గౌరవించాలని చైనాను కోరుతూనే ఉంటుందని అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు తాజాగా తెలిపారు. ఇప్పుడు భారత్ కూడా ఆ జాబితాలో చేరింది. టిబెటన్ సంప్రదాయంలో.. ఒక సీనియర్ బౌద్ధ సన్యాసి ఆత్మ అతని మరణం తర్వాత ఒక చిన్నారి శరీరంలోకి ప్రవేశించి.. పునర్జన్మ పొందుతుందని నమ్ముతారు. జూలై 6, 1935న టిబెట్ క్వింఘై ప్రావిన్స్‌లోని ఒక రైతు కుటుంబంలో జన్మించిన టెన్జిన్ గ్యాట్సోను.. రెండేళ్ల వయసులో 14వ దలైలామా గుర్తించారు. అయితే కమ్యూనిస్ట్ పార్టీ వ్యవస్థాపకుడు మావో జెడాంగ్ నేతృత్వంలోని చైనా దళాలు టిబెట్‌ను ఆక్రమించుకున్నాయి. 1959లో టిబెట్ దైవభూమి లాసాలో తిరుగుబాటు విఫలం తర్వాత వెయ్యి మందికిపైగా బౌద్ధ సన్యాసులతో దలైలామా భారత్‌కు శరణార్థిగా వచ్చి ప్రపంచ దృష్టిని ఆకర్షించారు.

## భారత్‌పై 'ఆర్థిక బంకర్ బస్టర్'



**ఇంటర్నెట్‌డెస్క్:** రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాల నుంచి చేసుకొనే దిగుమతులపై 500 శాతం పన్నుతో 'ఆర్థిక బంకర్ బస్టర్' జారవిడుస్తామంటూ అమెరికా సెనెటర్ లిండ్సే గ్రాహం వ్యాఖ్యలపై భారత్ స్పందించింది. క్వాడ్ సమావేశంలో పాల్గొనడానికి నాలుగు రోజుల పర్యటన నిమిత్తం వాషింగ్టన్‌కు వెళ్లిన విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ మాట్లాడారు. తమ ఆందోళనలను ఆ సెనెటర్‌తో ఇప్పటికే పంచుకొన్నామని ఆయన పేర్కొన్నారు. ఆ బిల్లు వాస్తవరూపం దాలిస్తే ఎదురయ్యే ఇబ్బందులపై తమకు అవగాహన ఉందని చెప్పారు. జైశంకర్ వాషింగ్టన్‌లో జరిగిన ప్రెస్‌కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అమెరికా కాంగ్రెస్‌లో జరుగుతున్న పరిణామాలు భారత్ ప్రయోజనాలపై ప్రభావం చూపనుండటంతో వాటిని జాగ్రత్తగా గమనిస్తున్నామన్నారు. భారత్ దౌత్య కార్యాలయ సిబ్బంది, ఇతర అధికారులు ఆ బిల్లుకు స్పాన్సర్‌గా వ్యవహరిస్తున్న లిండ్సే గ్రాహంతో టచ్‌లో ఉన్నట్లు చెప్పారు. "మా ఆందోళనలు, ఇంధన భద్రత ప్రయోజనాలను ఆయనకు తెలియజేసినట్లే భావిస్తున్నా. ఇక అవసరమైతే ఆ సమస్య వచ్చినప్పుడు ఎదుర్కోవాలి" అని పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా ఈ బిల్లుకు మద్దతు ఇవ్వడం పరిస్థితిని మరింత జఠిలం చేసింది. రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాల నుంచి అమెరికా చేసుకొనే దిగుమతులపై 500 శాతం పన్ను విధించాలని ఈ బిల్లు ప్రతిపాదిస్తోంది. ఈ బిల్లును ప్రస్తావించే సమయంలో సెనెటర్ లిండ్సే గ్రాహం భారత్, చైనా పేర్లను ముఖ్యంగా ప్రస్తావించడం గమనార్హం. ఉక్రెయిన్‌తో చర్చలకు రష్యాను ఒప్పించేందుకు ఓ ఆయుధం వలే ఈ బిల్లును వాడాలని ట్రంప్ కార్యవర్గం భావిస్తోంది. ఈ ప్రతిపాదన అమల్లోకి వస్తే.. రష్యా నుంచి పెద్దమొత్తంలో ముడి చమురు కొనుగోలు చేస్తున్న భారత్, చైనాలపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుంది. ఇది మన ఔషధాలు, వస్త్రాలు వంటి ఎగుమతులపై ప్రభావం చూపుతుంది. ఇక, ఉక్రెయిన్‌కు మద్దతు ఇచ్చే దేశాల కోసం లిండ్సే మరో ఒప్పందాన్ని ప్రతిపాదించనున్నట్లు తెలుస్తోంది. మరో 48 గంటల్లో భారత్-అమెరికా మధ్య మినీ ట్రేడ్ డీల్ ఓ కొలిక్కి వస్తుందన్న వేళ జైశంకర్ వ్యాఖ్యలు కీలకంగా మారాయి.

## కేరళలో విషాదం..
## కూలిన ప్రభుత్వ ఆసుపత్రి భవనం



కేరళలో విషాదం చోటు చేసుకుంది. కొట్టాయంలోని ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రిలోని ఒక భాగం కుప్పకూలిపోయింది. ఈ ఘోర ప్రమాదంలో ఓ మహిళ ప్రాణాలు కోల్పోయింది. పలువురు గాయపడ్డారు. అధికారులు వెల్లడించిన వివరాలు ప్రకారం ఆసుపత్రిలోని 14వ వార్డుకు ఆనుకుని ఉన్న భవనం ఉదయం 11 గంటల ప్రాంతంలో కూలిపోయింది. తక్షణమే అప్రమత్తమైన ఆసుపత్రి సిబ్బంది ముందు జాగ్రత్త చర్యగా దాదాపు వంద మంది రోగులను అక్కడి నుంచి తరలించారు. ప్రమాదంలో గాయపడిన వారికి చికిత్స అందిస్తున్నారు. సమాచారం అందుకున్న అధికారులు ఆసుపత్రి వద్దకు చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల కింద ఎవరైనా చిక్కుకుపోయారేమోనని అధికారులు అనుమానిస్తున్నారు. ఘటన స్థలాన్ని ఆరోగ్య మంత్రి వీణా జార్జ్ పరిశీలించారు. అధికారులు ఈ భవనం వాడుకలో లేదని అధికారులు చెబుతున్నారు. అయితే, భవనం కూలిపోవడానికి కొన్ని నిమిషాల ముందు కూడా ఆసుపత్రిలో రోగులు ఆ టాయిలెట్లను ఉపయోగించారంటూ కొందరు తెలిపారు.

## భాజపాతో 'చేయి'కలిపింది..



**అహ్మదాబాద్:** కాంగ్రెస్‌తో తమకు పొత్తు లేదని ఆప్ జాతీయ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్ స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన ఉప ఎన్నికల్లో గుజరాత్‌లో అధికార భాజపాకు కాంగ్రెస్ సహకరించిందని ఆరోపించారు. కాంగ్రెస్ సారథ్యంలో విపక్ష పార్టీలతో ఏర్పాటైన 'ఇండియా' కూటమి కేవలం గతఏడాది జరిగిన లోక్‌సభ ఎన్నికలకు ఉద్దేశించింది మాత్రమేనన్నారు. గురువారం ఆయన అహ్మదాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. 2027లో జరగనున్న గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ పోటీ చేసి విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అక్కడి ప్రజలు ఇప్పుడు భాజపా, కాంగ్రెస్‌లను కాకుండా ఆప్‌వైపే చూస్తున్నారన్నారు. "కాంగ్రెస్‌తో మాకు పొత్తు లేదు. ఒకవేళ ఏదైనా పొత్తు ఉందనుకుంటే.. విశావదర్ ఉప ఎన్నికల్లో వాళ్లెందుకు మాపై పోటీ చేశారు? మమ్మల్ని ఓడించాలని చూశారు. ఓట్లు చీల్చి ఆప్‌ను ఓడించేందుకు కాంగ్రెస్‌ను భాజపా పంపించింది. కాంగ్రెస్ విఫలం కావడంతో భాజపా వారిని చీవాట్లు కూడా పెట్టింది. 'ఇండియా' కూటమి కేవలం లోక్‌సభ ఎన్నికల కోసమే. ఇప్పుడు మా వైపు నుంచి ఎలాంటి పొత్తు లేదు" అన్నారు. ఇటీవల గుజరాత్‌లోని విశావదర్ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో ఆప్ నేత గోపాల్ ఇటాలియ విజయం సాధించిన విషయం తెలిసిందే. భాజపా అభ్యర్థి కిరీట్ పటేల్‌పై 17వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థి నితిన్ రణ్‌పారియాకు కేవలం 5501 ఓట్లు మాత్రమే వచ్చాయి. గుజరాత్‌లో నేటి నుంచి గుజరాత్ జోడో అభియాన్‌ను ప్రారంభిస్తున్నట్లు కేజ్రీవాల్ తెలిపారు. దీని ద్వారా ప్రజలు తాము ఇచ్చిన నంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వడం ద్వారా ఆప్‌లో చేరొచ్చన్నారు. తమ కార్యకర్తలు కూడా ప్రతి ఇంటిని సందర్శిస్తారన్నారు. ఆప్ యువకుల పార్టీ అని, అవినీతి రహిత గుజరాత్‌ను కోరుకునే యువత పెద్ద సంఖ్యలో తమతో కలిసి రావాలని ఈ సందర్భంగా కేజ్రీవాల్ విజ్ఞప్తి చేశారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : **SIRIKONDA AUGUSTIN . RNI No.: APTEL/2013/52694.** E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.